affection: liking, friendliness అనురాగం, దయ,
వాత్సల్యం
affective: emotional; with power to effect. ప్రభావంగల, గుణకారక, ఉద్వేగం గలిగించునట్టి
affiance: వివాహ వాగ్దానం, స్త్రీ, పురుషుల మధ్య, ప్రధానం
affiant: one who makes an affidavit. ప్రమాణపత్రకర్త, అఫిడవిటుదారు
affiche: a notice. ప్రకటన

affidavit: ప్రమాణపత్రం
affidavit by several: అనేకులచే ప్రమాణ పత్రం
affiliate to adopt: దత్తస్వీకారం చేయు, అనుబంధీకరించు, పితృత్వనిర్ణయం చేయు, తండ్రిగా నిర్ణయించు
affiliated college: అనుబంధ కళాశాల
affiliation: adoption.దత్తు, assignment of a child to its father.
affiliation of a college to the university. విద్యాసంస్థ అనుబంధీకరణం
affinity: బంధుత్వం, సామ్యం, సాదృశ్యం, ఆకర్షణశక్తి,relationship. బంధుత్వం, అనురాగం, ప్రీతి,relationship by marriage. వివాహసంబంధం, consanguinity. రక్తసంబంధం, affinitycollateral. పార్శ్వక బంధుత్వం, దాయాదిత్వం, affinitydirect. వివాహం ద్వారా సాక్షాత్ సంబంధం, affinitysecond. ద్వారా ఆనుషంగిక సంబంధం
affirm the decision: నిర్ణయాన్ని స్థిరపరచు
affirm: to state confidently; to state as the truth. రహస్యంగా చెప్పు, ఇది నిజమని నొక్కి చెప్పు, ప్రమాణ పూర్వకంగా వాగ్దానం చేయు,to make firm, confirm, establish, ratify. ధ్రువపరచు, రూఢిపరచు, to make solemn promise before an authorised magistrate. న్యాయమూర్తి ఎదుటప్రమాణపూర్వక వాగ్దానం చేయు
affirmance:. an affirming or declaring, a confirming, Law. an upholding by a higher court of a lower court's judgment. ధ్రువీకరణం
affirmant: ధ్రువీకర్త
affirmation: ధ్రువీకరణం, ప్రతిజ్ఞాపనం
affirmative act / statute: విధించు చట్టం / శాసనం
affirmative: asserting, saying yes, opp. negative. అవునని చెప్పడం, భావార్థకం,ధ్రువీకారకం, భావార్థకం
affix: అంటించు, కూర్పు, కలుపు, as a signature.
సంతకం చేయు/ పెట్టు, seal. ముద్రవేయు, to attach,
to paste. అంటించు, తగిలించు
afflict: to hurt, to wound. బాధించు, దుఃఖపెట్టు,
నొప్పించు
afforcement: బలపరచటం, బలపరచుట
afforce: బలపరచు, to strengthen a judicial body

by adding specially qualified members:
నిపుణులతో బలపరచు
afforciare: బలపరచుట
afford: to bestow, to yield; to be able to spend. సంపాదించు, ఖర్చు పెట్టకలిగిన శక్తిని సంపాదించు
affordingcredit: అరువు ఇవ్వ గలగడం, పరపతి ఇచ్చుట
affordingentrance: ప్రవేశమిచ్చు, to afford
opportunity. అవకాశమిచ్చు, afforded facilities. కలిగించగల సౌకర్యాలు ఇవ్వబడవలెను
affording: భరించగల
afforest: to turn into a forest by planting.
మొక్కలు నాటి ఆ ప్రదేశాన్ని అడవిగా రూపొందించు,
అడవిని పెంచు
afforestation: అడవుల పెంపకం, అటవీరోపణం,
అటవీకరణం
afforestment: అటవీకరణం
affranchisement: the act of liberating. స్వేచ్ఛ
నొసగే చర్య, ఓటునిచ్చుట ద్వారా అధికారమిచ్చుట
affray: fight, quarrel. జగడం, చిన్నపోరాటం,riot.
దొమ్మి
affreight: to charter a trading vessel. ఒక
వాణిజ్య నౌక/ఓడను అద్దెకు తీసుకొనుట
affront:. an insult. అమర్యాద, to insult. అమర్యాద, అగౌరవపరచు,తిరస్కారం
afloat: floating; sailing. తేలుచూ, తేలుచున్న, ఓడలో ప్రయాణించుచున్న,తేలియాడు.
afore: formerly, before. ఇదివరకు, ఇంతకు ముందు
aforegoing: previous, preceding. గతంలోని,
ఇదివరకు
aforehand: previously, in anticipation ఇదివరకు, ఊహించినది
aforementioned: previously spoken of. ఇంతకు మునుపు చెప్పబడినది
aforenamed: previously said. ఇంతకు ముందే చెప్పబడిన
aforesaid: పూర్వోక్తమైన, పైన చెప్పబడిన, సదరు

aforethought: with premeditated: పూర్వాలోచిత, అంతకు ముందే ఆలోచించిన
afortiori: బలమైన కారణం వలన, వేయేల, బలవత్తరమైన కారణంచే
afraid: frightened. భయపడిన
afresh: over agaiసరిక్రొత్తగా
afront in front: ముందు
after consultation with: సంప్రదించిన పిదప
after consultation: సంప్రదించిన తరువాత
after sight: దర్శనానంతరం
after the fact: ఘటనానంతరం, యథార్థ విషయానంతర సంగతి
after thought: తరువాతి ఆలోచన
afteracquired: తర్వాత సంపాదింపబడిన
after: behind, later, later than, according to. తర్వాత, దాని ప్రకారంగా,తదుపరి, తరువాత
afterborn: తర్వాత పుట్టిన
afterborn children: తర్వాత పుట్టిన పిల్లలు
aftermath: a second crop; anything that succeeds a main event. రెండవ పంట; ఒక ముఖ్య ఘటన తర్వాత సంభవించు ఘటన
afternoon: the period between midday and night. మధ్యాహ్నం, అపరాహ్ణం
afterthought: a later reflection.పని అయిన తర్వాత కలిగిన ఆలోచన,వెనుక ఆలోచన, పశ్చాద్భావన
afterwards: తరువాత, పిమ్మట
again: once more. మరల, మళ్లీ
against: ప్రతికూల, వ్యతిరేక
against allocation: కేటాయింపునకు ప్రతికూలం
agamist: one opposed to marriage. వివాహన్ని వ్యతిరేకించువాడు/వివాహన్ని వ్యతిరేకించినది.
agamous: unfit for marriage, వివాహనికి పనికిరానిది
age: timeperiod; the length of a life. వయస్సు, తరం, వయస్సు పెరుగుట
age: యుగం, వయస్సు, groups. వయోవర్గాలు, age limit. వయో పరిమితి, age of consent. సమ్మతి వయస్సు, సంభోగమునకు సమ్మతించుటకు నిర్ణయింపబడిన వయస్సు, age of discretion.వివేచన వయస్సు, age of

majority. మేజారిటీ వయస్సు, వ్యవహరణ యోగ్య
వయస్సు, age of puberty. తారుణ్య వయస్సు, age of retirement. ఉద్యోగ విరమణ వయస్సు,
age of majority. మెజారిటీ వయస్సు, వ్యవహార వయస్సు, యుక్త వయస్సు
age, stone: శిలాయుగం
agency of necessity: అవసర ఏజెన్సీ
agency ratification: అనుమోదించిన ఏజెన్సీ
agency: the function of an agent. ప్రాతినిధ్యం,
ఏజన్సీ, ముక్త్యారి, agency charges. ఏజన్సీ వ్యయాలు
agenda: things to be done / considered. సభా కార్యక్రమాలు, చర్చనీయాంశాలు,అజెండా,
చర్చనీయాంశాల పట్టిక
agent: ఏజంటు, ప్రతినిధి, ముక్యారు, consul. కాన్సలు, వాణిజ్యరాయబారి
agent general: సదరు ముక్త్కారు, ముఖ్యఏజెంటు
agent of the government of india: భారతప్రభుత్వ ప్రతినిధి
agents of production: factors ofproduction.
ఉత్పత్తి కారకాలు
aggeration: a heaping up. పోగు, కుప్ప
agglomerate: to gather into a mass; to collect;
a heap. కలిసి పెరుగుట, పోగుచేయుట, సమీకరించుట
aggrandize: to increase power / property; to
exalt. ఆస్తిని పెంచు, అధికారం పెంచు, గొప్పచేయు
aggravate to make more grave/ heavy: తీవ్రతరం చేయు, కోపం తెప్పించు, ఉద్రేకం పెంచు,
గురుతరం చేయు
aggregate: మొత్తంగా, కూడిన, సమస్త, అన్నీ, వెరశి,
మొత్తం, aggregate marks. మొత్తం మార్కులు, aggregatepunishment. మొత్తం శిక్ష,
aggregate value. మొత్తం వెల
aggregation: కూడదీయుట, రాశి చేయుట, మొత్తం చేయుట
aggress, aggression: ప్రథమాక్రమణ, దురాక్రమణ
aggressive: కలహించు, జగడమాడు, ప్రథమాక్రమణకు పూనుకొను
aggressiveness: fondness for making attacks. కలహప్రియత్వం, కలహానికి కాలుదువ్వటం
aggressor nation: దురాక్రమణ చేసినదేశం

aggressor: కలహం మొదలు పెట్టువాడు, దురాక్రమణ కర్త
aggrieve: to injure, to offend, to give cause for complaint. దుఃఖపెట్టు, ఫిర్యాదు చేయడానికి ఆస్కారమిచ్చు, బాధపెట్టు
aggrieved having a grievance: నష్టపడిన, పరివేదన పొందిన
aggrieved person: బాధపడిన వ్యక్తి, నష్టపడిన వ్యక్తి
agility: briskness, nimbleness. చురుకుదనం, లాఘవం
agion: తరుగు, వట్టం
agiotage: brokerage. దళారితనం.
agist: పుల్లరికి తీసుకొను, పశువులను మేపుకున్నందుకు పన్ను
agister: పుల్లరిదారు, తీసుకొన్నవాడు
agistment: పుల్లరికి తీసుకొనుట, పుల్లరి
agitate: to set in motion; to perturb; to excite. కలవరపెట్టు, ఆందోళన చేయు
agitation: disturbance. ఆందోళన, constitutional agitation.శాసన సమ్మత ఆందోళన
agitator: one who agitates. ఆందోళన చేయువాడు
agley: askew, awry. వక్రమైన, ప్రక్కత్రోవపట్టు
agmark: a certificate. ఒక అధికారి / అధికారయుత సంస్థ గుర్తింపు
agnate relation on the father'sside: పితృబంధువు, రక్తబంధువు, cognate. relation on the mother's side. మాతృబంధువు, రక్తబంధువు
agnate: పితృబంధువు
agnatic: పితృ బాంధవ్యం గల
agnation kinship by the father's side: పితృ బంధుత్వం
agnition: an acknowledgment. రశీదు
agnomen: an additional name. అదనపు పేరు
agnostic: అజ్ఞేయతా వాది
agnosticism: అజ్ఞేయతా వాదం, దేవుడున్నాడో లేడో తెలియదను వాదం
ago: in time past: భూతకాంలో, జరిగిపోయిన, పూర్వం, కిందటి
agone: past. జరిగిపోయిన
agonising death: అత్యాయాస మరణం, అతి ఆయాసంతో కూడిన చావు
agonist: one who agonizes / contends. మిక్కిలి వేదనపడువాడు
agonize: to endure anguish; to distress. బాధపడు, బాధపెట్టు, మిక్కిలి వేదనపడు

agony: extreme pain / anguish. మనోవ్యధ,
తీవ్రబాధ, వేదన
agrarianism: the doctrine of equal distribution
of land. భూమిని సమానంగా పంచాలనే సిద్ధాంతం
agrarian: relating to land. భూమికి సంబంధించిన, భూసంబంధ, కృషి సంబంధ
agree: అనుమతించు, కరారుచేయు, అనుకూలించు,
ఒప్పుకొను, సమ్మతించు
agreeable: (as smell). ఇంపైన
agreed: అంగీకరింపబడిన, సమ్మతమైన, aggreed case. సమ్మతమైన కేసు/వాదం, aggreed order.
సమ్మతమైన ఉత్తరువు /ఆర్డరు, aggreed statement
of facts: ఘటనల ఉభయసమ్మత కథనం, aggreed settlement. కుటుంబ ఒప్పందం, కుటుంబ యేర్పాటు కుటుంబ పరిష్కారం
agreement: ఒప్పందం, సమ్మతం,కరారు, కరారునామా, ఒడంబడిక, to enter into anaggreement. కరారు చేసికొను
agreement in restraint of legal proceedings.
చట్టరీత్యా తీసుకొను చర్యలను నిరోధించు ఒప్పందం
agreement in restraint of trade. వృత్తిని నిరోధించు ఒప్పందం
agreement of deed: కరారునామా ఒప్పంద పత్రం
agreement of restraint of marriage: వివాహ
బంధాన్ని తెంచు ఒప్పందం
agreement to sell: అమ్మకపు ఒప్పందం, అమ్మటానికి చేసుకొన్న ఒప్పందం
agress: to assault; invasionon another's rights. దురాక్రమణ
agricultural: వ్యావసాయక, కర్షక, agricultural assistant. వ్యావసాయకయోద్యోగి, agricultural bank. వ్యావసాయక బ్యాంకు, agricultural cattle. వ్యావసాయక పశువులు, agricultural chemistry. వ్యావసాయన రసాయనశాస్త్రం,
agricultural development officer. వ్యవసాయాభివృద్ధి అధికారి, agricultural economy. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, agricultural entomologist. వ్యవసాయ కీటక శాస్త్రజ్ఞుడు,implements. సేద్యపు పనిముట్లు, వ్యవసాయానికి అక్కరపడే పనిముట్లు, agricultural income. వ్యావసాయక ఆదాయం, agricultural labour. వ్యావసాయక మజూరి,

కార్మికులు, agricultural land. వ్యావసాయక భూమి, agricultural marketing. వ్యవసాయ ఉత్పత్తుల అంగడి, agricultural machinery. వ్యావసాయక యంత్ర సామగ్రి, agricultural officer. వ్యవసాయాధికారి, agricultural price commission.వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ సంఘం,price commission.వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ సంఘం, agricultural produce. వ్యవసాయక ఉత్పత్తులు,వ్యావసాయక ఫలసాయం, పంట, agricultural production.వ్యావసాయకోత్పత్తి, agricultural property. వ్యావసాయక ఆస్తి, agricultural purposes. వ్యావసాయక ప్రయోజనాలు, agricultural rent. వ్యవసాయ మక్తా/కౌలు, agricultural research institute. వ్యావసాయక పరిశోధనాలయం, agricultural sector. వ్యవసాయ రంగం, agricultural stage. వ్యావసాయక దశ, agricultural statistics. వ్యావసాయక గణాంకాలు, వ్యవసాయ స్థితిగతిలెక్కలు, agricultural university. వ్యవసాయ విశ్వవిద్యాలయం, agricultural warehouse. వ్యావసాయక గిడ్డంగి, agricultural year. వ్యావసాయక సంవత్సరం

agricultural land: కృషికి అనువైన భూమి

agriculture: వ్యవసాయం

agriculture department: వ్యవసాయ శాఖ

agriculturist: వ్యవసాయ అర్థశాస్త్రవేత్త, వ్యవసాయదారు, కర్షకుడు, కృషీవలుడు, రైతు

agronomy: వ్యవసాయశాస్త్రం

ahead: in advance. ముందుగానే, ahead of timeముందుగా

aid: సహాయం, తోడ్పాటు, సహాయంచేయు, తోడ్పడు

aid and abet: సహాయపడు, దుష్ప్రేరణచేయు

aid and advice: సహాయం, సలహా

aidecamp: పరిసహాయకుడు

aidememorie: జ్ఞాపకం తెచ్చుటకు సహాయం

aids: acquired immune defiency syndrome. వైరస్ వలన కలుగు వ్యాధి: ఎయిడ్స్ వ్యాధి

aids: పోషకాలు, సహాయకాలు

ailment: వ్యాధి, రోగం

ail: to be ill, to suffer: జబ్బుతో ఉన్న, బాధపడు,
నొప్పించు,

aim: a striving to hit a mark; a thing aimed
at; direction; intention.గురి, లక్ష్యం, ఉద్దేశం

aimless: without any aim. గురిలేనట్టి, ఉద్దేశం లేనట్టి

air: all india report.

air: వాయువు, గాలి, air action.వాయు చర్య, వైమానిక

చర్య, air base. విమాన స్థావరంair attache.

వైమానిక, సహచారి, air commodore. ఉపవాయుపతి, విమాన దళాధిపతి,వాయుపతి, air condenser. వాయు ఘనకం, air control choke. వాయు నిరోధకం, air craftsman class. విమానసేవి ద్వితీయశ్రేణి, air crews. విమాన సిబ్బంది, air defence. విమాన రక్షణ, air examination service. విమాన పరీక్షా వ్యవస్థ /సర్వీసు, air field. విమాన క్షేత్రం, air force. విమాన బలం,

వాయుసేన, విమానదళం, air force station.

వాయుసేన స్థావరం, air headquarters. వైమానిక

ప్రధాన కార్యాలయం, air intelligence. విమాన

గూఢచారి వ్యవస్థ, air liaison officer. విమాన అనుసంధానాధికారి, విమాన సహకాధికారి, air force.

వాయు బలం, విమాన బలం, air mail. టపా విమానం, విమానాల ద్వారా తపాలా ఉత్తరాలు పంపుటair advice. విమాన టపా సూచన, air marshal. మహా వాయుపతి, విమాన మహా సేనానిair meవైమానికులు, air navigation.విమానయానం, air passage. విమాన

చార్జి, విమాన యాత్ర, విమాన మార్గం, air route.

విమాన మార్గం, air man trainee. వాయుసైనిక

శిక్షణార్థి, వైమానిక శిక్షణార్థి, air officer. వాయు

పదాధికారి, air port……, air raid. విమాన దాడి,

air precautions. విమానదాడి భద్రతలు, విమాన దాడి పూర్వోపాయాలు, air shelter. విమానదాడి షెల్టరు, air service. విమాన సర్వీసు, విమాన ప్రయాణ ఏర్పాటు, air ship. విమానం, గాలి యోడ, air traffic. విమానాల రాకపోకలు, air transport. విమాన రవాణా, air

travel. విమాన ప్రయాణం, air vicemarshal.

వాయుపతి, వినూన ఉప మహాసేనాని, air ways. వాయుమార్గం, గనిలోనికి, విమాన రహదార్లు, air reconnaissance. వైమానిక పరిశీలన, air

restrictions telegram. విమాన నిర్బంధాల తంతి / టెలిగ్రాం, air tight. గాలి చొరని, water tight. నీరు చొరని, steam tight. ఆవిరి చొరని, air borne radar. విమానస్థావర రాడారు యంత్రం, air condition: శీతోష్ణస్థిరత, వాతావస్థాపనం, air conditioning: శితోష్ణస్థిరీకరణం,

వాతావస్థాపన, air craft. విమానం, air carrier. విమాన వాహకం, air commander. విమాన పతి, విమానాధికారి, air interception.అడ్డుతగులుట, air seizure. విమానాన్ని పట్టుకొనుట, air warning. విమాన హెచ్చరిక, air liner. ప్రయాణీకుల విమానం, air pollution.వాయు కాలుష్యం, air port. విమానాశ్రమం

air craft: the art of aerial navigation.విమానానికి సంబంధించిన విద్య, వాయుయానం, గాలి మోటారు

airline: system of transportation by aircraft. విమాన వ్యవస్థ, a company owning such a system. విమాన కంపెనీ, the route covered. విమాన మార్గం

airs: గర్వము, తనకు తానే ప్రాధాన్యము యిచ్చుకొనుట

akin: అవే లక్షణాలు కల, సమాంతరమైన, పోలికలుగల

alacrity: eagerness, promptness, ఉత్సాహము, త్వరితగతి, వేగము, సునిశిత్వము

alarm: భయము, భయపెట్టు, ఆందోళన, అసౌఖ్యము

alas: అయ్యో, దురదృష్టవశాత్తు

albeit: although, అయినప్పటికీ,

album: folder, photo*, stamp*,sticker*, wedding* బొమ్మల పుస్తకము,

alcohol: ఆల్కహాలు, మద్యసారం, మద్యం

alcoholism: మధ్యపానం

alderman: పురపాలక సంఘాధ్యక్షురాలు, పురప్రముఖురాలు, నగర వృద్ధుడు

ale: సారాయి, beer. బీరు

aleatory contract: జూదపు కరారు

aleatory: relating to dicing and gambling. జూదపు, సట్టా సంబంధ

alehouse: సారా కొట్టు

alert: అప్రమత్త, చురుకైన

alertness: attentiveness awareness preparedness: సన్నద్ధత, అప్రమత్తత

alethal: ప్రాణహానిచేయని, ప్రాణహానికి చాలని

Algebra: బీజగణితం

algebraic, algebraical: బీజగణిత సంబంధ

alias: another name: assumed name, also

called, writ: ప్రతినామం, ఉరఫ్, అనబడు

alibi: elsewhere. అన్యత్ర ఉన్నట్లు, మరొకచోట

ఉన్నట్లు, అలిబీ, అన్యత్రస్థితి, మరొక చోట, ఇంకొక చోట ఉనికి గల

alien: విదేశీయుడు, అన్యదేశీయుడు, పరదేశస్థుడు, పరదేశస్తుడు, ~corporation.అన్యదేశ వ్యాపార సంఘం, alien enemies. విదేశీయ శత్రువులు, alien friends. విదేశీయ మిత్రులు, alien resident. నివసించుచున్న విదేశీయుడు

alien, nonresident: నివసించని విదేశియుడు

alienable: అన్యాక్రాంతం చేయదగిన

alienate: అన్యాక్రాంతం చేయు

alienation: అన్యాక్రాంతం

alienation of land: భూమి అన్యాక్రాంతం

alienee: అన్యాక్రాంత ఆస్తిని పొందినవాడు

alieni juris: under authority of another. ఇతరుల అధికారం కింద, పరతంత్ర స్వతంత్ర, sui juris. స్వతంత్ర

alienism: విదేశీయుత

alienor: అన్యాకాంత కర్త

alight: burning. మండుచున్న, blazing. తగలబడుచున్న, land. భూమిపై దిగు, get off. కిందికి దిగు

alightingpoint: వాహనము నుండి దిగు చోటు

align: bring into line. సరిగా పంక్తిలో ఉంచు, make straight. సరిగా ఏర్పరచు, support. బలపరచు, సమర్ధించు

aligned: వరసలో చేర్చిన, పంక్తి బద్ధ

alignment: వరుసలో చేరిక

alike: ఒకేమాదిరిగా, సమానంగా, వలె

aliment: భరణం, భృతి, మనోవృతి

alimony: భార్యకు /భర్తకు ఇచ్చు భరణం

aliter otherwise: అన్యధా, ఇంకొక విధంగా

alive: living. సజీవంగా ఉన్న, energetic. శక్తితో

నిండియున్న

all: అన్ని, అందరు, అంతయు

all costs of process: కోర్టు అమలు ఖర్చులన్నీ, జరుగు పనుల ఖర్చులన్నీ

all forms: అన్ని విధాల, నాలుగు పాదాల

all inclusive quotation: అన్ని వివరాలతో కూడిన పట్టి, కొటేషను

All India Radio.: అఖిలభారత రేడియో, ఆకాశవాణి

all india service: అఖిల భారత సర్వీసు

all over on the outside: బయట అంతట

all previous parties: వెనుకటి అన్ని పార్టీలు/పక్షాలు

all rights reserved: సర్వస్వామ్య రక్షితం, సర్వస్వామ్య సంకలితం

allay: శాంతింపచేయు, తొలగించు

allegation: చెప్పబడినది, ఆరోపణ

allege: ఆరోపించు, చెప్పు,చెప్పబడిన, ఆరోపిత

allegiance: భక్తి, విశ్వాసం, loyalty. రాజభక్తి, fealty. స్వామిభక్తి

allegory: symbol. గుర్తు, సంకేతం, tale. కథ

allergy: reaction, గిట్టకపోవటం, hypersensitivity. విరుద్ధలక్షణాలు కనిపించు

alleviate: to raise, to lift. ఉద్ధరించు, పైకెత్తు, తగ్గించు, ఉపశమింపచేయు

alliance: మైత్రి, సంబంధం

allied: associated. సంబంధించిన, similar, అటువంటి, joined. కలసి చేసిన

allies: మిత్రరాజ్యాలు, మిత్ర దేశాలు

allocable: కేటాయించదగిన, పంపిణీ చేయదగిన

allocate: కేటాయించు, in allocating. కేటాయించుటలో

allocation: కేటాయింపు

allocation accounts: కేటాయింపు లెక్కలు

allocation of seats: స్థానాల కేటాయింపు

allocation order: కేటాయింపు ఉత్తరువు

allocation, cabinet: శాఖల కేటాయింపు

allocatur:

allocution: అభిభాషణం, కోర్టు న్యాయమూర్తి అభిభాషణం

allodial: పన్నులేని, చాకిరీ లేని
allodial land: పన్నులేని, చాకిరీ లేని భూమి
allodium freehold estate: పన్ను లేని, చాకిరీ లేని సంపత్తు
allonge: అనుబంధచీటి, వినిమయ పత్రం
Allopathy: అలోపథి, ఆంగ్లేయ వైద్యం
allot: to allot a sum of money for some specific purpose. వాటా కేటాయించు, వంతు నిర్ధారించు
allotment: కేటాయింపు, విచారొం, allotment note: కేటాయింపు సూచిక, allotment of funds: నిధుల కేటాయింపు, allotment revenue. రెవిన్యూ
కేటాయింపు, ప్రభుత్వాదాయపు కేటాయింపు, allotment time. కాలం యొక్క కేటాయింపు, వేతన భాగం
allotment system: కేటాయింపు పద్ధతి
allottee: వాటాలదారు, వాటాల కేటాయింపు పొందినవాడు
allow: అనుమతించు
allowance: అలవెన్సు, బత్తెం, అదనపు ప్రతిఫలం, భృతి, అనుమతి, remission.రెమిషను, మాఫీ, capitation charge. తలసరి భారం daily allowance: దిన/రోజు బత్తెం, grain allowance compensation
allowance: ధాన్యానికి బదులు బత్తెం, conveyance allowance: వాహనపు భత్తా, dearness allowance: అధిక ధరల బత్తెం, house rent allowance: ఇంటి
అద్దె, ఇంటి కిరాయి బత్తెం, mileage allowance:
మైలువారీ బత్తెం, sumptuary allowance: నిర్ణీత
ఆతిథ్యం కొరకు బత్తెం,tentage allowance: డేరా
అలవెన్సు, compensatory allowance. పరిహారభృతి, పరిహార భత్తా
allowed by law: శాసన సమ్మతమైన, to allow time.
వ్యవధి యిచ్చు, to allow to enter. ప్రవేశ అనుమతి
ఇచ్చు.
alloy: లోహ మిశ్రం
all round: on all sides, of ring: shaped,
బహుముఖ, అనేక రంగాలలో, చుట్టుపక్కలగల
allude: mention without discussing at length. సూచించు

allure: ప్రలోభింపచేయు, ఆశ చూపించుట
allurer: ప్రలోభకుడు
allusion: ఒడలు ఢీకొని / ఒకదానిపై ఒకటి ఎక్కుట, పరోక్ష సూచన
allusive: ఉదహరించబడిన
alluvial: ఒండ్రుతో కూడుకొన్న
alluvialincrement: ఒండ్రు పేర్పు
alluvialland: ఒండ్రు నేల, alluvium. ఒండ్రు
alluvion (law) it is an imperceptible increase.
మెరక వేయుట, భూమిబయట పడుట, అగు పడిన పెరుగుదల
alluvion and accretion: భూమి బయటపడుట, పొరుగు భూమి యజమాని, ఆస్తిని పెంచుట
alluvium: ఒండ్రు
ally: సంబంధి, మిత్రుడు
almanac: పంచాంగం, జంత్రి
almighty: enormous, huge, immense, all: powerful, supreme: మహా, శక్తిమంతమైన, భగవంతుడు
almost: approximately, more or less, very nearly: సుమారుగా, కుడిఎడంగా, దాదాపుగా
alms: భిక్షం, ముష్టి, charity. దానధర్మం
almsfolk: బిచ్చగాండ్రు, ముష్టి వారు
almshouse poor house: పేదల వసతిగృహం
aloft: in the air, తేలుతున్న, గాలిలో గల, పైన గల
alone: ఒంటరిగా
along: వెంట, కూడ
along with: తో, కూడ
alongside: పక్కగా, మిక్కిలి దగ్గరగా
aloof: distant, దూరంగా, మనుషులతో కలవని, unfriendly, proud: గర్వము గల
aloud: out loud, బిగ్గరగా, noisily. పెద్ద ధ్వనితో
alpha system of filing: ఆల్ఫా పద్ధతిలో దస్త్రాలు అమర్చుట
alphabet: వర్ణమాల, వర్ణ సమామ్నాయం, అక్షరమాల
alphabetical list: అకారాది పట్టిక,అక్షర క్రమసూచి
alphabeticalorder: అకారాది క్రమం, అ నుంచి హ వరకు,A to Z

already: ఇదివరకే, ముందే
also: too, as well, in addition,and,additionally. కూడా, అదనపు, మరియు, అదనంగా
altar: దైవపీఠం, బలిపీఠం, మార్చు
alter: change. మార్చు, modify. సవరించు, adjust. సరిచేయు, amend, revise, rework. మరలచేయు, correct. సరిచేయు
alterable: మార్చదగిన
alteration: మార్పు
alterative: మార్పుస్వభావం గల
altercate: పోట్లాడు
altercation: మాటల తగవు
alternate, alternative: ప్రత్యామ్నాయ, బదులు
alternately: వైకల్పికంగా, సరిబేసిగ, ఒకటి విడిచి మరొకటి
alternative and cumulative remedy: వైకల్పిక,
సంచిత ఉపాయం
alternative demand: ప్రత్యామ్నాయ గిరాకి
alternative method: ప్రత్యామ్నాయ పద్ధతి
alternative: పర్యాయమైన, వెకల్పికమైన
although: ఐనప్పటికి, ఐనను
altitude: height, ఎత్తు, elevation.ఉన్నతము, height above sea level. సముద్రమట్టము నుంచి ఎత్తు
altogether: మొత్తంమీద, అన్ని కలిసి
altruism as opposed to egoism: పరార్థపరత్వం, పరహితార్థత
altum mare: high sea: నడి సముద్రం
alumnus foster son, male ward: పోషిత పుత్రుడు, సంరక్షితుడు, graduate of a school / college. స్నాతకుడు,పట్టభద్రుడు, పూర్వవిద్యార్థి
always: ఎల్లప్పుడు, సదా
amalgamate: join together, combine, integrate, కలుపు, సమ్మేళనపరచు
amalgamated: సమ్మిళిత
amalgamationof companies: సంస్థల విలీనము
amass: కూడబెట్టుకొను, పోగుచేయు

amateur కుతూహలి, కళాభిరతుడు కు
తూహలంకల, కళాభిరతిగల, ఔత్సాహిక
amateurish: సరదాగా చేయు, ఔత్సాహికుడైన
amaze: surprise. ఆశ్చర్యపడు, take aback. వెనకడుగు
వేయు
amazement: wonder. ఆశ్చర్యము. admiration.అభిమానము
ambassador: రాయబారి, ~ordinary. a. సాధారణ రాయబారి, ~extraordinary. a. అసాధారణ
రాయబారి
ambassador of India: భారత రాయబారి
ambassador plenipotentiary: పూర్ణాధికారంగల
రాయబారి
ambidexter: one who plays on both sides.
ఉభయపక్ష పనివాడు,సవ్యసాచి
ambiguity: సందిగ్ధత, latent ambiguity గుప్త
సందిగ్ధత, patent ambiguity,స్పష్ట సందిగ్ధత, indistinctness. అస్పష్టత, abscurity.
అప్రసిద్దత,
అస్పష్టత, uncertainty. అనిశ్చయత
ambiguous instrument: అస్పష్ట పరికరము
ambiguous: vague, unclear, confusing, సందిగ్ధమైన, అస్పష్టమైన, గందరగోళముగా గల
ambit: domaiప్రాంతం, sphere. క్షేత్రము, field. కార్యరంగం, territory. దేశము, భూమి
ambition: goal,లక్ష్యము, aim. గమ్యము, desire. వాంఛ, determination.దృఢనిర్ణయము
ambivalence: సందిగ్ధత, అస్పష్టత
ambulance: a moving hospital. సంచార ఔషధాలయం, రోగుల వాహనం
ambulance driver: రోగి వాహనం నడుపువాడు
ambulancecorps: రోగివాహక దళం
ambulant: సంచరించెడు
ambulatory: alterable as a will: మార్చ వీలుగల
ambulatorycourt: సంచారకోర్టు, న్యాయస్థానం
amelioration: relief, ఉపశమనం, ఊరట
amelleorate: బాధలు తగ్గించు

amen: తథాస్తు, అట్లే జరుగుగాక
amenable: agreeable. ఆమోదయోగ్యమైన, willing. ఇష్టముగల
amend: సవరణ చేయు, correct. దిద్దు, rectify. సరిచేయు, modify. మార్చు, transform. రూపాంతరం చేయు
amended సవరించబడిన, సవరించిన
amending act: సవరణ చట్టం
amending bill: సవరణచిత్తు చట్టం, సవరణ బిల్లు
amendment: సవరణ, తప్పు సవరించుకోవటం
amends: compensation for a loss or injury. నష్టపరిహారం,అపరాధ పరిహారం
amenities: సౌకర్యాలు
amenity: సౌకర్యము
amercement: దయా పూర్వక దండన, జరిమానా రూపదండన
amiability: friendliness. స్నేహపూర్వకత, sociability. కలుపుగోలుతనం, good nature. మంచి స్వభావము
amiable: likable. ఇష్టుడైన, kind. దయగల
amicable mutually consentedto. పరస్పర సమ్మత
amicable action: పరస్పర సమ్మత చర్య
amicable settlement. సామరస్య పరిష్కారం, పరస్పర సమ్మత
amicable suit: పరస్పర సమ్మత దావా
amicus curiae: friend of the court. అమికస్ క్యూరి, నిస్స్వార్థంగా న్యాయస్థానానికి సలహాలిచ్చువాడు, న్యాయపరామర్శకుడు
amid: in the middle of. మధ్య, in the course of. మార్గమధ్యమున
amimus capiendi: intention of taking: తీసుకొను ఉద్దేశం
amiss: wrong. తప్పు అయిన, incorrect. సరికాని
amity: మైత్రి, విహితం
ammunition: యుద్ధసామగ్రి, మందు గుండు సామాను
ammunition depot: యుద్ధసామగ్రి, గిడ్డంగి, గోదాము
amnesia: loss of memory. జ్ఞాపకశక్తి తగ్గుట, forgetfulness. మతిమరపు
amnesty: సర్వక్షమ, సంపూర్ణ క్షమ, రాజ ద్రోహులను
క్షమించుట

among: in the middle of, పలువురి మధ్య,
surrounded by. చుట్టుముట్టబడిన, betweeమధ్య
amorous: unethical. నైతికవిలువలు లేని, immoral. అవినీతికరమైన
amortise to alienate landto any corporation.
నిధిద్వారా రుణశుద్ధి, అన్యాక్రాంతం వీలు లేకుండా నిధి ద్వారా సంస్థకు భూదానమిచ్చు సంస్థకు, రుణ పరిష్కారం చేయు
amortization: అన్యాక్రాంత వీలులేని భూ దానం
amount: మొత్తం, amount claimed. తనకు రావలెనని
చెప్పు మొత్తం, క్లెయిము చేసిన మొత్తం, amount
covered in insurance. బీమా మొత్తం, of loss: నష్టమయిన మొత్తం, amount rent annually
payable. సాలుసరి అద్దె మొత్తం, amount or value
of the subjectmatter of the suit: దావాంశం
యొక్క విలువ/ మొత్తం
amount in controversy: వివాదపు మొత్తం
amount value: మొత్తం /మూల్యం
amount realized: వసూలైన మొత్తం
amount secured: తాకట్టు బాకీ మొత్తం, దస్తావేజులోని అసలు, వడ్డీ వాయిదాలు మొదలగునవి
amphibian: భూ, జల చరమైన, ఉభయ చరం
amphibious: భూ జలచరమైన, ఉభయచరాలకు చెందిన
ample: విపుల, పుష్కల
amplification: విపులీకరణం, విస్తరణం, amplifier. విపులీకరణ యంత్రం,amplify: విపులీకరించు
amputate: శరీర భాగాన్ని/ అవయవాన్ని తొలగించు
amusement వినోదం
amy/ami: మిత్రుడు, విహితుడు, హితచింతకుడు, మైనరు మాతా పితరుల తర్వాత కోర్టు వ్యవహారాలు నడుపుటకు అర్హుడు.
an empty/unfilled place. రిక్తస్థానం, శూన్య ప్రదేశం, ఖాళీచోటు
an establishment / aggregation of officers, not having command but having, administrative and executive,
an event of fact: సంఘటన అంశం

anaemia: రక్తగ్రహీనత, పాండురోగం
anaesthesia: నిశ్చేతనకరణి, అనస్తీషియా, మత్తుమందు
analogous: సదృశం, పోలినది, analogousejusdem generis. సజాతీయం, సృదశం
analogy: పోలిక, సామ్యం, సాదృశం
analyse: పరిశీలించు, విడదీయు, విశ్లేషించు,
analysed: విశ్లేషిత, విడదీయబడిన
analyser: విశ్లేషకం, విశ్లేషకుడు
analysis: విశ్లేషణం, analysis laboratory: విశ్లేషణ ప్రయోగశాల, analysis of rates: ధరల / రేట్ల పరిశీలన
analyst: పరిశీలకుడు, విశ్లేషకుడు
analytical: విశ్లేషాత్మక
analytical Economics: వైశ్లేషిక అర్థశాస్త్రం
analytical jurisprudence: వైశ్లేషిక, విశ్లేషణాత్మక న్యాయవిజ్ఞానశాస్త్రం
analytically: విడివిడిగా
anarchism: అరాజక వాదం, అరాజకం
anarchist: అరాజకవాది
anastasis: పునరుజ్జీవనం
anathema: అంక్ష, శాపం
anatomy: శరీరనిర్మాణ శాస్త్రము
ancestor: పూర్వీకుడు, పూర్వజుడు, predecessor. ముందుండినవాడు, పూర్వుడు
ancestraldebt: పైతృక రుణం
ancestralproperty: పిత్రార్జిత ఆస్తి
ancestral: పూర్వుల, పైతృక
ancestral estate: పైతృక సంపత్తి
ancestry: వంశపారంపర్యం
anchor: లంగరు, లంగరువేయు
anchorage: anchoring ground. లంగరువేయు చోటు, anchorageduties. లంగరు సుంకాలు
anchoring ground: లంగరు వేయు చోటు
ancient: ప్రాచీన, పురాతన, ancient grant: ప్రాచీన

మాన్యం, పురాతన మాన్యం, ancient monument: పురాతన కట్టడం, ప్రాచీన స్మారక చిహ్నం, ancient times: ప్రాచీనకాలం, పురాతనకాలం,ancient writings: ప్రాచీన లిఖితాలు/రచనలు

ancientdocument: ప్రాచీన లేఖ్యం, పత్రం, దస్తావేజు

ancillary administration that which is subordinate to the principal administration.గౌణ/ఉప పరిపాలన

ancillary power: అనుబంధ అధికారము

ancillary: అనుషంగిక, సహాయక, ancillary relief: ఉపసహాయకం,

and: మరియు, ఇంకా

and also: మరియు కూడా

and in any case: మరియు ఏది ఎట్లయినను, ఏది ఎట్లున్నను

anecdote: story. కథ, tale. జంతువుల కథ sketch. రేఖాచిత్రము

anger: irritation.ఉద్రేకపడటం, enrage. కోపము

angle: కోణం

Anglo: ఆంగ్ల

Anglo American: ఆంగ్లో: అమెరికను

Anglo Indian: ఆంగ్లో: ఇండియన్

angry: కోపముగా ఉన్న

anguish: అత్యధిక మనఃక్లేశం / శరీర బాధ

animated version: సజీవ రూపం, కదిలెడు రూపం

animal: జంతువు

animal consumption: జంతుగ్రాసం, జంతువుల తిండి, మేత

animal husbandry: పశు సంవర్ధన, పాలన, పశు పోషణ

animal lymph: పశు శోషరసం, పశులసికా

animal nutrition: పశు ఆహార పోషణం, ఆహారపుష్టి

animal products: పశు ఉత్పాదనలు

animal transport: జంతు వాహనం

animalhusbandry college: పశు పోషణ కళాశాల
animalia ferae naturae క్రూర మృగం
animate: to cause to breathe. శ్వాస, ఊపిరి ఆడజేయు
animus: తలంపు, ఉద్దేశం, అభిప్రాయం, సంకల్పం
animuscacellandi: రద్దు చేయు ఉద్దేశం, వీలునామా
animusdedicandi: సమర్పణోద్దేశం
animus defamandi: అవమానపరచు ఉద్దేశం, పరువు నష్టం చేయు ఉద్దేశం
animus dereliquendi, intention of abandoning: త్యజనోద్దేశం, విడిచివేయు ఉద్దేశం
animus donendi: దానోద్దేశం, దానసంకల్పం
animus lucrandi intention ofgaining: లాభం పొందు ఉద్దేశం
animus recipiendi: intention of receiving: స్వీకరించు ఉద్దేశం
animus recuperandintention of recovering: తిరిగి రాబట్టుకొను ఉద్దేశం
animus restituendi: intention of restoring: తిరిగి యిచ్చు ఉద్దేశం, పూర్వస్థితి స్థాపనోద్దేశం
animusetfactus: ఉద్దేశం, క్రియ
animusfurandi: intention of stealing. చౌర్యోద్దేశం, దొంగిలించు కోరిక
animusmanendi/ morandi intention of remaining: నివాసోద్దేశం
animuspossidendi: స్వాధీనోద్దేశం, కబ్జాతలంపు
animusquo: the intentionwith which. ఏ ఉద్దేశంతో
animusrevertendi: ప్రత్యాగమనోద్దేశం, స్వదేశానికి తిరిగివచ్చు ఉద్దేశం
animusrevocandi: ఉపసంహరణోద్దేశం
animustestandi: intention ofmaking a will. వీలునామా రాయు ఉద్దేశం
annex: అనుబంధించు, కలుపుకొను, ఆక్రమించు
annexation: అనుబంధించుట, కలుపుకొనుట
annexation of territory: పరాయి భూభాగం ఆక్రమించుట, కలుపుకొనుట
annexed: ఆక్రమిత, కలుపు కొనబడిన.
annexed to a place: స్థానబద్ధమైన, స్థానానికి చేర్చబడిన.
annexed to the land: భూబద్ధమైన, భూమికి చేర్చబడిన.
annexure: జతపరచినది, ఉపగృహం, అనుబంధం
annihilate: రూపుమాపు, ధ్వంసం చేయు
annihilation: సర్వనాశనం, ధ్వంసం

anniversary: birthday. జన్మదినోత్సవం, wedding anniversary. వివాహ వార్షికోత్సవం
anno domini (A. D.): క్రీస్తు తరువాత
annotate: టీక రాయు
annotation: టీక, టిప్పణి
annotators: టీకాకారుడు
announce: ప్రకటించు
announce and publish the judgment: తీర్పుచెప్పు/ప్రకటించు
announced dividends: ప్రకటింపబడిన లాభాంశాలు
announcement: ప్రకటన
announcer: ప్రకటనకర్త
annoy: irritate. చికాకు పెట్టు,విసిగించు, వేధించు, aggravate. అధికము చేయు
annoyance: చికాకు, అసంతుష్టి
annoying: చికాకుపరచు
annual: సాలుసరి, వార్షిక, annual financial statement. వార్షిక ఆర్థిక వివరణం, annual general meeting. వార్షిక సర్వసభ్య సమావేశం, సాధారణ వార్షిక సమావేశం సభ, annual letting value. సాలుసరి బాడుగ విలువ, annual net profits. వార్షిక నికర లాభాలు, annual pay. వార్షిక వేతనం, annual profits. వార్షిక లాభాలు, annual rent. సాలుసారి అద్దె, annual rental valuation.సాలుసరి అద్దె విలువ నిర్ధారణ, annual rents and profits. సాలుసరి అద్దెలు, లాభాలు, annual report. వార్షిక నివేదిక, annual returవార్షిక లెక్కల వివరణం, annual summary. వార్షిక సంక్షిప్తి, annual value. సాలుసరి విలువ, annual verification.సాలీనా సరిచూచుట, సరిచూపు
annually: ప్రతి సంవత్సరం, సాలీనా
annuitant: వార్షికదారు, వర్షాశనదారు
annuities: వర్షాశనాలు, వార్షికాలు
annuity: వార్షికం, వర్షాశనం
annul: రద్దుచేయు.

annulment: రద్దు చేయు/చేయుట, annulment of marriage: వివాహము రద్దు చేయుట
anomalous: క్రమహీనమైన, అసంగత, విపరీత
anomaly: అసంగతం, క్రమహీనం
anonym: తెలియని పేరు, అర్థము లేని పేరు
anonymous: అనామకమైన, పేరు లేని, ఆకాశరామన్న
another: one more. మరొక, వేరొక, an extra. అదనపు, an alternative. బదులుగాగల, ప్రత్యామ్నాయముగా
answer (law): ఆన్సరు, ఉత్తరవాదం, జవాబు answer. జవాబు చెప్పు
answerable: ఉత్తరవాదియగు, obliged to తప్పక ఉత్తరవాది అయిన, తప్పక జవాబు చెప్పవలసిన, capable of being answered. జవాబు పొందగలిగిన, ఉత్తరవాదం పొందగలిగిన
antagonistic: విరుద్ధ, విరోధమైన
antagonize: provoke. రెచ్చగొట్టు, irritate. ఉద్రేకపరచు
ante: before: వెనుకటి
ante litem motam: before suit brought, దావా వేయకముందు, before controversy moved. వైరము తలెత్తక పూర్వము
ante meridiem: before the nooఉదయము
antecedent: పూర్వచరితం, పూర్వవృత్తం, పూర్వగామి, వెనుకటిది, పూర్వపు, precedent. పూర్వదృష్టాంతం, ప్రమాణం పూర్వపు తీర్పు, foregoing. భూత, పూర్వ, పూర్వోక్త, ఇదివరకు చెప్పబడిన, previous. వెనుకటి, preceding. గతంలోగల,ఇదివరకు వచ్చిన, following. ఉత్తరవర్తి, తరువాత వచ్చు, prior. వెనుకటిది, subsequent. తరువాతది
antecedent debt: పూర్వపు రుణం
antedata: గత గణాంకాలు
antedate: to date before the true time: వెనుకటి తేది వేయు
antedated post dated: వెనుకటి/రాబోవు తేది వేసిన,
antedated cheque: వెనుకటి తేది వేసిన చెక్కు
antediluvian: అతి పురాతనమైన
anteezara tenant: ఇజారా పూర్వపు రైతు
antenatal: ప్రసవపూర్వపు, పుట్టుకకు ముందు
antenuptial settlements: వివాహపూర్వపు ఆస్తి ఏర్పాట్లు
anterior: frontal. ముందరి, front. ముందుభాగానికి చెందిన

anthem: song of praise. స్తుతి గీతం, sacred song. పవిత్రగీతం
anthropometry: మానవ శరీర మాపకం, కొలతలు
anti: విరుద్ధ, ప్రతి
anti: aircraft: విమాన భంజక, విమానాన్ని కూల్చు
anticipate: భవిష్యతును ఊహించు
anticipated: ఉద్దేశించిన, ఆశించిన, ఎదురుచూచిన
anticipation: భవిష్యదూహ, పూర్వాదానం, నిర్ణీత కాలానికి ముందటి చర్య
anticipatory bail: ముందస్తు జామీను
anti: clockwise: అప్రదక్షిణముగ, అపసవ్య దిశలో
anti: corruption: అవినీతి నిరోధకం
anti: corruption department: అవినీతి నిరోధక శాఖ
anti: infective: అంటు నిరోధకం, సంక్రమణ నిరోధకం
anti: leprosy work: కుష్టు నిరోధక కృషి
antinomy: opposition of one law or rule to
another law or rule. శాసన పరస్పర విరోధం, విప్రతి
షేధం
antipathy: వైరం
antiplague measures: ప్లేగునిరోధక చర్యలు
antiquated: పూర్వకాలిక, పూర్వకాలపు
antique: ప్రాచీన వస్తువు
antiquities: పురావస్తువులు
antiseptic: క్రిమిహర, విషహర
antiserum: క్రిమినాశక రోగాణునాశక, రసి, సొన
antisocial: disruptive. అవాంతరాలు కలిగించు,, harmful. హానికరమైన, unsociable.
నలుగురిలో
కలవని
antitank: ట్యాంకు విధ్వంసక, ట్యాంకు భంజక
antithesis: direct opposite. సూటిగా విరుద్ధమైన,
exact opposite. కచ్చితంగా విరుద్ధమైన, reverse.
తిరుగవేసిన

antonym: a word of opposite meaning.
వ్యతిరేకార్థక పదం
anvil: దాగలి, on the anvil. ఆలోచనలో
anxiety: nervousness. ఆందోళన, unease.
అసౌఖ్యము, fear. భయము
any: ఏదైనా, చాలా, కొన్ని, కనీసం, పలు
any case, in: ఏదెట్లయినను
any contravention of this provision: ఈ నిబంధన యొక్క ఏదేని ఉల్లంఘనం
anydamage he may sustain: అతనికి కలిగే ఏ
నష్టమైనను
any dispute or matter: ఏదేని తగాదా / విషయం
any matter: ఏదేని విషయం
any other: ఇంకేదైన, మరేదైన, any other act of bad faith. దుర్భావపూరితమైన మరేదేని క్రియ, any other law at the time being in force. తత్కాలమున అమలులోనున్న మరేదైన శాసనం, any other party. మరేదైన పార్టి,any other person interested in the property. ఆస్తితో ప్రసక్తి / ప్రయోజనం గల మరొక వ్యక్తి, any other public right whatever. మరేదైన సార్వజనిక హక్కు, any other question arising. ఉత్పన్నమగు మరేదైనప్రశ్న, any other reasonable cause. మరేదైన సంచిత కారణం, any other sufficient reasoమరేదైన చాలినంత కారణం
any part: ఏదైన భాగం
any part thereof: దానిలోని ఏదైన భాగం
any person: ఏవ్యక్తియైన
any place of public entertainment/ resort: సార్వజనిక వినోద స్థలం/ విహార స్థలం, ప్రజలు చేరు చోటు
anysuch: ఇట్టిదేదైన
anybody: ఏ వ్యక్తి అయినా
anyhow: ఎలాగైనా, ఏ విధంగానైనా
anything: ఏదైనా
anytime: ఏ సమయంలో నైనా
anyway: ఏ మార్గం ద్వారానైనా

anywhere: ఏ చోటనయినా, ఎక్కడైనా
anywise: ఏ విధంగానైనా
apart from: అదిగాక, separately. విడిగా,away from each other. ఒకదానితో మరొకటి దూరంగా, distant. దూరంగా:
apartheid: జాతివెలి విధానం
apartment: అనేక అంతస్తులు గల గృహసముదాయము
apartments: గదులు
apathy: indifference. పట్టించుకోకపోవటం, lack of interest. ఆసక్తి లేకపోవుట, laziness. సోమరితనం, బద్ధకం
apex: శిఖరం, శీర్షం
apex juris: an extreme point or subtlelty of law: న్యాయశాస్త్ర సూక్ష్మాంశం
aphorism: కారిక, సూక్తి
apices litigandi: subtleties oflitigation: వ్యాజ్యం లోని సూక్ష్మాంశాలు
apologize: క్షమాపణ వేడు
apology: క్షమాపణ
apostacy: renunciation of one's religioమత
త్యాగం
apostate: మతాన్ని విడిచి పెట్టువాడు
apothecary: ఔషధ విక్రేత, వైద్యుడు, ~druggist. మందులమ్మువాడు
apparatus: ఉపకరణాలు
apparel: dress: దుస్తులు
apparent: ప్రత్యక్ష, తేటతెల్లమైన
apparent easements: ప్రత్యక్ష సదుపాయ హక్కులు,
ప్రత్యక్ష అనుభోగ హక్కులు
apparent heir: ప్రత్యక్ష వారసు
apparent on the face of the record: రికార్డును బట్టి తేటతెల్లమగు
appeal: (అపీలు)అభ్యర్ధన, first appeal. మొదటి
అభ్యర్ధన, regular appeal. సాధారణ అభ్యర్ధన,క్రమమైన అభ్యర్ధన, second appeal. రెండవ అభ్యర్ధన, special appeal. ప్రత్యేక అభ్యర్ధన, grounds of appeal.
అభ్యర్ధన ఆధారాలు/ కారణాలు

appeal for or against a decision: నిర్ణయంపైన,
అనుకూల, ప్రతికూల,అభ్యర్ధన
appear: హాజరగు, ఉపస్థితుడగు, తోచు, స్ఫురించు,
కనిపించు
appearance: ఉసస్థితి, హాజరి, ఎదుటబడుట, compulsoryappearance. నిర్బంధ హాజరి,
voluntary appearance. తానై హాజరగుట, తనంత
తాను హాజరగుట, optionalappearance. a. ఐచ్ఛిక
హాజరి
appearance of party: కోర్టులోకక్షిదారుని హాజరీ
appearance, file an: హాజరీ నమోదు చేయు (కోర్టులో)
appearance, to put in an: హాజరు అగు
appearing, in: హాజరగుచున్న, to appear in person
or by pleader. స్వయంగా / ప్లీడరు ద్వారా హాజరు
appease: soothe. ఓదార్చు, quiet dowప్రశాంతపరచు, satisfy. సంతృప్తి పరచు
appellant: అపీలెంటు, అపీలుదారు
appellate: ఉన్నతన్యాయస్థానము
appellatecourt: అపీలు కోర్టు
appellate jurisdiction: అపీలు అధికార పరిధి
appellation: అఖ్య, నామం
append: జోడించు
appendage: ఉపాంగం, జోడింపబడినది, ఉపకరణం
appendages and appurtenances: అంగోపాంగాలు, సర్వానుబంధాలు, పరికరాలు,
అనుబంధాలు
appendant: ఉపాబద్ధ, అధీన,అనుబద్ధ, అనుబంధం, అనుబంధిత
appendices: పరిశిష్టాలు, అనుబంధాలు
appendix: పరిశిష్టం, అనుబంధం
appertaining: సంబంధ, సంబంధించిన, కనిపించే
appertaining to: తత్సంబంధమైన
applaud: ప్రశంసించు, మెచ్చుకొను
applause: హర్షధ్వానం, మెచ్చుకొను

appliance/ instrument: పనిముట్టు, పరికరం
applicability: వర్తనీయత, వర్తింపజేయదగుట
applicable: వర్తింపచేయదగు
applicant: దరఖాస్తుదారు, petitioner. పిటీషనుదారు, అర్జీదారు
application: దరఖాస్తు, వర్తింపు, విజ్ఞప్తి పత్రం
application and in book: దరఖాస్తు, కేటాయింపు పుస్తకం
application for amendment: సవరణకు దరఖాస్తు
application for execution: అమలు కోసం దరఖాస్తు
application for withdrawal: ఉపసంహరణ దరఖాస్తు
application form: దరఖాస్తు నమూనా/ ఫారం, అర్జీ నమూనా
application in accordance with law: శాసనానుగుణమైన దరఖాస్తు
application in aid of execution: అమలు మద్దతు దరఖాస్తు
application money: ధరఖాస్తు పైకం
application of effort: శక్తి వినియోగం
application of research: పరిశోధన ప్రయోగం
applied: అనువర్తిత, వినియుక్త, appliedchemistry. వినియుక్త అనువర్తిత రసాయనశాస్త్రం, appliedeconomics. వినియుక్త అనువర్తిత అర్ధశాస్త్రం
applied to marriages: వివాహాలకు అన్వయించబడిన
apply: అనువర్తించు, అనువర్తింప జేయు, దరఖాస్తు చేయు.
apply liberty to: స్వేఛ్ఛకు అన్వయించు.
apply the guillotine: శిరస్సును ఖండించు, అమలుపరచు, ఉరితీయు.
appoint: నియోగించు, నియమించు
appointed: నియమిత, నియుక్త
appointed day: నిర్ణీత దినం
appointee: నియుక్తుడు
appointer: నియోగించువాడు, నియమించువాడు, నియోక్త
appointing authority: నియమించు అధికారి
appointment: ఉద్యోగం, నియామకం, appointment

and election: నియామకం, ఎన్నిక, appointment officiating: తాత్కాలిక నియామకం, ఆపన్న ఉద్యోగం, permanentappointment: ఖాయపు ఉద్యోగం, స్థిర నియామకం, appointment substantive: అసలు / మౌలిక / స్థాయి ఉద్యోగం

appointments committee of the cabinet: మంత్రివర్గంలోని ఉద్యోగ నిర్ణయ సమితి

apportion: విభాగం చేయు, పంచి ఇచ్చు

apportionment: పంపకం, పంపిణీ, భాగనిర్ణయం

apposite: appropriate. సమంజసమైన, apt. తగిన, relevant. సముచితమైన, suitable. సరిపడెడు

appraise / appraisement: ధర నిర్ణయించు, వెల నిర్ణయించటం.

appraiser: ధరల నిర్ణేత, వెలకట్టు వాడు

appreciate: ధర పెంచు, ప్రశంసించు

appreciated: ధర పెంచబడిన, కీర్తింపబడిన

appreciation: ధరల పెంపుదల, ప్రశంస

appreciation of money: నాణెముల విలువ పెంపుదల

appreciation: అధిమూల్యనం, విలువ హెచ్చించుట

apprehend: తెలుసుకొను, పట్టుకొను, నిర్బంధించు

apprehension: భయం, పట్టుకొనుట

apprehension and arrest: పట్టుకొనుట, నిర్బంధించుట

apprentice: పని నేర్చుకొను వాడు, అభ్యాసకుడు

apprentice at law: ప్లీడరీ, నేర్చుకొనువాడు, న్యాయవాది
శిక్షణ పొందు వ్యక్తి

apprentice en la ley: student at law: న్యాయశాస్త్ర విద్యార్థి, లా విద్యార్థి

apprenticeis ad legem (at law): న్యాయవాద పని నేర్చుకొనువాడు

apprenticeship: పని నేర్చుకొను కాలం

apprise: సూచించు, సూచింపజేయు.

approach: చేరు, దగ్గరపడు, దగ్గరకు పోవు

approach: మార్గం, ప్రవేశం, సింహాసనారోహణం, పదారోహణం, పదవీస్వీకారం, అందుబాటు, చేరిక, సమీప మార్గం, చేరు మార్గం,

approachable: సుగమమైన, సులభమైన, చేరదగిన, సులువుగా చేరగల

approbate: సమ్మతించు, approve. ఒప్పుకొను

approbate and reprobate: approve and reject. సమ్మతి, అసమ్మతి, అంగీకారం, తిరస్కారం
approbation: ఆమోదం, మెప్పు
approbation and approval: ఆమోదం, సమ్మతం
appropriate: వినియోగించు, సముచిత, తగిన
appropriate place: సముచిత స్థలం
appropriate proceedings: సముచిత చర్యలు
appropriate scale: సముచిత ప్రమాణం, తగు ఎత్తు
appropriated: వినియోగించబడిన
appropriation: వినియోగం, appropriationaccount. వినియోగపు ఖాతా, appropriationbill. వినియోగాధికార చిత్తు చట్టం/ బిల్లు, appropriation of payments: చెల్లింపుల వినియోగం
approval: ఆమోదం
approval and permission: ఆమోదం, అనుజ్ఞ
approve: endorse. ధృవీకరించు, agree. సమ్మతించు, grant. మంజూరు చేయు, consent. సమ్మతి తెలుపు, sanction.మంజూరు చేయు, ఆమోదించు
approved ఆమోదిత, ఆమోదించబడిన
approved bill / note: ఆమోదించబడిన పత్రం/బిల్లు, నోటు
approved plan: ఆమోదిత ప్రణాళిక
approved securities: ప్రాతిభావ్య పత్రాలు, ఆమోదిత జమానతు పత్రాలు
approved service: ఆమోదిత ఉద్యోగం / ఉద్యోగ కాలం/సేవ
approver: సాక్షిగా మారిన నిందితుడు, సాపరాధసాక్షి, నేరం ఒప్పుకొని సాక్ష్యమిచ్చువాడు
approximate: estimated. అంచనా వేయబడిన, rough. చిత్తు, దాదాపు, సుమారు, approximatevalue: రమారమి విలువ
approximately: roughly, ఉజ్జాయింపుగా, give or take a few. కాస్త అటునిటుగా
appulsion: వికర్షణ
appurtenance: ఉపాంగం, అనుబంధం
appurtenances: అంగభూతాలు, ఉపాంగాలు, అనుబంధాలు
appurtenant: అంగభూతం, అనుబంధమైనది
aprendre: profit aprendre: భూమి నుండి లాభం పొందు హక్కు, అనుభోగపు హక్కు

apropos opportune: సమయోచిత, సంబంధిత

apt: appropriate. సమంజసమైన, suitable. తగిన,

right. సరియైన, competent. అర్హతగల, skilled. నేర్పరియైన

apt words: తగిన మాటలు

aptitude: ability. సామర్ధ్యము, skill. నైపుణ్యము, talent. చాకచక్యము, gift. కానుక,వరము,
capacity.

శక్తి, fitness. బలం

aptness: suitability. అర్హత, తగియుండుట,

correctness. కచ్చితత్వం

aqua: prefix. నీటికి సంబంధించిన, aquaculture.

జలవ్యవసాయం,aquafarming. జలక్షేత్రాలు,

aquatically. నీటికి చెందిన, aquamarine. సముద్రయాన. . ,aquaplaned, aqua

planner aqua farmed

aquarium: జలచరాలను పెంచు కృత్రిమ జలాశయం

aquatic animals: జలచరాలు

aquatic rights: జలసంబంధ హక్కులు

aqueduct: అక్విడక్టు, జలవాహక మార్గం

aqueous: జలసంబంధమైన

arabitral tribunal: మధ్యవర్తి / పంచాయతీ న్యాయ

స్థానం arable: వ్యవసాయ యోగ్యమైన, దున్నతగిన,

సాగుచేయుటకు పనికివచ్చు

arable land: సాగుకు లాయకీయైన భూమి, దున్నతగిన

భూమి, సేద్యం చేయదగిన భూమి

aration: ploughing, tillage. దున్నటం, నాగలితో

సాగు

arbiter: arbitrator: పరిష్కర్త, పంచాయతీదారు,

మధ్యవర్తి, mediator. మధ్యవర్తి

arbitrage: trading in differences: పట్టా బేరం,

ధరల బేరం

arbitrage dealing: పట్టా వ్యవహారం

arbitrament: మధ్యవర్తి /పంచాయతీ తీర్పు
arbitrarily నిరంకుశంగా
arbitrary: నిరంకుశ, voluntary. స్వచ్ఛంద, తానై
arbitrate: పంచాయతీ చేయు, మధ్యవర్తిత్వం చేయు
arbitration: negotiation.బేరసారాలు, mediation.మధ్యవర్తిత్వము, settlement. పరిష్కారము, intercession.జోక్యము
arbitration act: మధ్యవర్తి పరిష్కార చట్టం
arbitration board: మధ్యవర్తి పరిష్కార మండలి, arbitration bond. మధ్యవర్తి పరిష్కార ఖరారునామా, arbitration clause. మధ్యవర్తి పరిష్కారపు arbitration through court. కోర్టు ద్వారా మధ్యవర్తి పరిష్కారం
arbitrationist: మధ్యవర్తి, పరిష్కర్త
arbitrator: మధ్యవర్తి, రాజీచేయువ్యక్తి, special arbitrator: ప్రత్యేక మధ్యవర్తి
arbitratorship: మధ్యవర్తిత్వం
arbitratrix: మహిళా మధ్యవర్తి
arboriculture: వృక్ష సంవర్ధనం, వృక్షపెంపకం
arena: క్రీడాస్థలము, చిన్నరంగస్థలము
archaeological: పురాతత్వ (వస్తు) సంబంధ
archaeology: పురావస్తుశాస్త్రం
archaic: old. పాత, ancient. పురాతన, outdated. మొరటైన. prehistoric. చరిత్రపూర్వ
arched: విలువంపుగానున్న, ఆర్చిగా నున్న
archer: విలుకాడు, విలువిద్య నేర్పరి
archeress: మహిళా విలువిద్యకారిణి
archery: విలువిద్య
archetype: మూలరూపం
archical: పురాతన, ప్రాచీన
archipelago: ద్వీపాలసమూహం
architect: designer. రూపకర్త, planner. ప్రణాళికకర్త, originator. మూలసృష్టికర్త, inventor. ఆవిష్కర్త
architectural engineering: వాస్తు శాస్త్రం

architecture: structural design, భవనాల నిర్మాణం, buildingconstruction: భవన నిర్మాణశాస్త్రం
archives: ప్రాచీన పత్ర మందిరాలు / సంచయం
arduous: difficult. కష్టమైన, tough. గట్టి, laborious. శ్రమతో కూడిన, tiring. అలసట కలిగించు
area: region.ప్రాంతం,neighborhood. పరిసరాలు, vicinity. ప్రదేశము, sectionవిభాగము,విస్తీర్ణం, భూభాగం
area and population: భూభాగం, జనాభా
area commanders: క్షేత్ర సేనాపతులు, ప్రాంతీయ
సేనాపతులు
area of supply: అందుబడి ప్రాంతం, సరఫరా ప్రాంతం
area under irrigation: నీట పారుదలలోనున్న భూమి
arecanut: పోక, వక్క
argentum: వెండి
argentums: albumsilver coin: వెండి నాణెం
argentum dei: సంచకరువు, బయానా సంచకారం,
సంచకరి
augment: enlarge, expand, increase. హెచ్చుచేయు, హెచ్చుఅగు, హెచ్చు
arguer: వాదించువ్యక్తి
argufier: వాదనను రెచ్చగొట్టువ్యక్తి
argufy: అభిప్రాయబేధాలను పెంచు
argument: quarrel. పోట్లాడు, fight. కొట్లాడు, dispute. వివాదం. line of reasoning. తనవాదనను సమర్ధించుకోవటం,,contention.వాదన సమర్ధించటం
argument and argumentation: వాదం, చర్చ
argumentation: చర్చ
arise: happeసంభవించు, come up. ఉద్భవించు, start. ప్రారంభమగు, surface. పైకి వచ్చు, get up.
మేల్కొను, get out of bed. నిద్రలేచు
arising / accruing: పుట్టిన/ ప్రాపించిన
arising out of: నుండి ఉత్పన్నమైన

arising out of land: భూమి నుండి పుట్టిన, భూమి నుండి ప్రాప్తించిన
aristocracy: కులీనవర్గం, కులీనవర్గ పాలనం
aristocrat: కులీనుడు, గర్వి, one who favours aristocracy. కులీన అధికార వాది, కులీనుడు, గర్వి
arithmetical progression: అంకగణిత పురోగతి శ్రేణి, సమాంతర పురోగతి శ్రేణి
arm of the court: arm of the court is long
enough to reach the offender whatever his position may be. కోర్టు యొక్క అధికార వ్యాప్తి, కోర్టు
యొక్క సత్తా, నేరస్తుడి అధికారం, హోదా ఎంతగొప్పదైనా అతడిని బంధించగలుగుతుంది న్యాయస్థానపు హస్తము.
arm: ఆయుధం, weapoశస్త్రం
armada: యుద్ధనౌకా సమూహం
armament studies: ఆయుధాల అధ్యయనాలు
armament: శస్త్ర సంభారం, ఆయుధ సామగ్రి
armaments: సైనికబలం. aggregate of a nation's military strength including sailors, soldiers, ammunition, transport etc. దేశపుయుద్ధ బలం, శస్త్ర సంభారం,ఆయుధ సామాగ్రి
armed: సాయుధ
armed and equipped: సాయుధ, సపరికర.
armed forces: సాయుధ బలాలు
armed neutrality: సాయుధ తాటస్థ్యం
armed peace: సాయుధ శాంతి
armed ship: సాయుధ నౌక
armipotence: సేనా సామర్ధ్యము
armistice and peace: యుద్ధ విరమణ, శాంతి
armless: ఆయుధ రహిత
armour: కవచం
armoured: panzer: కవచయుక్త, armouredwarfare. కవచయుక్త యుద్ధం
armoured vehicle: కవచయుక్త వాహనం,
armoury: ఆయుధాగారం

arms: ఆయుధాలు, to be in arms: యుద్ధ సన్నద్ధుడు అగుట, to take arms: సాయుధ పోరాటానికి ఉపయోగించుట
arms act: ఆయుధ చట్టం
arm's length: చేతికి అందునంత దూరాన
army: సేన, పదాతి దళం, సైన్యం, స్థల సేన, లెఫ్టినెంట్
army cooperation: సేనా సహకారం
army council: సేనా పరిషత్తు
army headquarters: సైనిక ప్రధాన కార్యాలయం
army purchase organization: సైనిక సామగ్రి కొనుగోలు విభాగం
army service corps: సైనిక సేవా దళం
aromatic water: పన్నీరు, పరిమళ జలం
aromatics: సుగంధద్రవ్యాలు
around: approximately. సుమారుగా, about. గురించిన, in the region of, కాస్త అటూఇటుగా,roughly. అంచనాకు, on all sides of. నలు దిశలా, all over. అంతటా, available. అందుబాటులోగల
arouse: stimulate. ఉద్దీపన కలిగించు, provoke. రెచ్చగొట్టు, awakeమేల్కొలుపు
arpentator: measurer or surveyor of land: భూమికొలత దారు, సర్వేయరు, పైమాయిషీ దారు
arrack: మద్యము, నాటుసారా
arraign: నేరం మోపు, నిందమోపు.
arraigner: నిందమోపు వాడు, నిందారోపకుడు
arraignment: నిందారోపణ, నేరంమోపుట
arrange: ఏర్పాటు చేయు, వరుసగా ఉంచు.
arranged: ఏర్పాటు చేయబడిన.
arrangement of business: వ్యాపార ఏర్పాటు
arrangement of seats: స్థానాల ఏర్పాటు
arrangement of sections: పరిచ్ఛేదాల ఏర్పాటు, సెక్షనుల ఏర్పాటు
arrangement: విన్యాసం, క్రమం, ఏర్పాటు, వీలునామా వ్యవస్థ
arrant: complete. సంపూర్ణమైన, total. మొత్తము,

extreme. అద్భుతమైన

array: సేనా విన్యాసం కూర్చు, మోహరించు, సేనావిన్యాసం, battle~. వ్యూహరచన, వ్యూహం, body of persons summoned to serve on jury. జూరర్ల వరుస క్రమం

arrear: బాకీ, బకాయి

arrears: బకాయి, బకాయీలు, ~of rent: అద్దె / కౌలు బకాయి, ~revenue: రెవెన్యూ/శిస్తు బకాయి, ~land revenue: భూమి శిస్తు:

arrest: అరెస్టు చేయు, నిర్బంధించు, apprehension.పట్టుకొనుట, malicious arrest: దుష్టభావంతో / అపకారబుద్ధితో నిర్బంధం

arrest and attachment: అరెస్టు, జప్తు

arrest and commit: అరెస్టు చేసి జైలుకు పంపు

arrest by legal process: శాసన రీత్యా నిర్బందించు

arrest of judgementon the ground that there were material errors on the face of the record which vitiate the proceedings. తీర్పు అమలును ఆపుట

arrest warrant: నిర్బంధ

arrest, parole: వాచక అరెస్టు, న్యాయాధికారి నోటి మాటతో అరెస్టు చేయుట, నోటిమాట నిర్బంధం

arrested: అధికారపూర్వక నిర్బంధం.

arresting authority: అరెస్టు చేయు అధికారి, నిర్బంధించు అధికారి

arrestment: అరెస్టు చేయుట, ఆపుట

arret: a judgement/ decision /decree of a court or high tribunal. న్యాయస్థానపు తీర్పు, శిక్ష, డిక్రీ

arrival date: చేరు తేదీ, వచ్చు తేదీ

arrival report: ఆగమన నివేదన

arrival: రాక, చేరిక, ఆగమనం

arrive: వచ్చు, చేరు

arrogance: conceit. దగా, egotism. అహంభావం, overconfidence. అతివిశ్వాసం

arrogate: గర్వించు, అర్హత లేకున్నను ఉన్నట్లు భావించుకొను.

arrow: a mark like an arrow to indicate direction.బాణం, బాణపు గుర్తు

arsenal: ఆయుధాగారం, ఆయుధశాల
arsenic: పాషాణం, వననాభి
arson: దహనం, గృహ దహనం
art education: కళాశిక్షణ
art gallery: gallery is a long room. కళామండపం / మందిరం
art museum: కళావస్తు ప్రదర్శన శాల
art of war: యుద్ధకళ/నైపుణ్యం
art treasure: కళన నిధి
art: కళ, craft. వృత్తి, పని, science. శాస్త్రం
art words: words used in a technical sense. పారిభాషిక పదాలు
artefact: కళాఖండం
articlesofconstitution: రాజ్యాంగ నిబంధనలు
article: పరిచ్ఛేదం, వస్తువు, వ్యాసం, article of association.సంఘ నిబంధనవస్తువులు,article of comfort: సుఖదాయక సామగ్రి,article of faith: మతసూత్రాలు, of impeachment the formal statement of the charges against a public officer. మహా అభియోగాంశాలు
article of merchandise: వాణిజ్యపు సరుకులు,article of partnership: భాగస్వామ్య నిభంధనలు,article of the navy: నౌకాబల నియమావళి, article of war: యుద్ధశాఖా నిబంధనావళి
articles ofassociation: సంఘ నిబంధనలు
articles ofpartnership: భాగస్వామ్య నిబంధనలు
articles of the peace: శాంతి పూజీషరతులు
articulate to join, to unite by means of a joint: సంధించు, ఉచ్చరించు
artifice: crafty device: పన్నాగం
artificer: కల్పించువాడు, కల్పనకర్త, artisaచేతి
పనివాడు, artist. కళాకారుడు, చిత్రకారుడు,~
argument: కృతక వాదం ~ coin: కృత్రిమ నాణెం~created bylaw: శాసనకల్పితం,కృత్రిమ,
సహజం కాని,~ force: కల్పిత శక్తి/బలం ~ manure: కృత్రిమ ఎరువు,~ person: కల్పిత వ్యక్తి, కంపెనీ లేక సంస్థవంటి,~legal person.శాసనిక వ్యక్తి,~
presumption: శాసనసమ్మతభావన~ ventilation:
గాలి రాక పోకల కృత్రిమ ఏర్పాటు,~artificial:

కృత్రిమమైన, కృతకమైన,~ technically: సాంకేతికంగా
artillery: శతఘ్ని, శతఘ్ని సమూహం, శతఘ్నిదళం
artisan: కళాకారుడు, చిత్రకారుడు,చేతి పనివాడు
artist: కళాకారుడు, చిత్రకారుడు
artistic skill: కళానైపుణ్యం
artistic work: కళాకృతి
arts and sciences: కళలు, శాస్త్రాలు
arts college: కళావిషయాల కళాశాల
artstudio: studio: చిత్రశాల
as: గా, వలె
as a matter of fact: నిజానికి, వాస్తవానికి, యదార్థంగా
as a prefix: అనంతర,యుద్ధానంతర
as a result of: తత్ఫలితంగా
seal: ముద్ర వేయు
signature: సంతకం
tennis tournament: టెన్నీస్,ఆటపోటీ
as a whole: మొత్తం మీద, మొత్తంగా
as against: వ్యతిరేకంగా
as alleged: ఆరోపించినట్లుగా
as an opinion: అభిప్రాయంగా ప్రకటించు
as and when: ఆరీతిగా, అప్పుడు, అట్లు, ఆ వెంటనే, whenever. ఎప్పుడైనను
as before: వెనుకటివలె
as defined: నిర్వచించినట్లు
as early as possible: వీలైనంత త్వరగా
as effectively as it may: వీలున్నంత సమర్ధవంతంగా
as far as practicable: ఆచరణ యోగ్యమైనంత వరకు
as follows: దిగువ విధంగా.
as he thinks fit: వానికి ఉచితమని తోచినట్లు
as hereinafter provided: ఇటు తరువాత ఏర్పాటు చేయబడినట్లు
as if: అన్నట్లు,అయినట్లు

as in force for the time being: తత్కాలం అమలులో వున్నట్లు
as it ought to be: యధోచితంగా, ఉండవలసిన రీతిగా.
as it stands: ఇప్పుడు వున్నట్లు
as may be necessary: అవసరమైన విధంగా.
as nearly as possible: వీలైనంత దగ్గరగా
as of a room: కొలత
as of right: హక్కుగా
as paper: తెల్ల కాగితం, అచ్చు కాని కాగితం
as per: ప్రకారంగా, as per circular. ప్రకటన పత్ర ప్రకారం, సర్క్యులరు ప్రకారం,as per cash book. నగదు చిటా ప్రకారం
as per contra: విరుద్ధంగా
as soon as: వెంటనే
as soon as may be: వీలైనంత త్వరగా
as soon as possible: సాధ్యమైనంత వెంటనే
as the case may be: సందర్భానుసారంగా
as the circumstances appear to him to require: పరిస్థితులను బట్టి అతనికి అవసరమని తోచినట్లు.
as to: విషయమై
as usual: యథాప్రకారం, మామూలుగా
as a witness: సాక్షిగా ఉండుటకు
ascend: ఎక్కు, ఆరోహించు
ascendancy: dominance. ఆధిపత్యము, upper hand. పై చేయి
ascendants: అధిరోహకులు
ascending: ఎక్కుచున్న, వర్ధమాన
ascending line: పూర్వజ పరంపర
ascent: line of ascent. పూర్వజ పరంపర
ascertain: కనుగొను, నిజం తెలుసుకొను.
ascertained: కనుగొన్న
ascertainment: నిర్ధారణ
ascribe: assigఅప్పగించు, attribute. ఆపాదించు

ash pan: బూడిద పెనం/ పళ్లెం
ash tray: బూదిగిన్నె/ చిప్ప
ashamed: embarrassed. ఇబ్బంది కలిగించు, feeling shame. సిగ్గుపడు, uncomfortable. ఇబ్బంది కరమైన
ashes: చితాభస్మము, అవశేషాలు
ashless: భస్మరహితం/బూడిదరాని/లేని
aside: to set. రద్దుచేయు, ప్రక్కన వుంచు, వేరుగా,
ప్రక్కన
ask: request. అడుగు, కోరు, విజ్ఞప్తి చేయు, invite. ఆహ్వానించు, expect. ఆశించు
ask for as of right: హక్కుగా కోరు
askance: suspiciously. అనుమానాస్పదంగా.
doubtfully
asleep: sleeping. నిద్రలోనున్న
aslope: వాలుగా గల
asocial: అసామాజిక, సామాజిక సంబంధాలను ఇష్టపడని
aspect: అవస్థ, దశ, విషం
benevolent intention: హితచింత
benign: kind, gracious, not severe. దయ, కరుణ; కాఠిన్యంలేని
benignant: gracious, kind. దయ, కరుణ.

benignity: graciousness; kindness of superiours. దయగలవాడు, కరుణ చూపువాడు, దయగలది, కారుణ్యం

benthamism: greatest happiness of the greatest number. బెంతెము/ గరిష్టజన గరిష్ట ప్రయోజన/ భూరిసుఖ వాదం

bepraise: to praise greatly. అధిక శ్లాఘనం చేయు, ఎక్కువగా పొగడు

bequeath: వీలునామా ద్వారా యిచ్చుట / ఆస్తియిచ్చు, to leave by will. తన ఆస్తిని ఇతరులకు వీలునామా ద్వారా వ్రాసి ఇచ్చు.

bequeathed: వీలునామాద్వారా ప్రత్యేకింపబడిన / ఇవ్వబడిన

bequeather: one who bequeaths. వీలునామా వ్రాసి ఇచ్చినవాడు.

bequest: అవశిష్ట వారసత్వం, వీలునామాద్వారావదలినఆస్తి, ప్రరిక్థం, వీలునామా ద్వారా యిచ్చిన ఆస్తి, act of bequea thing. ప్రరిక్థ దానం, వీలునామా ద్వారా దానం, legacy for property left at death. రిక్థం, మరణ సమయమున విడచిన ఆస్తి, conditional bequest. షరతులతో కూడిన ప్రరిక్థం, contingent bequest. ఘటనాధీన ప్రరిక్థం ఆగంతుక ప్రరిక్థం

berate:. to scold. తిట్టు

bereave:. to deprive of something prized. పోగొట్టుకొను.

bereavement: deprivation, especially loss by death. ఒకదానిని ఒకరినుండి లాగుకొనిపోవుట, పోగొట్టుకొనుట, భర్తను పోగొట్టుకున్న భార్య, భార్యను పోగొట్టుకున్న భర్త

beri beri: బెరిబెరి వ్యాధి, ఉబ్బు వ్యాధి

beriz: బేరీజు, మొత్తం

berm: bank of a canal opposite the tow: path. ప్రతితటం, అవతలి ఒడ్డు

berth: appointment, situation etc. ఉద్యోగం, పదవి, స్థితి, a place in a ship to sleep iబెర్తు, రైలులోగాని, పడవలో గాని నిద్రించు స్థానం, sea room

సముద్రావకాశం, రెండు ఓడల మధ్య ఎడము, place

where a ship lies when at anchor. లంగరు

స్థానం, an allotted place, an appointment. శయన స్థానం, ఉద్యోగం, లంగరు స్థానం

bertillion system: identification of persons

by a physical description based upon anthropometric measurements. బెర్టిలియను

పద్ధతి, అవయవాల కొలతలపై ఆధారపడిన వివరమును

బట్టి వ్యక్తుల గురింపు పద్ధతి, నేరస్థులను కొలతల

ద్వారా కనిపెట్టు పద్ధతి

bertillonage: Fr. The identification of
criminals by their physical characteristics. భౌతిక లక్షణాలనుబట్టి నేరస్థులను గుర్తుపట్టుట.
beseech:. to entreat; to ask earnestly.
మనస్ఫూర్తిగా కోరు
beseem:. to be worthy of. అర్హత కలిగియుండు
beseeming: becoming; fit; worthy of.
సరితూగు, అర్హతకల, అన్నివిధాల సరిపోయిన
beside:. prep. at the side of; in comparison
with. సమీపమున, ప్రక్కనే
besides: moreover. ఇంకా, prep. in
addition to. ఇదికాకుండా, అదనముగా
besot:. to stupefy with drink. మత్తుపదార్ధములు సేవించి ఆలోచనా శక్తిని కోల్పోవు, మత్తుపదార్ధములు సేవించుట వలన అసందర్భపు ప్రేలాపన చేయు
best: సర్వోత్కృష్ణ, సర్వోత్తమ, good in the
highest degree. అన్నింటికంటే మంచిది
best belief: సంపూర్ణ విశ్వాసం
best evidence: primary evidence. ప్రధాన సాక్ష్యం,
ముఖ్య సాక్ష్యం
best evidence rule: ప్రధాన సాక్ష్య నియమం
best judgment assessment: మంచి నిర్ణయపు
మదింపు
bestead: &i. to help. సహాయం చేయు
bestial: పాశవిక, brutal; brutish. క్రూరమైన,
క్రూరత్వముతో, పశుతుల్యమైన
bestiality: పశుత్వం, connection between a human being and a brute of the opposite sex. పశుమైధునం
bestow: అర్పించు, to confer; to impart; to show away. అధికారమిచ్చు, నిండు మనస్సుతో నిచ్చు; శిక్షణనిచ్చు.
bestower: అర్పించువాడు
bet: పందెం వేయు, to wager. డబ్బు పణముగా పెట్టు

bethink:. to call or recall to mind. జ్ఞప్తిచేసుకొను, జ్ఞాపకం చేసుకొను

betise: Fr. a foolish remark or action.బుద్ధితక్కువ వ్యాఖ్య, అవివేకపు చర్య.

betray: నమ్మక ద్రోహం చేయు,రహస్యం బయలుపరచు,. to be unfaithful to. అవిశ్వాసముగానుండు

betray deceive: విశ్వాసఘాతం చేయు, నమ్మకద్రోహం చేయు

betrayal: విశ్వాసఘాతం, నమ్మక ద్రోహం

betroth: ప్రధానం చేయు, నిశ్చితార్థం చేయు, పెండ్లి నిశ్చయం చేయు,. to contract with a view to marriage. వివాహం చేసుకొను ఉద్దేశంతో ఒప్పందం కుదుర్చుకొను.

Betrothal: marriage. వివాహం

betrothment: ప్రధానం, నిశ్చితార్థం, పెండ్లి నిశ్చయం

better: good in a higher degree. చాలా మంచిదియైన

bettering house: reformatory. సంస్కరణ గృహం

betterment: సంస్కరణం, improvement. అభివృద్ధి

betting: జూదం పందెం, పందెం వేయుట, పందెం ఒడ్డుట, జూదం, gaming. జూదమాడుట, wagering. పందెం వేయుట, playing. ఆట ఆడుట

betting transaction: పందెపు వ్యవహారం

between the parties: పక్షాల / కక్షిదారుల మధ్య, మధ్య, రెండు వస్తువుల మధ్య, ఇరువురు వ్యక్తుల మధ్య

betwixt: prep. betweeమధ్య.

beverage: పానీయం, పేయం, ఆహారపానీయం, a drink. త్రాగునీరు

bevy: company of ladies; a flock of birds. స్త్రీలచే నడుపబడు వ్యాపార సంస్థ; పక్షుల గుంపు.

bewall: v. i. to lament. దుఃఖం ప్రకటించు.

beware: v. i. to guard against; to be suspicious

of. జాగ్రత్తగానుండు, అనుమానంతో నుండు.

bewilder:. to puzzle, to confuse. ఆశ్చర్యపడు, గందరగోళమగు

bewitch:. to subject to the influence of witchcraft; to charm. మోహమును కలుగజేయు; మంత్రముగ్ధం చేయు.

beyond: అవతల, ఆవల, a period. గడువు దాటిన

తరువాత, అతీతమైన

beyond all reasonable doubt: సమంజస

సందేహానికి అతీతమైన, సహేతుకమైన, సందేహానికి
అతీతంగా
beyond the maximum period: గరిష్ట కాలావధి
తరువాత
beyond the seas: సముద్రాతీత, సముద్రాల కావల
bias: మొగ్గు, ఆసక్తి, పక్షపాతం, partiality.
పక్షపాతం, prejudice. దురభిప్రాయం,
పూర్వాభిప్రాయం, పక్షపాతం.
bias judicial: న్యాయాధిపతి చూపు, పక్షపాతం,
న్యాయాధిపతికి స్వార్ధముండుట
biased: మొగ్గుచూపిన, పక్షపాతం వహించిన
bibliographer: one who writes books.
గ్రంథకర్త, గ్రంథ రచయిత,one skilled in
bibliography. గ్రంథ సూచీ రచనలో నిపుణుడు
bibliography: గ్రంథ సూచీ నిర్మాణశాస్త్రం,
description of books. గ్రంథ వివరణ, list of writings. గ్రంథపట్టిక
bibulous: addicted to drinking. త్రాగుటకు బానిసైన
bi: cameral: ద్విసభీయ, రెండు సభలు గల, ద్విమందిర
bicker: to quarrel. జగడమాడు, కలహించు,
పోట్లాడు
bickerer: one who bickers. జగడమాడువాడు
bicycle: సైకిలు
bid: వేలం పాడు, వేలంపాట,ఆజ్ఞాపించు,
ఉత్తరువు చేయు, ప్రయత్నం చేయు, hand bill.
ప్రయత్నం చేయు, law. ఆరోపణ పత్రం
bidder: పాట దారుడు
biennial: ద్వైవార్షిక, వర్షద్వయక, ఏడాదికి రెండుసార్లు, రెండేండ్ల కొకసారి
big: great; pregnant; full. గొప్ప, గర్భముతోనుండు, నిండుగ
bigamy: a double marriage. ద్వివివాహిత్వం, భర్తగాని భార్య బ్రతికియుండగా మరల
వివాహమాడుట

bigenous: inherited from both parents. తల్లిదండ్రులిరువురి నుండి వారసత్వముగా సంక్రమించిన.

Bigot: a person blindly attached to any opinion or creed. కొన్ని విశ్వాసములను/ భావనలను గుడ్డిగా అనుసరించువాడు.

bigotry: మతోన్మాదం, intolerance. అసహనం, అర్థంలేని పట్టుదల; సహించలేనితనం

big: wig: a person of importance. ప్రాముఖ్యతగల వ్యక్తి

bilateralagreements: ఉబయపక్ష ఒడంబడికలు

bilateral and unilateralcontracts: ఉభయపక్ష, ఏకపక్షఒప్పందాలు

bilateral contract: ఉభయపక్ష ఒప్పందం

bilateral trade agreements: ఉభయ పక్ష వ్యాపార ఒప్పందాలు

bile: పిత్తం

bilge: the floor of a ship's bottom; worthless nonsense. ఓడ అడుగుభాగం; పనికిరాని అర్థంలేని మాటలు, పనికిరాని అర్థంలేని చేష్టలు

biliary fever: పిత్తజ్వరం

bilingual: ద్విభాషాసంబంధ, expressed in two languages, viz. this dictionary. రెండు భాషలలో చదువగల, రెండు భాషలలో ముద్రించిన ఉదా: ఈ నిఘంటువు.

bill: వినిమయ పత్రం, బిల్లు, proposed law. చిత్తు చట్టం, బిల్లు, of exchange. వినిమయ పత్రం, హుండీ, of payment. చెల్లింపు పత్రం, చెల్లింపు పత్రం, చెల్లింపు బిల్లు, handbill. కరపత్రం, law. ఆరోపణపత్రం, abstract. సంక్షిప్త బిల్లు, detailed. సవిస్తర బిల్లు, draft. చిత్తు బిల్లు, financial. ఆర్థిక బిల్లు, money. ద్రవ్యపు బిల్లు,

pending. పెండిగు బిల్లు, అపరిష్కృత బిల్లు, విచారణలోనున్న బిల్లు, accept a bill. వినిమయ పత్రాన్ని/ బిల్లును స్వీకరించు, accommodation

bill. సిఫారసీ బిల్లు/ వినిమయ పత్రం,

appropriation bill. వినియోగాధికార చిత్తు

చట్టం, అప్రాప్రియేషను బిల్లు, clean bill. not accompanied by documents of title.

వట్టిబిల్లు, హక్కు మూలపత్రాలు జతపరచని బిల్లు, dishonour a bill. బిల్లును నిరాకరించు, బిల్లును అనాదరించు, duplicate of a bill. బిల్లు జత ప్రతి, foreign bill. విదేశీబిల్లు, honour a bill.

బిల్లును ఆదరించు/ స్వీకరించు, inland bill.

దేశీబిల్లు, lost bill. నష్టమైన బిల్లు, పోయిన బిల్లు, negotiate a bill. బిల్లు బదిలీచేయు, rebate on
a bill. బిల్లుపై రిబేటు, బిల్లుపై తగ్గింపు, renew
a bill. బిల్లు పునర్నవీకరణ చేయు, బిల్లు తిరుగరాయు,
tenure of a bill =term of a bill. బిల్లు గడువు, trade bill. వర్తక /వ్యాపారపు బిల్లు, usance of
a bill. బిల్లు చెల్లింపు కాలం
billboard: on which advertisements may be posted. ప్రకటన పత్రాలు అంటించు బోర్డు, ప్రకటన
బోర్డు
bill book: in which traders keep a record of
their billsof exchange, etc. బిల్లు పుస్తకం,
వినిమయ పత్రాల పుస్తకం,బిల్లు జారీ పుస్తకం
billbroker: వినిమయపత్రాల దళారి, బిల్లు బ్రోకరు,
bill broker buying. వినిమయ పత్రాల/ హుండీల
కొనుగోలు, bill collector. వసూలు చేయువాడు,
bill contingent. కంటింజెంటు బిల్లు, అవసర
ఖర్చుల బిల్లు, ఆగంతుక బిల్లు, bill form. బిల్లు ఫారం,
bill in equity. వాది విజ్ఞాపన పత్రం, ఇంగ్లీషు
న్యాయ వ్యవహారంలో, bill medical. డాక్టరు బిల్లు,
మందు బిల్లు
bill of attainder: a bill or statute attainting
a person.విచారణ లేకుండ శిక్ష విధించు చట్టం
bill of costs: ఖర్చుల బిల్లు, సొలిసిటర్లు యిచ్చునది,
bill of credit. పరపతి బిల్లు, bill of debt.
రుణపత్రం, bill of discovery. విషయప్రకటీకరణ పత్రం, bill of entry. ప్రవేశపత్రం, bill of exceptions. ఆక్షేపణ పత్రం, ప్రతినిషేధ పత్రం, bill of exchange. వినిమయపత్రం, bill of health. ఆరోగ్యపత్రం, నిరోగ పత్రం, bill of indemnity. నష్టపూర్తి బిల్లు, దండవిమోచన బిల్లు, శిక్షను, నష్టాన్ని తప్పించు బిల్లు, bill of indictment. నేరారోపణ పత్రం, bill of lading. సరకు ఎక్కింపు రసీదు, లేడింగు బిల్లు, bill of lading act. సరకు ఎక్కింపు బిల్లుల చట్టం, bill of

parcels: invoice. పార్సిలు బిల్లు, ఇన్వాయసు, సరకు పట్టి, బీజకు, bill of sale. అస్వాధీన విక్రయ పత్రం, charter: party. చార్టరు పార్టీ, ఓడ యిజారా ఖరారు

bill of exchange: వినిమయ పత్రం

bill of lading: నౌక వర్తకములో సరుకు భర్తీ బిల్లు.

billof lading: లేడింగు బిల్లు, వహన పత్రం

bill of particulars: writing setting forth particulars of a matter stated in a more general form in a pleading. విశేష వివరణ పత్రం, దావాల విషయంలో

bill of rights: an act of parliament. హక్కుల చట్టం

bill payable: చెల్లింపదగిన బిల్లు

bill receivable: వసూలు కాదగినబిల్లు

bill, pay: వేతనాలబిల్లు

billet: to direct by a ticket, or note where to lodge. బస చీటీ యిచ్చు, a ticket. టికట్టు, ప్రవేశ చీటీ

billet( ): a written orderor ticket, an official requisition upon a person for the lodging of a soldier. సైనికవాస ఆజ్ఞాపత్రం, a note in writing; a soldier's lodging; a small fuel log. వ్రాత పూర్వకముగా ఉన్న నోటు; సైనికుని తాత్కాలిక నివాసం, వంటచెఱకు

billinguist: ద్విభాషి, దుబాసి

billion: million millions. ఒక మిలియన్ అనగా పదిలక్షలు, బిలియన్ అనగా ఒక లక్ష కోట్లు

bills: బిల్లులు

bills in a set: బిల్లుల ప్రతుల సెట్టు

bills payable after date: నిర్ణీత తేదీ తరువాత చెల్లింపు బిల్లులు

bills payable at sight: దాఖలుచేయగానే
చెల్లింపదగిన బిల్లులు, దర్శన బిల్లులు, దర్శన హుండీ

bills payable book: చెల్లింపు బిల్లుల పుస్తకం

bills receivable: రావలసిన బిల్లుల పుస్తకం

bills receivable book: వసూలుబిల్లుల పుస్తకం

bills, of which payment issuspended: చెల్లింపు తాత్కాలికంగా నిలుపుచేయబడిన బిల్లులు

bimetallic: ద్విలోహ ప్రమాణ సంబంధ

bimetallism: ద్విలోహ ప్రమాణ పద్ధతి/సిద్ధాంతం

bind: కట్టు, బంధించు, కాగితములను పేర్చి కుట్టు.

bind over(law): పూచీకత్తు, ముచ్చిలకా తీసుకొను,
బద్ధునిచేయు
binding: అవశ్యపాలనీయం, కట్టుట
bingo: a popular gambling game. జూదం
bio-preparations: జీవరసాయన సిద్ధవస్తువులు
biochemic, biochemical: జీవరసాయన/రసాయనిక
biochemistry: జీవరసాయన శాస్త్రం
biography: life history. జీవిత చరిత్ర
biological warfare: రోగాణు యుద్ధం
biopsy: an examination of tissue taken
from a living body. రోగ నిర్ధారణ చేయుటకు
సజీవ శరీరము నుండి స్వల్ప భాగమును తీసి
పరీక్షించు పరీక్షా విధానం
bioscope: సినిమా, తెరపై చిత్రపటాన్ని ప్రదర్శించు యంత్రం
biplane: an airplane. రెండుజతల రెక్కల విమానం,
బైప్లేను విమానం
bird: పక్షి
birth: the process of being born.జన్మ, పుట్టుక
birthcontrol: సంతాన నిరోధం
birthright: జన్మహక్కు
birthright: జన్మహక్కు
birth, domicile/residence:జన్మ, స్థిరనివాస/ నివాస
birthday: జన్మదినం
birth: hour: జన్మముహూర్తం, జనన కాలం, birth
land. జన్మభూమి, birthmark. congenital mark.
జన్మ చిహ్నం, పుట్టుమచ్చ, birth place. జన్మస్థానం
birth rate: the proportion of births of
children to the number of inhabitants.
జననముల దామాషాగా, పుట్టుక రేటు
bis: repeat; over agaiమరల మరల చెప్పు.

bishop: క్రైస్తవమత గురువు
bit of: కొంచెం
bitch: ఆడకుక్క, ఆడ నక్క, ఆడ, తోడేలు, శీలంలేని స్త్రీ.
bite: a wound made by biting; a mouthful. కరచుట, కరచుట వలన కలిగిన గాయం, to cut /crush with the teeth. పండ్లతో కరచు, పండ్లతో గాయం చేయు
bitter: కటువైన, తీవ్రమైన
bitterness: కటుత్వం, తీవ్రత
bitters: liquor in which bitter herbs are steeped. చేదు మద్యం
bivouac: a night's encampment without shelter. ఆరుబయట రాత్రి విడిది (సైనిక సం.)
biweekly: once in two weeks పక్ష, twice a week. ద్వైవార
blab: to let out secrets. రహస్యములు బయటకు చెప్పు.
black: నలుపు, నల్లని
black acre: fictitious name applied to pieces of land. నల్లఎకరా, బ్లాక్ ఎకరా, పూర్వ న్యాయశాస్త్ర గ్రంథాలలో భూ ఖండాల కివ్వబడిన కల్పితనామం,white acre. వైట్ ఎకరా, తెల్ల ఎకరా, black and white. లిఖిత పూర్వకం, రాతలో
black and white: లిఖిత పూర్వకం, రాతలో
black ball: to exclude/reject by vote. ఓటు ద్వారా తిరస్కరించు/బహిష్కరించు
black beer: నల్ల బీరు
black deed: దుష్కృత్యం
black leg: a man who makes his living by betting and playing cards. జూదంవృత్తిగా గలవాడు, ద్యూతజీవి, in labour disputes, a workman who accepts employment during a strike. సమ్మె కాలంలో పనికి వెళ్లువాడు
black mark: నల్లగుర్తు
black art: magic. మాయాజాలం
black book: a record of offences and punish ments. నేరములు/ శిక్షలను నమోదు చేయుట
blackener: a slanderer. అపనిందలు వేయువాడు, తిట్టువాడు దూషించువాడు
black guard: a fellow of low character.

నీచ స్వభావం కలవాడు

blacklist: వ్యవహారనిషిద్ధుల పట్టీ, అనుమానాస్పదుల

పట్టీ, నల్ల జాబితా, నల్లజాబితాలో చేర్చు, a list of defaulters, etc. సంఘ విద్రోహక వ్యక్తుల జాబితా;

డబ్బు చెల్లించవలసి ఉండి కూడా చెల్లించని వారి జాబితా

blackmail:extortion by threat. బెదరించి తీసుకొను, స్వప్రయోజనం కోసం అవతలి వ్యక్తిని బెదిరించుట.

black market: బ్లాకుమార్కెట్టు, చీకటి బజారు

blame: దూషణం, నింద, దూషించు, నిందించు

blameful: faulty; meriting blame.

ద్వేషముతో కూడిన

blameworthy: culpable. మోసపూరితమైన

blanc seign: వట్టిసంతకపు కాగితం

blank: ఖాళీ,శూన్య, వట్టి, part of an instrument

not written upoపత్రాలలోని ఖాళీస్థలం, blank acceptance. సొమ్ము నిర్దేశించని బిల్లు స్వీకృతి,

blank bill. ఖాళీ బిల్లు, blank cheque. ఖాళీ చెక్కు, అంకెవెయ్యని చెక్కు, blank credit. సర్దుబాటు పరపతి పత్రం, blank form. ఖాళీ ఫారం

blank transfer: ఖాళీ బదిలీ, ప్రాప్తిదారు పేరులేని

బదిలీ, executed without the name of the transferee. ప్రాప్తిదారు పేరులేని బదిలీ

blanke(i)ndorsement = generalendorsement:

ఖాళీ బరాతం, సాధారణ బరాతం, ప్రాప్తిదారుని

పేరులేని పీటీ సంతకం

blanket: గొంగడి, కంబళి

blarney: deceitful talk. మోసపూరితముగా మాట్లాడుట, to humbug with talk. మోసపూరితముగా మాట్లాడు.

Blaspheme: to speak impiously of క్రూరముగా

మాట్లాడు.

blasphemy: దైవనింద, మతనింద

blast: a gust of wind, the sound of blowing a

wind: instrument; a blight; violent

explosion.ఆకస్మాత్తుగా గట్టిగా నీయుగాలి;
మందుగుండు సామానుతో పేల్చుట
blast furnace: a smelting furnance. ఇనుము
వంటి లోహమును కరగించు కొలిమి.
blasting: rending by means of explosives. పేల్చి పగులగొట్టుట, బరమా పెట్టుట
blaze: a flame, a bursting out. అత్యధిక ప్రకాశం, to proclaim. తెలియజేయు
blazoner: one who blazons; a herald; a scandal monger. పొగుడువాడు; ప్రభుత్వ ప్రకటనలను బజారులో అందరు వినునట్లు చేయు వ్యక్తి; వేరే వ్యక్తి కీర్తి ప్రతిష్ఠలకు భంగం కలిగించు అపవాదులను వ్యాప్తి చేయు వ్యక్తి.
bleach: act or process of bleaching. రంగుపోగొట్ట
bleached: రంగుతీసిన
bleaching: act or process of whitening, or
making whiter or lighter in colour. తెల్లపరచుట
blemish: a defect. లోపం; to impair or sully. బలహీనపరచు, అగౌరవపరచు, కీర్తికి భంగం కలిగించు
blemishes: కళంకాలు, దోషాలు
blend: mixture. మిశ్రమం
blended fund: a mixed fund. మిశ్రిత నిధి
blending: సంమిశ్రణం
blether: to talk nonsense. అవివేకముగా మాట్లాడు, అర్థం లేకుండా మాట్లాడువాడు
bletherskate: a blethering person. అవివేకముగా / అర్థం లేకుండా మాట్లాడువాడు
blight: to frustrate. శాంతిహీన వాతావరణం కలుగజేయు; నిరుత్సాహపరచు
blighter: a scoundrel or other offensive
person. విచక్షణా జ్ఞానంలేని వ్యక్తి; చట్ట విరుద్ధమైన
వ్యక్తి
blighting: destroying. నాశనం చేయు
blimp: person of entrenched reactionary
ideas. స్థిరమైన తీవ్రభావాలుకల వ్యక్తి
blind: without sight; closed at one end. కనిపించని; రక్షణలేని; జాగ్రత్తలేని
blindly: without sight or under

standing; recklessly. చూపులేని; అర్థం
చేసుకోలేని; నిర్లక్ష్యముగా
blind side: a weakness of character which allows one to be taken advantage of. తన బలహీనత
వలన తననుండి ఇతరులు ప్రయోజనం పొందుట
bliss: supreme happiness. అత్యధిక సంతోషం, పరమానందం.
blithering: consummate. సంపూర్ణమైన; శోభనముతో వివాహనిధి పూర్తి అయిన
blithe some: full of gaiety; cheerful. అత్యుత్సాహముగల; చాలా ఎక్కువ సంతోషముగల
blitz: to attack fiercely. భయంకరముగా దాడి చేయు
blitzed: severely damaged. తీవ్రంగా దెబ్బతిన్న
bloc: a political or similar group. రాజకీయ
గుంపు, అటువంటి విభాగం
block:a combination of groups. బ్లాకు, వర్గసమూహం, కూటం, పట్టణములో వీధులు కల ఒక విభాగం
block development: బ్లాకు అభివృద్ధి
block development officer: సమితి అభివృద్ధి అధికారి
block grant: బ్లాకు గ్రాంటు, మొద్దు గ్రాంటు
block survey: బ్లాకు సర్వే, బ్లాకు కొలత
blockade: దిగ్బంధం, చుట్టూ సైన్యముతోకాని యుద్ధ
నౌకలతో కాని దిగ్బంధనం చేయుట
blockade telegram: బ్లాకేడు టెలిగ్రాం
blocked capital: చిక్కుబడిన మూలధనం
blockish: stupid. తెలివితక్కువ
blood(law): రక్తం, రక్తసంబంధ, half: blood. సవతి సంబంధమైన, సపత్ని సంబంధమైన, అర్ధరక్త సంబంధ
మైన, whole: blood. పూర్ణరక్త సంబంధం గల
blood bank: రక్తనిధి
blood bath: a massacre. మారణ హోమం,హత్యాకాండ
blood feud: కులవైరం, జ్ఞాతివైరం, రక్తవైరం
blood flow: blood stream: రక్త ప్రవాహం

blood money: money given for causing the
death of another. రక్తపు డబ్బు, రక్తపు కూడు, హత్యచేయుట ద్వారా డబ్బు సంపాదించుట
blood relationship: రక్త సంబంధం
blood stained:stained with blood. రక్తముతో తడిసిన
blood sucker: any animla that sucks blood; an extortioner. రక్తం పీల్చుజంతువు: జలగ; పరుల
డబ్బును బలవంతముగా తీసుకొను వ్యక్తి
blood circulation: రక్త ప్రసరణ
blood guiltiness: guilt or crime of shedding blood. నరికిన నేరం, రక్తాపరాధం, హత్యాపరాధం, హత్యానేరం, రక్తం చిందించి చేసిన నేరం
blood guiltless: రక్తాపరాధ రహిత, హత్యాపరాధ రహిత
bloodless revolution: wholesale change of government without shedding blood. రక్తం చిందకుండా మొత్తం ప్రభుత్వం మారిపోవుట.
blood money: compensation for bringing about the death ofanother. హత్యాపరిహార ధనం, హత్యామూల్యం
blood relation: రక్తబంధువు
Bloodshed slaughter. నరహంతకుడు
blood sucker: రక్తం పీల్చువాడు
blood thirsty: desirous to shed blood. రక్తం కళ్లచూడాలని కోరిక కల, రక్తదాహం కల
blood transfusion: the transfer of one person's blood to another. ఒక వ్యక్తి రక్తమును ఇంకొక వ్యక్తికి మార్పిడి చేయుట
bloody: tained with blood. రక్తాంకితం, నెత్తురు మరకలు గల, marked by cruelty. నృశంస, రక్తపూరిత, pertaining to blood; bloodstained. రక్తమునకు సంబంధించిన, రక్తముతో తడిసిన
bloom: a blossom; fullness of linfe and vigour; a glow or flush. వికసించుట, పూర్ణ సౌందర్యమును పొందుట; వర్ధిల్లుట
blossom: the flowers of plants. చెట్ల పూలు
blot: a spot or staiమచ్చ, మరక
blot on title: a defect in title. హక్కులో లోపం
blotout: పీల్చివేయు, తుడిచివేయు

blotter: అద్దు కాగితం
blotto: fuddled with drink. విపరీతముగా త్రాగిన స్థితిలోనున్న
blow: ప్రహారం, దెబ్బ, a stroke with the hand or a weapoచేతితో కాని ఆయుధంతోకాని దెబ్బగొట్టుట
bludgeon: లాటీ, దుడ్డుకఱ్ఱ,. to strike with a
bludgeoదుడ్డుకర్రతో మోదు
blue: నీలి
bluebook: ప్రభుత్వం వారి నీలి అట్టపుస్తకం, a British Government official report. బ్రిటిష్ ప్రభుత్వ
అధికార నివేదిక
blue chip: a fairly safe investment. చక్కటి
సురక్షితమైన పెట్టుబడి
blue pencil: to censor. సినిమాలను నిశితముగా
పరిశీలించి చట్ట వ్యతిరేక దృశ్యములను తొలగించు
blue beard: the husband of many wives. ఎక్కువమంది భార్యలుకల భర్త
blue: prints=cyanotype: నక్షాపటం, నకలు,
ఛాయా ముద్రణం, a working plan.ప్రణాళిక, ఒక పనిని చేయుటకు సిద్ధం చేసుకున్న పథకం
bluff: to deceive with bluff. మాయమాటలు చెప్పి
మోసం చేయు
blunder: పెద్ద తప్పు, ప్రస్థలితం, bull. భాషాస్ఖాలిత్యం,
అసంబద్ధం, error. పొరపాటు, mistake. తప్పు, a
stupid mistake. పెద్ద తప్పు, హీనమైన తప్పు, to
make a gross mistake; to stumble. హీనమైన
తప్పుచేయు, గ్రుడ్డిగా ముందుకు పోవు, పెద్ద తప్పు చేయు
blunderbuss: orruptford. donderbus lit.
thunder box, guపాత నమోనా తుపాకీ, బారు
తుపాకీ, astupid, blundering person. మూర్ఖుడు
blunderhead: a stupid fellow. బుద్ధిలేనివాడు,
అవివేకి, బుద్ధిహీనుడు

blunt: నిర్మొగమాటం, మొరటు, మొద్దుబారిన, పదునులేని, మందపాటి అంచుకాని మొనకాని కలిగియున్న.
కటువైన; ఉన్నది ఉన్నట్లు చెప్పగల
blur: a confused appearance. గందరగోళం,
అస్పష్టత, to render indistinct. అస్పష్టముగా
చేయు, తికమక పరచు, మలినపరచు
blutt: బూకరింపు, బుకాయింపు
board: receive food as a lodger. బోర్డు, మండలి,
పలక, బోర్డు, భోజనవసతి
board: మండలి board: సంఘం
board a ship: నావ ఎక్కు
board of agriculture: వ్యవసాయ బోర్డు / మండలి,
board of censors. సెన్సారుబోర్డు, దోషవివేచక మండలి,
board of commissioners: కమీషనర్ల బోర్డు, board of
control. కంట్రోలుబోర్డు, నియంత్రణ మండలి, board
of directors. డైరెక్టర్ల బోర్డు, board of education.
విద్యామండలి, board of examiners. పరీక్షక మండలి,
board of film censors. చలనచిత్ర దోషవివేచక మండలి,
board of guardians. సంరక్షక మండలి, board of health. ఆరోగ్యమండలి, board of revenue. రెవిన్యూ
బోర్డు, భూమ్యాదాయ బోర్డు, రాజస్వమండలి, board of studies. పాఠ్యగ్రంథ నిర్ణాయక మండలి, board of superintendence. అధీక్షణ మండలి, board of supervision.పర్యవేకణ మండలి, board of director. సంచాలకమండలి
board of trade: an administrative department
of the british govt. ట్రేడ్ బోర్డు, వ్యాపార శాఖ బ్రిటిషు
ప్రభుత్వపు, a body of men organised for the
advancement and protection of business
interests. వర్తక మండలి
board standing orders: సంఘ స్థాయీ ఉత్తర్వులు
boardwages: భోజన భృతి

boarder: భోజనం చేయువాడు, డబ్బుయిచ్చి, ఓడలో ప్రయాణం చేయువాడు, guest. అతిధి
boarding: డబ్బు యిచ్చి భోజనం చేయుట, బోర్డింగు, నౌకారోహణ, boarding and lodging. భోజనం మరియు వసతి, boarding clerk. నౌకా లేఖకుడు, ఓడగుమాస్తా, boarding house. భోజనగృహం, భోజనావాసం, భోజన వసతి గృహం, విద్యార్ధి వసతి గృహం, boarding officer. నౌకల తనిఖీ అధికారి, boarding school. నివాసం మరియు భోజన వసతులు గల పాఠశాల
boast: ప్రగల్భాలు చెప్పు, a statement expressing vanity or pride. స్వాతిశయం / గర్వముతో కూడిన ప్రసంగం.
boaster: one who boasts. తన గురించి తాను మిక్కిలి గర్వముతో పొగుడుకొనువాడు
boasting: the habit of being boastful. తనని తాను మిక్కిలి గర్వముతో పొగుడుకొనుట
boat: నావ
boatsman = boatswaiపడవ నడుపువాడు
boat swain: నావమీద చిన్న ఉద్యోగి
boatwright: a boat: builder. పడవలు
నిర్మించువాడు, నౌకానిర్మాత
bobby: a policeman. పోలీసు, రక్షక భటుడు
bodily: శారీరక
bodilyheirs: ఔరస సంతానం
bodilyinjury: శారీరక గాయం
body: శరీరం, as in the expression body of the
people are opposed to the measure.
సమూహం, అధికాంశం, నికాయం
body and soul: a person working with ful concentration.తన పనిలో పూర్తిగా అంటే
శరీరముతోను మనస్సుతోను లీనమైనవాడు; ఏకాగ్రతతో పనిచేయుట
body corporate:కార్పొరేషను,సంఘం, body governing. పాలకమండలి, body building. శరీర వర్ధకం
bodyguard life: guard. అంగరక్షకుడు
body of a deed: దస్తావేజు విషయం, దస్తావేజు ప్రధాన
భాగం, body of an instrument. పత్రవిషయం, దస్తావేజు ముఖ్యభాగం, body of censors. సెన్సారు మండలి, దోషవివేచక మండలి, body of laws. శాసన
సమూహం, body of a letter. లేఖా విషయం,

body of voters. వోటర్ల సమూహం
body politic: సమష్టి పౌరవ్యవస్థ, సమగ్ర దేశ వ్యవస్థ,
state. రాజ్యం, జాతి, an organized society.
సంఘటిత సమాజం
body temperature: శరీరఉష్ణం, టెంపరేచరు
body, ina: ఏక మొత్తం, ఏకముఖం
boffin: a scientist. శాస్త్రజ్ఞుడు
boggle: to hesitate. సందేహించు
boggler: an inconsistent person. సామరస్యంలేని
వ్యక్తి, పొంతనలేకుండా ప్రవర్తించువాడు, అసంబంధమైన ప్రవర్తనకలవాడు
bogus: బూటకం, నకిలీ, as a bogus govt. బూటక
ప్రభుత్వం వలె, spurious, counterfeit. మోసపు, బూటకపు, పచ్చి అబద్ధము గల; దగా చేసిన
bogus share holder: బూటక వాటాదారు
bogy: a wicked spirit. నీతిబాహ్యమైన ఆత్మ; క్రూరమైన ఉద్దేశం
bohemian: an artist or literary man who leads a free life, despising conventionalities generally. బొహిమియను, విశృంఖల, స్వేచ్ఛాచారియైన కళాజీవి, a person who despises conventionalities. సంప్రదాయములను ద్వేషించువాడు
boil: tobubble by the action of heat; to be violently agitated. మరుగబెట్టు, కోపముతో కుతకుతలాడు; అతిశక్తివంతముగా ఆందోళన చేయు; హింసాపూరితముగా ఆందోళన చేయు
boiledoil: సలసల కాగిన నూనె
boiler: a vessel in which water is boiled or steam is generated. నీరు మరుగబెట్టు, పాత్ర / ఆవిరి పుట్టించుటకు నీరు / ఇతర పదార్థములను భారీ ఎత్తున మరుగబెట్టుటకు వాడు అతి పెద్ద పాత్ర
boiler: బాయిలరు, కాగు
boilerinsurance: బాయిలరు భీమా
boisterous: కోలాహలం చేయు, తుములం, violent; stormy; turbulent. అతిశక్తివంతముగ, తూఫానుతోకూడిన, తీవ్రమైన, హింసాపూరితమైన.
bold: daring; executed with courage; impudent; conspicuous. ధైర్యంకల; ధైర్యసాహసాలతో పనిచేయు; మోటు, గౌరవంలేని; స్పష్టమైన; నిర్దుష్టమైన.
bolt: బోల్టు, గడియ, as in a fire: arm. బోల్టు, తుపాకీలోవలె

bolt away: పారిపోవు

boltfromtheblue: పిడుగుపాటు, ఆకస్మిక ఘటన

boman: the police or a military post. రక్షకభట / సైనిక విభాగం చిన్న కేంద్రం

bomb: బాంబు, బాంబులుప్రయోగించు, బాంబులు వేయు

bombard: a short wide: mouthed cannoమారణాయుదం, ఫిరంగివంటి మారణాయుధం

bombardment: గుండ్ల వర్షం

bombast: శబ్ద ఆడంబరం

bomber: బాంబరు, బాంబులు వేయు, విమానం

bombing: బాంబులు వేయుట

bomb proof: బాంబురక్షక

bomb shell: a spherical bomb; a complete
surprise. గుండ్రని బాంబు; ఆశ్చర్యం కలిగించు వార్త

bonafide: సద్భావంతో, సదుద్దేశంతో, నిజమైన, mala
fide. దురుద్దేశం గల

bonafideoccupation: of lands. సదుద్దేశంతో భూమి ఆక్రమణ, హక్కు గలదని నమ్మి చేసిన ఆక్రమణ

bonafidetraveler:వాస్తవిక ప్రయాణీకుడు, యాత్రికుడుగా నమ్మదగినవాడు

bonafides: సదుద్దేశం, సద్భావం, నిష్కాపట్యం

bona gestura: Lat good behaviour. మంచి ప్రవర్తన

bonavacancia: స్వామి హీనత్వం, హక్కుదారుడు లేని
ఆస్తి, బేవారసు ఆస్తి

bonafide dispute: నిజమైన తగాదా, bonafide
holder. సదుద్దేశపు కబ్జాదారు, bonafide mistake. దురుద్దేశరహితమైన తప్పు, bonafide payment.
సద్భావపు చెల్లింపు, తిరిగి రాబట్టుకొను ఉద్దేశం కాని, bonafide purchaser. సదుద్దేశంతో కొన్నవాడు

bonanza: a rich mine; an unexpected prize.
ఖనిజ సంపత్తి; ఎదురుచూడని గొప్ప బహుమతి.

bond: పత్రం,బాండు, దస్తావేజు, indemnity bond. నష్టపరిహార పత్రం, instalment bond. వాయిదా

పత్రం, కిస్తు పత్రం, simplebond. సాధారణదస్తావేజు, warbond. యుద్ధకాలపు అప్పు పత్రం
bond creditor: దస్తావేజు రు ణదాత, దస్తావేజు పత్రం
ద్వారా అప్పు యిచ్చినవాడు
bond debtor: దస్తావేజు బాకీదారు, దస్తావేజు పత్రం
ద్వారా అప్పు తీసుకున్నవాడు
bond holder: one who holds a bond/ binding: deed. ఒప్పంద పత్రం కలిగినవాడు
bondnote: బాండునోట, గిడ్డంగి నుండి సరకు విడుదల అనుజ్ఞాపత్రం
bond of obligation: పూచీపత్రం, పూచీ బాండు, సొమ్ము చెల్లించుటకు
bond service: slavery, service without hire.
దాస్యం, బానిస తనం, వెట్టి
Bond slave: బానిస
Bond tenant: పారంపర్య కౌలుదారు
bondage: slavery. దాస్యం, బానిసత్వం
bondage: దాస్యం, కారావాసం, బంధనం, బానిసత్వం
bonded: బంధనయుత, పన్ను చెల్లించవలసిన, mortgaged. తనఖాలో/కుదువలో గల, secured by bonds. దస్తావేజు ద్వారా రక్షితం
bonded debt:బాండు పూర్వక రుణం, దస్తావేజు పూర్వక రుణం
bonded goods: పన్ను చెల్లించవలసిన సరుకు
bonded labour: forced labour. వెట్టి చాకిరి చేయువాడు, కట్టు బానిస
bonded property: తాకట్టు ఆస్తి, తనఖా ఆస్తి
bondedwarehouse: సుంకాల బాధ్యత వహించిన గిడ్డంగి
bondmaid: a female slave. బానిస స్త్రీ, ఆడ బానిస
bondman: మగ బానిస, బానిస పురుషుడు, గులాం
bondsman: a surety. పూచీదారు
bondwoman, bondswoman: బానిస స్త్రీ,
bone: ఎముక, అస్థి, బొమిక
bone of contention: వివాద విషయం
bonfire: పెద్దమంట, భోగిమంట
bonitarian: equitable. ధర్మసమ్మతమైన
bonne: good. మంచి

bonumvacans: property without an owner. స్వామిహీన ఆస్తి, యజమాని లేని ఆస్తి, బేవారసు ఆస్తి

bonus: something given in addition.బోనసు, అధిలాభాంశం, dividend. లాభాంశం, an extra payment made out of profits. కార్మికులకు మామూలుగా ఇచ్చే వేతనం కాకుండా, సంస్థ లాభాలలో నుండి కొంత సొమ్ము అదనముగా ఇచ్చుట.

bonusreversionary: వాపసు రాదగిన బోనసు, అధిలాభాంశం

booby: a stupid fellow. అవివేకి, బుద్ధిహీనుడు

booby prize: a prize for lowest score. అందరికంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి ఇచ్చు బహుమతి

booby trap: a form of practical joke; a

harmless looking explosive. ఒకరకమైన హాస్యం; ప్రేలుడు పదార్థములాగ కనబడిననూ అపాయకరం కానిది.

boodle: money; profit. డబ్బు, లాభం

book: పుస్తకం,accountbook. లెక్కల పుస్తకం, bills payablebook. చెల్లింపు బిల్లుల పుస్తకం, bills receivablebook. వసూలుబిల్లుల పుస్తకం, bought

book. క్రీతవస్తు పుస్తకం, కొన్ని వస్తువుల పుస్తకం, cash book. నగదు పుస్తకం, defaultbook. చెల్లింపు కాని

పద్దుల పుస్తకం, financialbook. విత్తపుస్తకం,

invoice book. సరుకు పట్టీ పుస్తకం, ఇన్వాయిసు

పుస్తకం, బీజకు పుస్తకం, main book. ముఖ్య పుస్తకం, petty cash book. చిల్లర నగదు పుస్తకం,

registration of book. పుస్తకాల రెజిస్ట్రీ, returns inward book. అమ్మిన సరుకుల రాక పుస్తకం,

returns outward book. అమ్మిన సరుకుల పోక

పుస్తకం, sales book. అమ్మకపు పుస్తకం, విక్రయ

పుస్తకం, service book. సర్వీసు పుస్తకం,

statistical book. అంకెల పుస్తకం, గణాంక పుస్తకం, statutory book. శాసన ప్రోక్త పుస్తకం, suspence account book. అనామతుఖాతా పుస్తకం, సస్పెన్సు

ఖాతా పుస్తకం, warehouse book. గిడ్డంగి పుస్తకం,

waste book. క్షేప్యవస్తు /పాడైన వస్తువుల పుస్తకం,

రద్దు సరుకుల ఖాతా

book adjustment: ఖాతా సర్దుబాటు

book balance: a balance shown in the account books. ఖాతా పుస్తకములో చూపిన నిలువ
book debit: ఖాతా కెక్కిన ఖర్చు
book debt: ఖాతా దాఖలా అప్పు
book examination clause: ఖాతా పరీక్షా ఖండం
bookkeeping: లెక్కలు రాయుట
book maker: పుస్తక కారుడు, compiler of books.
సంకలన కర్త, one who makes a book of bets;
makes a book to record bets in a book.
పందెపు లెక్కలు రాయువాడు
book making: పందెపు లెక్కలు రాయుట, betting.
పందెం, జూదం
book of account: లెక్కల / ఖాతా పుస్తకం
book of original entry: చిఠ్ఠా, అసలు పద్దుల పుస్తకం
book of rates: declares theduties of customs.
చార్జీల / రేట్లపుస్తకం
book post: the system of conveying book,
etc. by post at a cheaper rate. వస్తువులను,
పుస్తకాలను తక్కువ ధరలో పోస్టు ద్వారా పంపు పద్ధతి.
bookpost: బుక్ పోస్టు
bookrack: పుస్తకాల అర, బుక్కు రాకు
bookvalue: ఖాతాలో మూల్యం, పట్టీ మూల్యం, అసలు ఖరీదు
book worm: a worm or mite that eats books; an overstudious person. చెదపురుగు, పుస్తకాలు తిను కీటకం; ఎల్లప్పుడు చదువుటలో నిమగ్నమైన వ్యక్తి.
bookwright: గ్రంథ రచయిత
book account:detailed book record of transactions not evidenced by an instrument. పత్రసాక్ష్యంలేని లెక్కల పుస్తకం
bookie: a professional betting man.జూదవృత్తిలో ఉన్నవాడు
booking: ఖాతాలో ఎక్కించుట, నమోదు చేయుట, టికెట్టు కొనుట, బుకింగు
booking note: బుకింగునోటు, రవాణా చీటీ, బీజకు
booking restrictions: in railways. రవాణాల, ప్రయాణాల పరిమితులు

bookish: చదువులో నిమగ్నమైన, ప్రాపంచిక జ్ఞానం కంటే
పుస్తక జ్ఞానం ఎక్కువకలవాడు
bookkeeper: లెక్కల పుస్తకాలు రాయువాడు
bookseller: పుస్తక విక్రేత, పుస్తకాలు అమ్ముువాడు
bookstall: పుస్తక విక్రయశాల, పుస్తక దుకాణం
boom: వ్యాపార విజృంభణం, raising position of share prices in stock exchange. స్టాక్ ఎక్చేంజ్ లో షేర్ల ధరలు బాగా పెరుగు స్థితి.
boom period: వ్యాపార విజృంభణ కాలం
boome rang: an Australian missile which returns to the thrower if it misses its mark. ఆస్ట్రేలియా దేశపు ఒక రకపు ఆయుధం. దేనిని ఉద్దేశించి ఈ ఆయుధాన్ని ఒక వ్యక్తి ప్రయోగిస్తాడో ఆ లక్ష్యాన్ని చేరుకోలేనప్పుడు ఆ ఆయుధం తిరిగి ఆ వ్యక్తి దగ్గరకే చేరుతుంది.
boon: a favour; an advantage. లాభం, వరం, ప్రయోజనం.
boor an ill:mannered person. చెడు పద్ధతులు కల వ్యక్తి.
boorish: awkward in manners. అసహ్యకరమైన
పద్ధతులు గల
boost: a push. ముందుకు త్రోయుట
booth:a covered stall/temporary structure. పాక
boothpolling: వోటింగు పాక, పోలింగు బూతు
boothage: పాక సుంకం
bootlegge: a smuggler. చట్టానికి వ్యతిరేకముగా
వస్తువలను ఎగుమతి దిగుమతి చేయువాడు.
bootless: unprofitable; unavailing. లాభదాయకం
కాని, ఉపయోగకరం కాని
booty: దోపిడి సొమ్ము
booty of war: యుద్ధదోపిడి సొమ్ము, సైనిక ఆయుధాలు, సామానులు, గోడౌన్లు శత్రుపక్షాలు స్వాధీనం చేసుకొను.
border: line which separates one country
from another. సరిహద్దు, ఎల్ల, frontier. సీమాంతం
పొలిమేర, అంచు
borderrelations: సరిహద్దు సంబంధాలు

border land: సరిహద్దు భూమి
bore: బోరింగ్ వేయడం వలన కలిగిన రంధ్రం.
గొట్టం ఖాళీ స్థలం; వ్యక్తికి విసుగు కలిగించువాడు.
borehole latrine: గుంత పాయఖానా
boredom: the state of being borded. విసుగెత్తి
పోయిన స్థితి, అలసట
boring: రంధ్రం చేయుట, గొట్టాలు దింపుట,
born: పుట్టిన,. p. p. bear; to bring forth. పుట్టు
born alive: సజీవంగా పుట్టిన
born to be: పుట్టబోవు
born'e(Fr.): narrow: minded. సంకుచిత
మనస్తత్వం కలవాడు, విశాల దృక్పథం లేనివాడు
borne:. p. p. bear; to carry. కలిగియుండు
borneonthebooks:పుస్తకస్థ, పుస్తక గత,పుస్తకములోవున్న
borough: a corporate towకార్పొరేషన్
స్థాయి పట్టణం
borough: బరో: పురం/ఇంగ్లండు,city. నగరం,
towపట్టణం
borough council: బరో కౌన్సిలు,
~court. బరోన్యాయస్థానం, ~master. బరో మాస్టరు, ~towబరోపట్టణం, ~village. బరో గ్రామం
borrow: అప్పుచేయు,. to obtain on loan.
అప్పు తీసుకొను
borrowed money: అప్పుచేసిన ధనం
borrower: అప్పుచేయువాడు, రుణగ్రహీత, one who borrows. అప్పు తీసుకొనినవాడు
borrowing: అప్పుచేయుట
borrowing powers: అప్పుచేయు శక్తి, అప్పచేయు అధికారం
borstal institution: బాలనేరస్థుల సంస్థ
borstal system: a method of reclaiming young
criminals. కౌమార దశలోని నేరస్థులను కౌమార
నేరస్థుల పాఠశాలలో చేర్పించి వారికి విద్య బుద్ధులు

మరియు ఏదైనా వృత్తియందు శిక్షణ ఇస్తూ క్రమశిక్షణ,
మంచి పౌరునికి కావలసిన లక్షణాలు నేర్పు పద్ధతి
bosh: nonsense. తెలివితక్కువతనం
bosom: dear. ప్రియమైన
boss: అధికారి
bossy: dictatorially. నియంతృత్వముగా
botanist: వృక్ష శాస్త్రజ్ఞుడు
Botany: వృకశాస్త్రం
botch: he is no mechanic, heis a botch': a
slanderous statement, imputing want of skill
or knowledge. దద్దమ్మ
bote: compensatioనష్టపరిహారం
both: the pair; the one and the other. ఇద్దరు, జంట,
ఒకటే కాక రెండవది కూడా.
bother:a trouble. ఇబ్బంది, కష్టం;to annoy. కోపం తెప్పించు
botheration: annoyance. కోపం
bothersome: annoying,troublesome. కోపకారక,
ఇబ్బందికరమైన
bottle: సీసా నింపు
bottle/ bottled ale: సీసా సారాయి
bottleneck: ఇరకాటం, ఇక్కట్టు
bottom: అడుగుభాగం, ship. ఓడ, the lowest part
of anything; the seat; the base. ఏదైనా వస్తువు
అడుగు భాగం, ఆసనం, ఆధారం
bottom layer: అడుగు పొర
bottomry: నౌకాధార రు ణవిధానం
bottomry bond: నౌకాధార రు ణపత్రం
bottomry contract: నౌకాధార రు ణ కంట్రాక్టు
boudoir: Fr. a small, private room belonging
to a lady. అంతఃపురం

bought: క్రితం, కొనబడిన
boughtbook: క్రీతవస్తు పుస్తకం, కొన్ని వస్తువుల పుస్తకం
boughtledger: విక్రీతవస్తు ఖాతా, లెడ్జరు, ఆవర్జా
boughtnote: కొన్న వస్తువుల పత్రం
boulevard: విశాల పథం bounce: a heavy blow; boasting. గట్టి దెబ్బ; తనకుతాను పొగుడుకొనుట, to
make a sudden leap; to boast. అకస్మాత్తుగా దుముకు, ప్రగల్భాలు పలుకు. bounced cheque: తగినంత డబ్బు
ఖాతాలో లేనందువలన బాం' క్ చేత తిప్పి పంపబడిన చెక్కు;
అట్టి చెక్కును ఇచ్చినవారు శిక్షార్హులు. bound: సీమ హద్దు, constrained by the obligations of a bond. బద్ధ, చుటబడిన, పరివృత, bound. సీమ, border. సరిహద్దు,
పొలిమేర, అంచు, boundary. ఎల్ల, సరిహద్దు confine.
పొలిమేర, frontier. సీమాంతరం
bound by law: న్యాయబద్ధ, శాసన బద్ధ
boundfor / bound to: పోవు, కు
boundary: ఎల్ల, సరిహద్దు, dividing line between two things. ఎల్ల, సరిహద్దు రేఖ, boundary
dispute. ఎల్లల తగాదా, boundaryguard. ఎల్లల రక్షకుడు, boundarymark. సరిహద్దు గుర్తు
bounded: సీమాబద్ధ, obligatory. వత్తిడిచేయబడిన, చట్టరీత్యాబద్ధమై ఉండు
bounder: one, or that which, bounds; a
pretentious vulgar fellow. బద్ధుడై యుండువాడు; మోసపూరితుడు; అసహ్యకరమైనవాడు
bounteous: generous. దయగల
bounty: ప్రోత్సాహద్రవ్యం, ఔదార్యం, additional benefit. అధిలాభం, అదనపులాభం, generosity; a favour; a premium. ఉదాత్తత; ధాతృత్వం; దయ; అనుగ్రహం; బహుమతి
bouquet: a bunch of flowers, an agreeable aroma. పుష్పగుచ్ఛం, ఇష్టమయిన తీయని వాసన
bourgeois: fr. a citizen; a man of middle rank. పౌరుడు; మధ్యతరగతివాడు
bourgeoisie: pl. fr. the middle class. మధ్యతరగతి ప్రజలు
bourne: a limit. హద్దు

bourse: fr. An exchange where the merchants meet to transact business. వ్యాపారస్థుల సంఘం, వ్యాపార కూడలి

bout: a set: to; a contest; a debauch. పోటీ ఏర్పాటు, అవినీతి; వ్యభిచారం

boutique: fr. a shop. దుకాణం

bow staff: విల్లుబద్ద

bowstring: నారి, అల్లెత్రాడు

box: పెట్టె

box and cox: two persons who are never at home at the same time. ఒకే సమయములో ఒక ఇంట్లో ఇరువురు వ్యక్తులు ఎప్పుడూ కలసి ఉండకపోవుట

boy scouts: బాలభటులు, cubs. శిశుభటులు

boycott: బహిష్కారం, బహిష్కరించు, ostracism. సంఘములో నలుగురిలో కలవక విడిగానుండుట.

boyhood: బాల్యం

boyish: కుర్ర తనపు, బాల్య

brabble: a noisy quarrel. పెద్ద అరుపులతో ఘర్షణ పడుట, to wrangle noisily. పెద్ద అరపులతో ఘర్షణపడు

braces: కట్టుత్రాళ్లు

bracket: బ్రాకెటు, double bracket. జంటబ్రాకెటు, round brackets = parentheses. గుండ్రు బ్రాకెట్లు, single bracket. ఒంటి బ్రాకెటు, square brackets=crotchets. చదరపు బ్రాకెట్లు

bracketed: బ్రాకెటు చేయబడిన, ఒకచో కూర్చబడిన

brag: డంబాలు పలుకు, డంబం

braggadocio: empty boasting. ప్రగల్భాలు పలుకుట

braggart: డంబాచారి, బడాయికోరు

Braille: a system of reading for the blind
using raised litters. గ్రుడ్డివారు చదువుటకు తయారు
చేసిన ప్రత్యేక అక్షరాలు, ఈ అక్షరాలు ఉబ్బెత్తుగా ఉంటాయి. దీనిని 'బ్రెయిలీ లిపి' అంటారు.

brain: మస్తిష్కం, మేధస్సు, మెదడు, బుద్ధి

brainchild: an original idea. మొదటి ఆలోచన, సరి
కొత్త భావం, సరి కొ త్త ఆలోచన

brain wash: a systematic mental pressure.

వత్తిడి తెచ్చి మానసికముగా మార్పు తెచ్చుట
brain wave: a sudden inspiration. అకస్మాత్తుగా
కలిగిన భావావేశం
brainily: cleverly. తెలివిగా
brainless: without understanding; silly. బుద్ధిలేని, వివేక శూన్యమైన, ఆటకాయితనముగా.
brainstorm: a violent mental upset. మానసికముగా తీవ్రంగా దెబ్బతినుట
brainy: intellectual. ఆలోచనాశక్తి కలవాడు, గ్రహణ
శక్తి కలవాడు, మేధాసంపత్తికలవాడు
brake: బ్రేకు, బ్రేకు పెట్టె
branch: కొమ్మ, శాఖ
branch account: శాఖలెక్క
branch office: శాఖా కార్యాలయం
branch officer: శాఖాపదాధికారి
brand: గురు, చిహ్నం, ముద్ర, to burn a mark
upon with a hot iroముద్ర వేయు, వాతపెట్టు, గుర్తుపెట్టు
brand name: a trade: mark. వ్యాపార గుర్తు, ఒక
వస్తువు ఒక గుర్తుతో బహు ప్రచారం మరియు ఆదరణ పొందుట
brand new: absolutely new. సరి కొ త్తదియైన
branding: గుర్తు పెట్టు, ముద్ర వేయు, తప్త ముద్ర వేయు
brandish: ఝుళిపించు
brandy: బ్రాందీ
brangle: to wrangle. ఉద్రేకమైన వివాదంలో పాలుపంచుకొను
brangler: a squabbler. అల్పమైన విషయాలకు ఉద్రేకపడి ఘర్షణకు దిగువాడు
brass farthing: a worthless thing. పనికిరాని వస్తువు, పనికిరాని విషయం
brassage mintage: for making coins. టంకశుల్కం
brave: courageous. ధైర్యసాహసములు గల, ధైర్యసాహసములు
bravery: వీరత్వం, courage. ధైర్యం, valour. శౌర్యం
bravo:. interj. well done. చక్కగా చేసాడు; a hired assassin. కిరాయి హంతకుడు
brawl: a clamorous or tumultuous quarrel in a public place. జగడం, కలహం, to
quarrel noisily. పెద్ద అరపులతో తగాదా పెట్టుకొను

brawling: జగడం చేయు, కలహించు, quarrelsome. పోట్లాట పెట్టుకొను
brawn: muscular strength. కండ బలం.
Brawny: having large, strong muscles. బలమైన, పెద్ద కండలు కల
breach: భంగం
breach: భంగం, in the walls of a building. గండి, సందు, బీట, break. పగులు, chasm. అగాధం, gap. సందు, అంతరం
breach of arrest: అరెస్టు నియమ భంగం, సైనిక సం. , ~bond. పూచీకత్తు భంగం, ~contract. కంట్రాక్టు భంగం, కరారు భంగం, ~covenant. ఒప్పంద భంగం, ~duty. విధి భంగం, కర్తవ్య భంగం, ~faith. నమ్మక భంగం, ~guarantee. గ్యారంటీ భంగం, ~law. శాసనభంగం, ~privileges. ప్రత్యేక హక్కుల భంగం, ~promise. వాగ్దాన భంగం, ~peace. శాంతిభంగం,
breach of peace, apprehension of: శాంతిభంగ భీతి
breach of trust: నమ్మక ద్రోహం, విశ్వాస భంగం
bread winner: సంపాదించువాడు, one whose labour supports a family. ఎవరి కష్టం మీద ఆ కుటుంబం ఆధారపడియున్నదో ఆ వ్యక్తి, కుటుంబ భారం మోయువాడు.
breadth: వెడల్పు, extent from side to side; width. మరియొక ప్రక్కకుగల కొలత, వెడల్పు; విశాల దృక్పథం
break: భంగం, విచ్ఛేదం, తెంపు, పగులగొట్టు, విరుగ
గొట్టు, భంగం చేయు, to tame, train to obedience, as to break a horse. మచ్చికచేయు, to violate a law. చట్టాన్ని అతిక్రమించు, to make bankrupt. చితికిపోవునట్లు చేయు, దివాలాతీయించు, to disband. విఘటనచేయు,రద్దుచేయు
break: పగులు
break down: an overthrow; a failure; a lively, noisy, native dance. ఓడించుట, వైఫల్యం, ఆహ్లాద కరమైన, శబ్దముతో కూడికొనియున్న ఒక రకపు నాట్యం
break fast: the first meal of the day. ఉదయం
చేయు భోజనం
break in service: ఉద్యోగ కాలంలో అంతరాయం,
ఉద్యోగ కాలములో తెంపు, ~ into: to enter by
force, esp. burglariously. బలవంతంగా చొరబడు, ~ loose, to: get free by force or violence.

పట్టు విదిలించుకొను, కట్లు తెంచుకొను, ~neck fever: dengue. కీళ్లజ్వరం, ~neck speed. ప్రమాదకరమైన
వేగం, ప్రాణాపాయ వేగం, ~one's word, to. వాగ్దాన భంగం చేయు, మాటతప్పు, ~ open, to. బ్రద్దలు కొట్టు
break up, to: as a meeting. విచ్ఛిన్నం చేయు,
decay, collapse. క్షీణించుట, కుప్పకూలిపోవుట
breaking point: limit of endurance. సహన
పరిమితి, తెగే దళ
breaking, house: కన్నం వేయు, గృహ ఛేదనం
breed: జాతి (పశు / వృక్ష సం.)
breeder: పెంచువాడు, పుట్టించునది పోతు
breeding: పుట్టించుట, పెంచుట
breeding bull: ఆబోతు
breeding farm:పశువుల పెంపకపు క్షేత్రం, పశువృద్ధి క్షేత్రం
breeze: పిల్లగాడ్పు, వాగ్యుద్ధం, నోటి జగడం
brethren: సోదరులు
breve: a writ. రిట్, ఉత్తరువు, ఆజ్ఞ
brevity: shortness; conciseness; fewness of
words. తక్కువ మాటలలో ఎక్కువ విషయాలు చెప్పుట, సంగ్రహం, సంక్షిప్తం
brew: mixture formed by brewing. సారాయివండుట, to concoct, to hatch. లోలోపల జరుపు, కల్పించు, సారాయివండు
brewage: వంట సారాయి
brewer: సారాయి వండువాడు, సారాయి బట్టీ, brewers collectively. సారాయి వండువాళ్లు, beer: trade. వ్యాపారం
brewers collectively: సారాయి వండువాళ్లు
brewery: సారాయిబట్టి
brew house: సారాయిచేయు యిల్లు, బట్టీ
brewing: సారా వండుట
brewster: brewer. సారా వండువాడు, woman who brews. సారావంట కత్తె

bribe: లంచమిచ్చు, a gift bestowed to corrupt the conduct. లంచం, extortioబలవంతంగా తీసుకొనుట

briber: one who bribes. లంచం ఇచ్చువాడు, లంచం తీసుకొనువాడు

bribery: the act of giving or receiving a bribe. లంచగొండితనం

brick: ఇటుక

bridal: pertaining a wedding or a bride.
వివాహమునకు సంబంధించిన / పెళ్లికూతురుకు సంబంధించిన, marriage. వివాహం

bride: వధువు, పెండ్లికూతురు

bridetobe: a woman about to be married. వివాహం చేసుకోబోయే స్త్రీ

bridegroom: వరుడు, పెండ్లికుమారుడు

bridesmaid: a girl or woman who attends the bride at a wedding. తోడిపెళ్లికూతురు

bridesman: a man who attends the bridegroom at a wedding. తోడిపెళ్లికొడుకు

bridewell: a prisoఖైదీ

bridge: వంతెన, సేతువు

bridge of boats: నౌకాసేతువు

bridle:. to restraiబంధించు, ఆపుచేయు

bridle path: అశ్వమార్గం

brief: సారం, కుదింపు, సంగ్రహం, సంగ్రహసారమిచ్చు, వకాలతు నామా యిచ్చు, కేసు ఆకళింపచేయు

briefless(law): having no brief, without clients. ఫైలులేని

brieflessness: ఫైలులేమి

briefness: conciseness. సంక్షిప్తం

brig: two: mastedvessel. రెండుకొయ్యల ఓడ

brigade: సైనిక ఉపవిభాచం బ్రిగేడు, major: appointed to assist the brigadier. బ్రిగేడు మేజరు (సైనిక సం.)

brigade ( ): బ్రిగేడు, వాహిని (సైనిక సం.), a
number of battalions of troops. సైన్యములోని
కొన్ని బెటాలియన్లు కలిసిన విభాగం

brigade area: బ్రిగేడు క్షేత్రం, (సైనిక సం.)

brigadier: సేనాపతి, వాహినీపతి, బ్రిగేడ్ ను అజమాయిషీ

చేయు అధికారి

brigadiergeneral:బ్రిగేడియరు జనరలు, మహావాహినీపతి

brigand: a lawless fellow who lives by

plunder. దోపిడిదొంగ, దొంగతనం చేయువాడు, ముఖ్యముగా పర్వత ప్రాంతాలలో దొంగతనం చేయువాడు

bright: ప్రకాశమైన, shining; clever; cheerful. ప్రకాశవంతమైన, తెలవిగల, సంతోషముగల,

brightness. ప్రకాశం, తెలివి, సంతోషం

brigue: cabal; a secret contrivance.

రాజకీయములలో కుతంత్రం చేయు ముఠా

brilliance: great brightness; splendor. గొప్ప

ప్రకాశం; మిక్కిలి శ్లాఘనీయమైనది.

Brilliant: sparkling; glittering; shining. మిక్కిలి ప్రకాశవంతమైన, మిక్కిలి మెరియుచున్న, మిక్కిలి

తెలివితేటలు కల

brimstone(chem): గంధకం

brine: ఉప్పునీరు, సముద్రపు నీరు

bring: ప్రవేశపెట్టు, తెచ్చు, to convey from a

distance to a nearer place. తీసుకువచ్చు, దూరం ప్రదేశం నుండి దగ్గరకు తెలివితేటలు కల

bringagainst: విరుద్ధంగా ప్రవేశపెట్టు

bring forward, to: ప్రవేశ పెట్టు

bring indictment: అభియోగం చేయు, అభియోగం

తెచ్చుటకై సమాచారమిచ్చు

bring off, to: to procure to beacquitted. విడుదల చేయించు

bring out. to: to expose, to detect some secret fraud, to bring to light from concealment. గుట్టు, బయట పెట్టు

bring over: అనుకూలపరచుకొను

bring round, to: to persuade. ఒప్పించు

bring suit: దావావేయు

bring to book, to: విచారణకు గురిచేయు

bring to, nautical: to check the course of a ship. ఆపు, నిలుపుచేయు నావను

bring under: వశం చేయుకొను, లోబరచుకొను
bringing a suit and prosecuting a suit: దావా వేయుట, దావా నడిపించుట
bringing into cultivation: క్రిందికి తెచ్చుట
brinkmanship: the diplomatic policy which risks but evades war. దౌత్య పద్ధతి ద్వారా కష్టమైనను యుద్ధాన్ని తప్పించుట
brisance: a shattering explosion.అకస్మాత్తుగా బలంగా ముక్కలు ముక్కలుగా అవుతూ జరిగిన ప్రేలుడు
brisk: చురుకు, lively; nimble; quick. ఉత్సాహపూరితమైన; చురుకైన, త్వరితగతిన
brisk trade: చురుకు వ్యాపారం
british pharmacopoeia: బ్రిటిషు ఔషధ యోగ గ్రంథం
brittle: easily broken, fragile. తేలికగా ముక్కలగు, నాశనమగు, త్వరగా విరుగు
broad gauge: పెద్దలైను
broadcast: బ్రాడ్ కాస్టు, ప్రసారం, ప్రసారం చేయు, బ్రాడ్ కాస్టు చేయు
broadcaster: ప్రసారకుడు, ప్రసార యంత్రం
broadcasting: ప్రసారం
broadcasting station:ఆకాశవాణి నిలయం, ప్రసార కేంద్రం
broadly classified: స్థూలవర్గీకృత
broadminded: of tolerant opinions. విశాల దృక్పథముగల, ఇతరుల అభిప్రాయములకు గౌరవ
మిచ్చెడి స్వభావము గల.
broadsword: వెడల్పు ఖడ్గం brocage: దలాలి
brocage: brokage: దలాలీ కమీషను
brochure: Fr. a pamphlet. ఏదైనా విషయమును/
విషయములను తెలియపరచు పత్రిక
broil: a noisy quarrel. అఱపులతో కూడిన తగాదా
broil: జగడం, కొట్లాట, గలాట
brokage: arrangement made through a
broker. దలాలీ ద్వారా ఏర్పాటు, దలాలీ తనం,
trade of a broker. దలాలు వృత్తి
broken: crushed with grief. పగిలిపోయిన,

విరిగిపోయిన, మనసు గాయపడిన
broken: ఖండిత, పగిలిన, చితికిన
broken beer: remnants or leavings of beer.
బీరు మడ్డి, బీరుశేషం, బీరు మిగులు
broken grains: నూక
brokenhearted: crushed with grief. మనసు
విరిగిన, మనసు గాయపడిన
broker: an agent who buys or sells on
commission.వస్తువులను కమీషన్ పద్ధతిన అమ్ము/
కొను ఏజెంట్; ఇతరుల కొరకు ప్రతిఫలమాశించి పని చేయువాడు.
broker: దలాలీ, factor. ఏజంటు, అడతీదారు,
commission merchant. వ్యాపారస్థుడు, అడతీవర్తకుడు
broker, bill: బిల్లు దలాలీ, హుండీ దలాలీ
broker, pawn: తాకట్టు, కుదువ వ్యాపారస్థుడు
brokerage: a broker's commission.ఇతరుల
కొరకు పనిచేయడం వలన లభించు ప్రతిఫలం
brokerage: దలాలీతనం, దలాలీ కమీషను
brokerly: mean, of a servile disposition.
నీచముగా, నీచమైన
broker's bought note: దలాలీ కొనుగోలు పత్రం/ క్రయపత్రం, ~contract note. దలాలీ
కంట్రాక్టు
పత్రం, ~ note. దలాలీ పత్రం, ~sold note. దలాలీ అమ్మిన పత్రం, దలాలీ విక్రయ పత్రం
brood: offspring. సంతానం
brooding: thinking deeply. చాలా తీవ్రంగా ఆలోచించు;
కష్టములను గురించి చాలాకాలం ఆలోచిస్తూ ఉండు
brook:. to endure. సహనం కలిగియుండు, బలం
కలిగియుండు
brook: సెలయేరు, వాగు
brothel: a place for the commercial exploitation of
sexual desire. వ్యభిచార గృహం

brothel: వ్యభిచార గృహం, brother. సోదరుడు, brothergermafull brother. ఏకమాతాపితృ సంజాతుడు, ఒకే తల్లి తండ్రి గల తోబుట్టువు, brother: in: law. బావ, బావమరది

brother: సోదరుడు

brothergerman: full brother. ఏకమాతాపితృ సంజాతుడు, ఒకే తల్లి తండ్రి గల తోబుట్టువు

brotherhood: an association of men for any purpose. ఒక వృత్తిలోనివారు ఏర్పాటు చేసుకొన్న సంఘం, సోదర భావం; కలసిమెలసి యుండుట

brotherinlaw: బావ, బావమరది

bruise: a contusion.దెబ్బతో కలిగిన గాయం

bruiser: one that bruises; a pugilist. గాయ పరచు వాడు

bruit: a rumour. వదంతి

brunt: the heat or utmost violence of an onset. కోపం / తీవ్రమైన హింసను ప్రారంభించుట

brush: కుంచె

brutal: పాశవిక, క్రూర, savage; cruel. క్రూరమైన; అనాగరికమైన

brutalitarian: one who favours brutality. క్రూరత్వం కోరువాడు

brutality: gross cruelty. క్రూరత్వం, క్రౌర్యం

brute: a beast; a savage in disposition or manners. జంతువు; అనాగరికుడు; క్రూరుడు

brutify:. to make a person a brute. ఒక వ్యక్తిని క్రూరునిగా చేయు

bubble: inflated speculation.బుడగ, మోసపు పట్టా వ్యాపారం, to cheat, to deceive. మోసగించు, cheating. మోసగింపు

bubble company: వంచక వ్యాపారసంస్థ

bubo (med): గడ్డ, బిళ్ల (రోగ సం.)

bucaneer, buccaneer: a pirate. ఓడ దొగ, సముద్రపు దొంగ

buccaneering: piracy. సముద్రపు దోపిడి, గ్రంథచౌర్యం

bucket: బకెట్టు, బొక్కెన

bucket shop: పందెపు దుకాణం, షేర్లను అధికారం
లేకుండా అమ్మువాని కార్యాలయం

budding advocate: a person newly entered in advocate profession; junior advocate. కొత్తగా న్యాయవాద వృత్తిలో ప్రవేశించినవాడు, జూనియర్
అడ్వొకేట్

budget: బడ్జెటు, ఆయవ్యయపట్టిక, deficit budget.
లోటు బడ్జెటు, surplus budget. మిగులు బడ్జెటు

budget allotment: బడ్జెటు కేటాయింపు

budget department: బడ్జెటు శాఖ

budget estimates: బడ్జెటు అంచనాలు

budget provision: బడ్జెటు పద్దుల ఏర్పాటు

budgetary control:బడ్జెటు నియంత్రణ,పద్దు ఖర్చుల అదుపు

budget: grants: బడ్జెటు గ్రాంటులు, సొమ్ము మంజూరుపద్దుల ఏర్పాటు

buffer: hired perjurer who takes pay to swear falsely. డబ్బు తీసుకుని కూటసాక్ష్యం యిచ్చువాడు, క్రీతసాక్షి, anything to deaden the impact between two bodies. రెండు వస్తువుల మధ్య ఉండు ఒక చిన్న వస్తువు

bufferstate: a small nation.బఫరు రాజ్యం, శత్రు మధ్య రాజ్యం, శత్రురాజ్య సంఘర్షణ నివారక మధ్యస్వల్ప రాజ్యం, a small country between two big countries, viz. Bhutaరెండు పెద్ద దేశముల మధ్యనున్న ఒక చిన్న దేశం. ఉదా. భూటాన్

buffer: spring: రైలు పెట్టెల పరస్పర సంఘర్ష ప్రతిబంధకం, బఫరు స్ప్రింగు

buffet: a slap. చెంపకాయ, బూఫే విందు, ఎవరికివారు వడ్డించుకునే విందు

buffetcar: బఫే బండి

buffoon: హాస్యగాడు

bugbear: something that causes worry or annoyance. కోపం / బాధను తెప్పించునది / కలిగించునది ఏదైననూ

bugger: వికృతమైథునం చేయువాడు

buggery: unnatural sexual intercourse. వికృతమైథునం

build: నిర్మించు, కట్టు, erect నిలుపు, construct. నిర్మించు

builder: నిర్మాత, కట్టువాడు, one who builds. నిర్మించువాడు

building: భవనం, ahouse built. కట్టబడిన నివాసగృహం

building association: భవన నిర్మాణ సమితి, building contract. భవన నిర్మాణ కాంట్రాక్టు, building land. నిర్మాణ యోగ్య భూమి, building lease. భవననిర్మాణం కై స్థలపు కౌలు, groundlease. నివేశన స్థలపు కౌలు

building lien: భవనంపై హక్కు, building line. నిర్మాణ రేఖ, building material. భవననిర్మాణ సామగ్రి, building scheme. భవన నిర్మాణ పథకంభవననిర్మాణ, building site. ఇండ్లస్థలం, భవన నిర్మాణ స్థలం, building society. భవననిర్మాణసంఘం

building society: నిర్మాణసంఘం

built up area: the total area in which the construction took place. నిర్మాణం పూర్తిచేసుకొన్న విస్తీర్ణం

bulb: గోలా, బల్బు, గాజు బుడ్డి

bulk: main mass or body. అత్యధికాంశం, భారీ, పరిమాణం, చాలా మొత్తం,the greater part. అధికాంశం, bulk sale by. బిల్మక్తా, గంపగుత్త అమ్మకం, తూచకుండ లెక్కపెట్టకుండ, గుండుగుత్త విక్రయం, bulk cargo. ఓడలో మొత్తపు సరుకు విడిగా వేసిన, bulk head (naut.). ఓడ అడ్డుపలకలు, bulk indent. పెద్ద పరిమాణ సరుకు అభ్యర్థన,భారీయెత్తున సరుకు అభ్యర్థనం చేయు, bulk license. మొత్తం సరుకు, విద్యుత్ వగైరా. . లైసెన్సు, bulk supplies. పెద్దపరిమాణ సరఫరా

bulky: స్థూలం, భారీ

bull: వృషభం, ఎద్దు, కోడె, stock exch. మూల్యాధిక్యకారి, వెల పెంచువాడు, eccl. మతాధికారి శ్రీముఖం, a gross inconsistency. అత్యంత పరస్పర విరోధం, అత్యంత అసంబద్ధం, ludicrous blunder. అపహాస్యకరమైన పెద్ద తప్పు, వ్యాఘాతం

bulldog: మొండి ధైర్యంగల వ్యకి, ఒక జాతికుక్క

bulldoze: భయభ్రాంతి కలిగించు, హింసాత్మకముగా అణచివేయు

bullet: గుండు,తుపాకి, తుపాకి గుండు

bullet proof: able to resist bullets. తుపాకీ గుండ్లను నిరోధించు శక్తిగల

bulletin: లఘువివరణ పత్రిక, పత్రిక, an official report. అధికారిక నివేదిక

bulletin: board: బుల్లెటిను బోర్డు

bull: fight: వృషభ యుద్ధం, కోడె, మనిషికి మధ్య: స్పెయినులో

bullion: వెండిబంగారం, కలధౌతం, uncoined gold/silver. బంగారు / వెండు ముద్ద

bullion market: వెండిబంగారపు బజారు

bullish tendency: మూల్యాధిక్యకరణ ప్రవృత్తి, వెలలు పెంచే ప్రవృత్తి

bulls and bullocks: కోడెలు, ఎద్దులు

bull's eye: dark, police lanterపోలీసులాంతరు, లక్ష్య కేంద్రం

bully: లోకువైనవారి, దుర్బలపీడకుడు, సతాయించువాడు, సతాయించు, భయభ్రాంతి

bulwark: రక్షణపుగోడ, బురుజు

bumbailiff: underbailiff. క్రింది బెయిలిఫు, క్రింది అమీనా, a person employed to collect debt. అప్పు వసూలు చేయువాడు

bumper crop: పుష్కల పంట

bumpkin: an awkward, rustic lout. అసహ్యకరముగా ప్రవర్తించువాడు, సరియైన ప్రవర్తన లేనివాడు

bumptious: offensively self: assertive. తను చేసిన నేరాన్న తనే చెప్పునది

bungalow: బంగళా, travellers'bungalow. ప్రయాణీకుల బంగళా

bungle: చెడగొట్టు, పాడుచేయు, గొప్పపొరపాటు

bungler: చెడగొట్టువాడు, గొప్ప పొరపాటు చేయువాడు

bungling: చెడగొట్టుట

bunk: బంకు, ఇరుకైన పండుకొను స్థలం

bunker coal: తొట్టిబొగ్గు, గనుల స్వంత వాడకానికి ఉపయోగించు బొగ్గు

geographical: భౌగోళిక, ~ situation.భౌగోళిక స్థితి, ~ survey. భౌగోళిక సర్వే, ~ factor. భౌగోళికాంశం
geography: భూగోళ శాస్త్రం
geological: భూగర్భశాస్త్రీయ
geologist: భూగర్భ శాస్త్రజ్ఞుడు
geology: భూగర్భశాస్త్రం
geophysical: భూభౌతికశాస్త్రీయ
geophysics: భూభౌతిక శాస్త్రం
germ: a small mass of living substance. జీవాణువు, pathogenic. రోగాణువు
germane: సన్నిహిత, పోలికలు గలిగిన, సంబంధమైన
germicide: రోగాణు నాశకం
germination: అంకురించు, మొలచుట
gerontocracy: వృద్ధుల పాలన
gestation: గర్భధారణ స్థితి
gestation period: గర్భధారణ కాలం

gesture: అంగవిక్షపం, భావసూచక సంజ్ఞ,allusion. పరోక్ష సూచన,point. నిర్దేశించుట, వేలితో చూపుట,suggestion.సూచన, intimation.తెలియ జేయుట, insinuation.పరోక్ష నింద, innuendo. గర్భిత నింద

get: obtaiపొందు, acquire. ఆర్జించు, find. కనుగొను, catch. చేజిక్కించుకొను, contract. సంక్రమించు, understand. అర్థం చేసుకొను, cause. కారణం అగు,పడు,

get: together: సమావేశం

ghastly: భయంకర, ఘోర

giant: పిశాచం, దయ్యము, మహా, మహాకాయుడు

gibber: వికారంగా / త్వరత్వరగా మాట్లాడు

gift parcels: వహుమతిపొట్లములు

gift to a class: వర్గదానం

gift: దానం, బహుమతి,donation.విరాళం

gift deed: దానపత్రం

gift tax: దానముపై పన్ను

giggle: ముసిముసి నవ్వు

gifts before the nuptial fire: శోభనపూర్వ కానుకలు

gigantic: బ్రహ్మాండమైన

gild: a payment of tax. పన్నుచెల్లింపు

gilding: బంగారుపూత, స్వర్ణ లేపం

gilt edged security: of the highest class. హెచ్చువిలువైన సెక్యూరిటీ పత్రం

gilt edged: హెచ్చువిలువైన

gilt: edged papers: ప్రభుత్వ/ బాంక్/ప్రభుత్వ వ్యాపార పత్రాలు, బంగారు భద్రత/పత్రాలు, చాలా మేలైన పత్రాలు

gimcrack: పనికిరాని, ప్రయోజనం లేని

gimmick: దృష్టిని మరల్చుటకు చేయు పని

gin: జిన్ను/మద్యవి శేషం,a cotton giప్రత్తి మర ప్రత్తిగింజలుతీయు మర

ginned: విత్తులు తీసిన

ginning and pressing: ప్రత్తి గింజలు తీయుట, అదుముట, ~ factory. ప్రత్తిగింజలు తీయుయంత్రం

gipsy, gypsy: దేశదిమ్మరి, దేశ సంచారి
girder: బారు,దూలం, వాసం
girdle: ఒడ్డాణం, మొలపట్టా, మేఖల
girl: బాలిక
girth: చుట్టుకొలత
gist: ముఖ్యాంశం, సారాంశం
give: ఇచ్చుట, grant. మంజూరు చేయు,bestow. ప్రసాదించు, ~ an account. లెక్క చెప్పు, లెక్క ఇచ్చు, ~ a right of entrance. ప్రవేశాధికారం, ~ authority to. అధికారమిచ్చు, ~ to give battle. యుద్ధంచేయు, ~ effect to. ప్రభావం చూపు, ~ entrance. ప్రవేశమిచ్చు,~ information.భోగట్టా ఇచ్చు, సమాచార మిచ్చు, ~ in marriage. కన్యాదానం చేయు, ~ notice. నోటీసు ఇచ్చు, ~ one's hand to. వివాహ వాగ్దానం పెండ్లాడు, చేపట్టు, give up: పరిత్యజించు, విడిచి పెట్టు
giver: ఇచ్చువ్యక్తి
giveup: విడచిపెట్టు, పరిత్యజించు, వదలివేయు
giving false evidence: తప్పు సాక్ష్యం ఇవ్వడం
given false evidence: ఇవ్వబడినఅసత్యసాక్షం
giving a satisfactory account: తృప్తికరమైన సంజాయిషీ ఇచ్చు / చెప్పు
glacier: మంచువాగు
glad: సంతోషకరమైన, ఆనందం కలిగించెడు
gladiator: జెట్టి, మల్లుడు,యోధుడు
gladness: సంతోషం, ఉల్లాసం
glamorous: attractive. ఆకర్షణీయమైన
glance: దృష్టిపాతం
glare:. కళ్లు చెదరునట్లు మెరియు. మెరుపు,ధగధగ
glaring: సుస్పష్ట, ప్రత్యక్ష,barefaced. నిర్లజ్జాకరమైన, సిగ్గువిడిచిన, నిస్సంకోచమైన
glass: గ్లాసు, గాజు, ~ case. గాజు పెట్టె, ~ slab. గాజు పలక, ~ with care. గాజు సామాను జాగ్రత్త /హెచ్చరిక
glassware: గాజు సామాను
gleam: twinkle. మిణుకుమిణుకు మను,. మెరవడం

glimpse: శీఘ్రదర్శనం, క్షణకాల ప్రత్యక్షం,. వె. తటాలున కనిపించు
glaze: మెరుగు పెట్టు, నునుపుచేయు
glazed: మెరుగు పెట్టబడిన, నునుపుచేయబడిన
glide: aeronautics. జారు, జారటం
gliding and soaring: జారుట, ఎగురుట /విమానంలో
global: యావత్ ప్రపంచ సంబంధమైన, భూగోళ
global tender: ప్రపంచ వ్యాప్త టెండర్
gloom: చీకటి, విచారం, మనో వ్యాకులత
glorify: స్తుతించు, ప్రస్తుతించు
glorious revolution: మహత్తర విప్లవం
globule: గోలీ, ఉండ, మాత్ర
glory: మహిమ, తేజస్సు
gloss: an interpretation.టిప్పణి
glossary: శబ్ద టిప్పణి
glossator: a writer of glosses. టిప్పణి కర్త
glottis: కంఠద్వారం, కొండనాలుక
glue: బంక
glut of capital: మితిమీరిన పెట్టుబడి/మూలధనం
glut: oversupply. అతి సరఫరా
go to law: start suit or proceedings in law. కోర్టుకెక్కు
goal: జెయిలు, చెరసాల
gobbing: పనికి రానిది
go between: మధ్యేమార్గం, మధ్యస్థుడు
go by: తప్పించుకోవడం
God: దేవుడు, ఈశ్వరుడు, సృష్టికర్త
god child: ధర్మశిశువు, ~ daughter. ధర్మపుత్రిక, ~: father. ధర్మపిత, ~ mother. ధర్మమాత
god son: ధర్మపుత్రుడు
God: forsaken: వదలివేయబడిన, విడచి పెట్టబడిన
godown: గోదాము, గిడ్డంగి

godsend: వరం, దైవప్రసాదితం, అనుకోకుండా జరిగిన ప్రయోజనం
goer: సందర్శకుడు
goddess: దేవి, దేవత
god: like: దైవతుల్య, దైవమాన,divine. దైవిక, దివ్య,heavenly. స్వర్గసంబంధ,ecclesiastical. మతసంబంధమైన
godly learning: దైవిక విద్య
godown: గోదాం, storehouse. సంగ్రహాగారం, నిలువచోటు, warehouse. గిడ్డంగి
godown keeper: గోదాం కాపరి, ~ returns. గోదాం లెక్కలు
god's advocate: చర్చిఅధివక్త
going concern: చాలా నడుస్తున్న, వ్యాపార సంస్థ, to go into liquidation.దివాలా చీయుట
gold: గోల్డు, బంగారం, సువర్ణం, ~ backing. స్వర్ణాధారం, ~ bonds. గోల్డు బాండ్లు, బంగారు రుణపత్రాలు, ~ bullion standard: bullion uncoined. ముద్ద బంగారు ప్రమాణం, ~ certificate. సువర్ణ ధ్రువపత్రం, ~ coiబంగారు నాణెం, ~ currency. బంగారు చలామణి, ~ currency standard. బంగారు చలామణి ప్రమాణం, ~ exchange standard. బంగారు మారకపు ప్రమాణం, ~ mine. బంగారు గని, ~ money. బంగారు నాణెం, బంగారుడబ్బు, ~ reserve. బంగారు నిలువ, ~ reserve fund. స్వర్ణరక్షణ నిధి, ~ standard. స్వర్ణప్రమాణం
golden: సువర్ణ, బంగారపు
golden jubilee: స్వర్ణోత్సవం, 50 సం. రాల పండుగ
goldsmith: బంగారు పనిచేయు వ్యక్తి, స్వర్ణకారుడు
gonorrhoea: లైంగిక వ్యాధి, సెగ
good: మంచి, హితమైన, హితం, ~ and bad. మంచి చెడ్డలు, ~ and sufficient cause. సరియైన/ చాలిన కారణం, ~ behaviour. సత్ప్రవర్తన, మంచి నడవడి, ~ cause. సంచిత కారణం, sufficient cause. చాలినంత కారణం, ~ character. సచ్ఛీలం మంచి నడవడి, ~ condition.మంచి స్థితి, ~ conductor. మంచి సంవాహకం,~ conscience. శుద్ధాంతఃకరణం, మంచిమనసు, ~ consideration: valuable consideration.యోగ్య ప్రతిఫలం, విలువగల ప్రతిఫలం, ఒప్పందాన్ని విలువ జాలు ప్రతిఫలం, ~ debts. వసూలు కాగల అప్పులు, ~ delivery. సక్రమమైన అప్పగింతహామీయొక్క: సక్రమత, ~ faith. చిత్తశుద్ధి, సదుద్దేశం, ~ government. సుపరిపాలనం, ~ order. మంచి పరిస్థితి, in good order and

condition.మంచి పరిస్థితిలో, ~ repair. మంచి మరమ్మత్తు, in one's good books. ఒకరికి ఇష్టుడు / అభిమాన పాత్రుడు, ఒకరి మంచి దృష్టిలో ఉండుట

goodness: మంచితనం

goods: సామానులు, వస్తువులు, things. వస్తువులు, articles. వస్తువులు, merchandise. సరుకులు,object. దినుసులు, substances. పదార్థాలు,material. సామగ్రి, matter. పదార్థం, capital~. ఉత్పాదక వస్తువులు, consumer~. వాడుక వస్తువులు, consumer's~. వినియోగ వస్తువులు, contraband~. నిషిద్ధ వస్తువులు, దొంగచాటు సరుకులు, economic ~. ఆర్థిక సరుకులు

goods account: సరుకుల ఖాతా, ~ and chattels. సరుకులు వస్తువులు, ~ bargained and sold: బేరం చేసి అమ్మసరుకులు, ~ booking. రవాణాకు నమోదైన సరుకు, ~ clerk. సరుకుల, గుమాస్తా, ~ in transit. రవాణాలో సరుకులు, ~ of well known kind. సుప్రసిద్ధ సరుకు, ~ on approval. అమోదంనకున్నసరుకు, ~ produced. ఉత్పాదిత వస్తువులు, goods imported. దిగుమతి సరుకులు, goods sold and delivered. అమ్మి అప్పగింపబడిన సరుకులుgoods tariff. సరుకుల సుంకాల జాబితా, goods traiగూడ్సుబండి, సామాను రైలు, ~so produced. ఆవిధంగాఉత్పాదితమైనవస్తువులు

good cause: మంచి కారణం, సహేతుక కారణం

good faith: మంచి విశ్వాసం, సద్భావన, సదుద్దేశం

goods and chattels: సరుకులు, చరాస్తులు

Goods and Services Tax: GST. సరుకులు, సేవల పన్ను

goods in transit: రవాణాలో గల సరుకులు

goodwill: సద్భావం, business. పేరు ప్రతిష్ఠ,వ్యాపార కీర్తి

gospel: సువార్త, వేద వాక్యం

gosslp: పిచ్చాపాటి, కాలక్షేపం కబుర్లు

gourment: ఇంద్రియసుఖాభిలాషి

govern: పరిపాలించు,rule. ఏలు,regulate. క్రమపరచు

governance: పరిపాలనం

governing board: పాలకమండలి

governed: పరిపాలిత

governing body: పాలక సమితి

government: ప్రభుత్వం, సర్కారు, పరిపాలనం, ~ accommodation.ప్రభుత్వ వసతి, ~ account. ప్రభుత్వ ఖాతా, ~ machinery. ప్రభుత్వ యంత్రాంగం, ~audit. సర్కారు లెకల తనిఖీ, ~ bill. ప్రభుత్వ చిత్తు శాసనం,~ business. ప్రభుత్వ కార్యకలాపం,~ grain depots. ప్రభుత్వ ధాన్యాగారాలు, ~ land. సర్కారు భూమి,~ note. సర్కారు నోటు

government of a state: రాజ్య ప్రభుత్వం

government of India: భారత ప్రభుత్వం, ~ insurance. భారత బీమాస్థాంపు,~ order. ప్రభుత్వాదేశం, సర్కారు ఉత్తరువు, ~ pleader. సర్కారు వకీలు, ప్రభుత్వ న్యయవాది, ~promissory not. ప్రామిసరీ నోటు, వాగ్దాన, ~ provident fund. భవిష్య నిధి, ~regulation.ప్రభుత్వ నిబంధన, ~ security. సర్కారు పూచీ, సర్కారుపూచీ పత్రం, ~ servants. ప్రభుత్వోద్యోగులు, ~ service. ప్రభుత్వోద్యోగం,~ specification.ప్రభుత్వ ప్రత్యేకవివరణం,~ supervision. ప్రభుత్వ పర్యవేక్షణం /అజమాయషీ,~ to government account: ప్రభుత్వాల మధ్య ఖాతా, ~ ward. ప్రభుత్వపోషితుడు

governor: గవర్నరు, రాజ్యపాలకుడు

government advocate: ప్రభుత్వ న్యాయవాది

governmental: ప్రభుత్వానికి చెందిన

Government company: ప్రభుత్వ వ్యాపార సంస్థ

Government dues: ప్రభుత్వ బకాయిలు

Government employee: ప్రభుత్వ ఉద్యోగి

Government grant: ప్రభుత్వ అనుదానం

Government machinery: ప్రభుత్వ యంత్రాంగం

Government of Andhra Pradesh: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

governor 's address: గవర్నర్ ప్రసంగం

governor's message: గవర్నర్ సందేశం

governor's province: గవర్నరు రాష్ట్రం

governor: designate: కాబోవు గవర్నరు, నామనిర్దిష్ట గవర్నరు

grace: కృప, by the grace of god. దైవ కృప వలన

grace marks: ఉదార మార్కులు, అదనంగా ఇచ్చిన గుణకాలు

grace period: ఉదార వ్యవధి

graceful: సుందరమైన, అందమైన, నాజూకైన, గౌరవకర

gracious: కృపాళు, merciful. దయాళు, kind. దయగల
gradation: శ్రేణీ స్థాపనం, దర్జాబందీ
gradation list: శ్రేణి స్థాపన జాబితా
grade: శ్రేణీకరించు, దర్జా, శ్రేణీ
grades and standards: స్థాయిలు, ప్రమాణాలు
gradient: దిగుడు, పాతం, జారుడు మెట్టు
grade of a court: కోర్టు శ్రేణి
graded transport charges: సౌకర్య వారీ రవాణా చార్జీలు
grading: శ్రేణీ కరణం
gradual: క్రమక్రమమైన, క్రమంగా హెచ్చు/ తగ్గు
gradual accretion: క్రమానువృద్ధి
gradual tax / taxation: క్రమాను గతమైన పన్ను/పన్నువిధింపు
gradually: క్రమంగా
graduate: పట్టభ ద్రుడు
graduation: పట్టభద్రత, క్రమాభివృద్ధి
graft: అంటు / చెట్లు
grain: ధాన్యం, ~ dealer. ధాన్య వర్తకుడు, ~ statements. నష్ట వివరణాలు, ~ market. ధాన్యపు మార్కెటు, ~ product. ధాన్యోత్పాదన, ~ sampler. ధాన్యపు నమూనాలు సేకరించు వ్యక్తి, ~ damages by insects. పురుగు వలన ధాన్య నష్టం
gram: కాయధాన్యం, పప్పుధాన్యం
grammar: వ్యాకరణం
granary: ధాన్యాగారం
grand: అద్భుత, చాలా బాగున్న
grand jury: a jury of not less than twelve and generally not more than twentythree. గ్రాండ్ జూరీ 12: 23 గురు సభ్యులు గల జ్యూరీ
grand total: వెరసి మొత్తం
grandchild: ముది సంతానం, మనుమడు, మనుమరాలు
grandchildren: మనుమలు, మనుమరాండ్రు, మనుమ సంతానం
grand father: తాత, అమ్మకు/ నాన్నకు తండ్రి

grandiloquence: ఆడంబరత్వం, వాచాలత్వం
grandparent: తాత,అవ్వ
grandson: మనుమడు
grand juror: మహా జ్యూరీలో సభ్యుడు, పెద్ద న్యాయనిర్ణాయక సంఘ సభ్యుడు
grand jury: మహా న్యాయనిర్ణాయక సంఘం
grandmother: అమ్మమ్మ/ నాయనమ్మ
grandsire: తాత
grand: total: వెరశి మొత్తం
granny: అవ్వ
granite: కొండ రాయి
grant: ప్రదానం చేయు, గ్రాంటు ఇచ్చు, ప్రదానం
grant of certificate:యోగ్యతా/ప్రమాణ పత్రప్రదానం
grant supplementary: అనుబంధ ప్రదానం
granted: ప్రదత్తం, మంజూరైన
grantee: ప్రదానస్వీకర్త
granter: మంజూరు చేయువ్యక్తి
grant: in: aid: సహాయ ప్రదానం
grantor: ప్రదాత
granular: కణాత్మక, కణంలు కలిగియున్న
graph: గ్రాఫు, ఒకానొక వస్తువు యొక్క వివిధ దశలను సూచించు రేఖ
grasp: గ్రహించు
grasper: గ్రహించువ్యక్తి
grasping: గ్రహణశక్తి
grateful: చేసిన మేలు మరువని, కృతజ్ఞతా భావం కల
gratefulness: కృతజ్ఞత
gratification: తృప్తి
gratifier: తృప్తిపరచువాడు
gratify: తృప్తి పరచు
gratis: ఉచితం

gratitude: మేలు చేసినవానిని గుర్తుంచుకొనుట
gratuitous: ఉచితం, uncalled for. అయాచితం,supererogatory. కర్తవ్యాతీతమైన
gratuitous bailment: నిశ్శుల్క ఉపనిధానం, ఉచితంగా సరుకు నుంచుట, ~ deeds. ప్రతిఫలం లేని దస్తావేజులు, ~ goods. ఉచితసామగ్రి, ఉచితంగా ఇచ్చిన వస్తువులు
gratuitous property: నిశ్శుల్క ఆస్తి
gratuity: పారితోషికం, బహుమానం/ధనరూప
grave: గోరీ, సమాధి, గంభీరం, తీవ్రం, ~ disorder. తీవ్ర అవ్యవస్థ / అశాంతి, ~ emergency. తీవ్ర అత్యవసర పరిస్థితి
grave and sudden provocation: హఠాత్తుగా తీవ్రంగా రెచ్చగొట్టటం,
gravedigger: శవాలను పూడ్చు గుంటలు తవ్వువాడు
grave disorder: తీవ్రమైన లోపం
gravelled road: కంకర రోడ్డు
gravestone: గోరీరాయి, సమాధి శిల
graveyard: గోరీల దొడ్డి, శ్మశానం
gravitation: భూమ్యాకర్షణ శక్తి
gravity: భూమ్యాకర్షణ
graving dock: docks where ships are cleaned. ఓడలు కడుగు స్థలం/శుభ్రపరచు
grazing: మేయు, మేపు
greasy: జిడ్డైన, నున్నని
great: గొప్ప, పెద్ద
great charter: magna carta. హక్కులప్రదాన మహాశాసనం / మాగ్నా కార్టా
great day: the day of judgement. మహాదినం/దేవుని తీర్పుదినం
great power: అగ్రరాజ్యాలు, మహాశక్తులు,~ seal. మహాముద్ర
greedy: దురాశ/ పేరాశ గల
green: ఆకుపచ్చ, హరిత, ~ earth. హరితమృత్తిక, ఆకుపచ్చని మన్ను, ~ goods. counterfeit green backs. దొంగ హరితపత్రం, ~ manure. పచ్చి ఎరువు
green revolution: హరితవిప్లవము
gregarious: సామాజిక, విస్తరణా స్వభావము కల
grenade: గ్రెనేడు/బాంబువలె పేలు మందుగుండు

grid: network. కూటమి, framework. చట్రము
grid system: అల్లిక పద్ధతి
grief: దుఃఖం
grievance: redress. సంకట నివారణం
grievance: వెత, వ్యథ, ఇక్కట్టు, సంకటం
grievous: తీవ్రమైన, grave. ఘోరమైన, serious. అపాయకర,severe. కఠినమైన
grievous bodily hurt: తీవ్రమైన శారీరక ఘాత/నొప్పి, గాయందెబ్బ
grievous hurt: తీవ్ర ఘాత/దెబ్బ/గాయం
grievous injury: తీవ్ర గాయం
grim: కఠోర మైన, నిష్ఠురమైన, harsh forbidden aspect, sterనిష్టురుడు, కఠోరుడు. unyielding, relentless. లొంగని, మెత్తపడని
grim determination: కఠోర నిశ్చయం
grind: రుబ్బు, పొడివిసురు, పదును పెట్టు
grinding machine: పిండిమర, ~ mill. పిండిగిర్నీ
groan: moaమూలుగు, grunt. సణుగుకొను, cry. ఏడ్చు
groove: గాడి
grocer: a dealer in tea, spices, coffee etc. కిరాణా వర్తకుడు
gross: entire. మొత్తం, unrefined, coarse, indecent. మోటు, ముడి, అసభ్య,అశ్లీల స్వతంత్ర అస్తిత్వం,
gross assets: మొత్తం ఆస్తులు, ~ earning. మొత్తం సంపాదన, ~ expenditure. మొత్తం ఖర్చు, ~ estimated
rental. మొత్తం అంచనా వేయ బడిన అద్దె, ~ import. మొత్తం దిగుమతి, ~ income: మొత్తం ఆదాయం, ~ interest: మొత్తం వడ్డీ, ~loss. మొత్తం నష్టం, ~neglect. అత్యధిక నిర్లక్ష్యం, ~ negligence. అత్యధిక నిర్లక్ష్యం, ~ price. మొత్తం వెల, ~ produce. మొత్తం ఉత్పత్తి, ~ profit. మొత్తం లాభం, ~ receipts. మొత్తం రాబడి, ~ rent. మొత్తం అద్దె, ~ revenue. మొత్తం ప్రభుత్వాదాయం, ~ value. మొత్తం విలువ, ~ weight. మొత్తం తూనిక, ~ yield. మొత్తం పంట
ground: భూమి,స్థలం, ఆధారం,కారణం
ground liaison officer: భూ అనుసంధానాధికారి, ~ liaison section.భూ అనుసంధాన విభాగం, ~ of decision. నిర్ణయాధారం, ~ rent. భూమి అద్దె

groundage: charge anchoring. లంగరు సుంకం
ground lease: స్థలము కౌలు
groundless: ఆధారాలు లేని
ground of decision: నిర్ణయానికి ఆధారం
ground of appeal: అపీలు చేయుటకు ఆధారం
ground of arrest: నిర్బంధానికి ఆధారం
ground water: భూగర్భ జలాలు
ground work: మూలపని
grounds of, on: const. యొక్క ఆధారం పైన
group: సంఘం, గుంపు, జట్టు, class. వర్గం
group wages: గుంపు బత్తెం, సంఘభృతి
grouped: సంఘీకృత
grouping: సంఘికరణం
grove: తోపు
grow: పెరుగు, పెంచు
growing crop: పెరుగుచున్న పంట
grown: up: adj: ఎదిగిన, పెద్దవాడైన
grow more food: అధికాహారోత్పత్తి
grow more food campaign: అధికాహారోత్పత్తి ఉద్యమం
growing crops: పెరిగే పంటలు
growth: పెంపు, ఎదుగుదల
growth promoting value: పెంపును పురికొల్పు విలువ, వృద్ధిప్రోత్సాహక మూల్యం
grudge: సణుగుకొను
gruelling: exhausting. అలసట కలిగించు, punishing. దండించు, rough. మొరటు, severe. తీవ్రమైన
gruesome: horrible. తీవ్రమైన, frightening. భయంకర
grumble: నిరసించు, ఫిర్యాదు చేయు, అభ్యంతరపెట్టు
gauge: కొలుచు, కొలత

guarantee: పూచీ, గ్యారంటీ, v. గ్యారంటీ ఇచ్చు, పూచీ పడు, ~ bond పూచీపత్రం,~ broker. పూచీ దళారి, ~ company. పూచీ కంపెనీ, surety. జమానతు,జామీను,security. రక్షణం,bail. జామీను,bond. పత్రం

guarantee insurance: పూచీ బీమా, ~ society. a company which guarantees employer fromloss. పూచీ కంపెనీ /యజమానులకు నష్టం కాకుండా పూచీ వహించు కంపెని, ~ unioపూచీ సంఘం

guaranteed: పూచీ ఇవ్వబడిన, ~ company. పూచీ ఇవ్వబడిన కంపెనీ, ~ purchase. పూచీ ఇవ్వబడిన కొనుగోలు, ~ sale. పూచీ ఇవ్వబడిన అమ్మకం, ~ shares. పూచీ ఇవ్వబడిన వాటాలు, ~ stock. పూచీ ఇవ్వబడిన నిలువ నిధి /స్టాకు, ~ endorsement. పూచీ వ్రాత, ~ fund. పూచీ ఫండు/నిధి

guaranteeing company: పూచీ ఇచ్చు కంపెనీ

guarantor: one who gives a guarantee: one who enters into a guarantee. పూచీదారు / హామిదారు చట్టరీత్యా పూచీపడువాడు

guaranty: guarantee. పూచీ, అభయం, a person who accepts / gives assurance of responsibility for something. పూచీదారు, పూచీపడినవాడు,absolute ~. సంపూర్ణ పూచీ,conditional ~. షరతుతో కూడిన పూచీ,continuing ~. ఎడతెగనిపూచీ,general ~. సామాన్య పూచీ,special ~. ప్రత్యేక పూచీ,temporary ~. తాత్కాలిక పూచీ, unlimited ~. పరిమితి లేని పూచీ, parties to~. పూచి ఒప్పందపు కక్షిదారులు

guard: గార్డు, రక్షకుడు, కాపరి, ~ book. గార్డు, పుస్తకం, రక్షకుని వద్దనున్నపుస్తకం, ~ commander. సైనిక రక్షకాధికారి, రక్షించు, కాపాడు, sentinel. కావలికాయు, కాపరిగా నుండు, conserve. సంరక్షించు, కాపాడు,defend. రక్షించుకొను, రక్షించు,preserve. కాపాడు, భద్రపరచు,protect. సంరక్షించు, rescue. రక్షించు, విడిపించు,reserve. ప్రత్యేకించు, safeguard. భవిష్యత్తుకై, రక్షించు, కాపాడు, secure. భద్రపరచు,shield. కాపాడుకొను, save. రక్షించు

guarded: రక్షింపబడుతున్న

guard of honour: గౌరవసైనిక వందనం

guard room: రక్షకులి గది, రక్షక, ఖైదీల కొట్టు

guardian: సంరక్షకుడు, పోషకుడు, ~ appointed or declared. కోర్టుచే /నియుక్త రక్షకుడు. ~ board. సంరక్షక సమితి, పోషక సమితి, ~ of peace. శాంతి సంరక్షకుడు, ~ of the poor. దరిద్ర సంరక్షకులు

guardianship: సంరక్షకత్వం, పోషకత్వం

guardless: రక్షణ/ కాపలా లేని

guerrilla warfare: గెరిల్లా యుద్ధం, చాటు మాటు యుద్ధం

guess: ఊహ, అనుమానం, అభిప్రాయం,hypothesis. ఊహాధారం, వాదార్థం,conjecture. ఉజ్జాయింపు,supposition.అంగీకృతాంశం, surmise. ఉజ్జాయింపు, ఊహ, ఊహించు, కని పెట్టు

guest: అతిథి

guidance: మార్గదర్శనం, సూచన

guidance for the press in wartime: యుద్ధకాలంలో పత్రికలకు మార్గదర్శనం/సూచన.

guide: మార్గదర్శకుడు

guild: సంఘం

guild socialism: సంఘుసామ్యవాదం

guile: కపటం

guillotine: శిరచ్ఛేదనము

guillotine par: చర్చానిరోధం, to apply the guillotine. చర్చానిరోధం చేయుట

guilt: నేరం, అపరాధం

guiltless: నిరపరాధి, innocent: నిర్దోషి, inculpable. దోషరహిత

guilty: అపరాధభావం గల, దోష ఉద్దేశం గల, guilty intention: అపరాధభావన ఉద్దేశము

guise: మారువేషం

gulley: జలదారి, ఒర్రె,గల్లీ

gum tape: జిగురు టేపు /పట్టీ

gummed paper: జిగురు కాగితం

gun: తుపాకి, తోపు, శతఘ్ని

gun carriage: శతఘ్ని శకటం

gunfire: తుపాకులతో కాల్పులు

gun: mental: గట్టిలోహము

gun: boat: శతఘ్ని నౌక

gunner: తోపు పేల్చువాడు, శతఘ్నికుడు, rifleman. తుపాకి దారు, sepoy. సిపాయి
gunnery: science of gunnery. శతఘ్నివిద్య, collection of guns. శతఘ్నిసమూహం
gunny bag: గోనె సంచి
gun: powder: తుపాకిమందు
gun smith: తుపాకులు చేయువాడు
gush: కట్టలు తెంచుకొని పారు, పొంగి పొరలు
gun: shot: shot fired from a guతుపాకి దెబ్బ, తోపుదెబ్బ, range of guతుపాకి దెబ్బమేర
gutter: కాలువ, sewer. మురికి కాలువ, మోరీ
gym: వ్యాయామశాల
gynaecologist: గర్భము/ ప్రసవ వైద్య నిపుణులు
gynaecology: గర్భిణీ/ ప్రసవ శాస్త్రము
gymnasium: గరిడీశాల
gymnastics: సాము, కసరతు
gypsy: జిప్సీ, జంగముడు, దేశ దిమ్మరిజాతి

H. H.: his highness. His Holiness. హిజ్ హైనెస్. మహోన్నత
H. E: His Excellency. హెచ్. ఇ. =హిజ్ ఎక్సెలెన్సీ, మా. శ్రీ =మాన్యశ్రీ
habeas corpus: హెబి యస్ కార్పస్, బందీని హాజరుపెట్టి నిర్బంధన కారణాలుతెల్పుమని కోర్టుఇచ్చుఉత్తరువు
haberdasher: చిల్లరవర్తకుడు
habit: అలవాటు, అభ్యాసం, ఆచారం
habitable: నివాస యోగ్యమైన, ఉండదగిన
habitant: నివాసి
habitable room: నివాసయోగ్య గది
habitancy: residence. నివాస స్థలం, ఉనికిపట్టు, inhabitants collectively. నివసించు జనాభా
habitation: వాసస్థానం, వసతి నివాసం
habits: అలవాట్లు
habitual: అలవాటుపడిన,ఆచరితం, మామూలు
habitual: అలవాటుపడిన, అభ్యాసంగల
habitual drunkard: తాగుబోతు, మద్య వ్యసనకారి, drunkenness. మద్యసేవనం
habitual offender: నేరాలకు అలవాటు పడినవాడు
habituate: అలవాటు పడు
habituated: అలవాటు పడిన
habitually: అభ్యాసంగా, అలవాటుగా, మామూలుగా
hackney carriage: అద్దెబండి, కిరాయిబండి
haemorrhage: రక్తస్రావం
haggle: బేరము చేయు, సంప్రదింపులు జరుపు, ఇచ్చి పుచ్చుకొను
hair's breadth: వెంట్రుక వాసి
hail: వడగండ్లు
hair splitting: నిశిత పరీక్ష / పరిశీలన
hairlooms: ,వారసునకు, వారసత్వం ద్వారా సంక్రమించు వాడుక వస్తువులు /వారసునకుచెందుమృతునిసామగ్రి
half blood: సవతి సంబంధ, సపత్ని సంబంధ, అర్ధరక్త సంబంధ

half: brother: సవతి సోదరుడు
half: సగం, అర్ధం
half a year: అర్ధసంవత్సరం, ఆరు నెలలు
half and half: సగం సగంగా
half blood: అర్ధరక్తసంబంధం, సవతిబంధుత్వం, మారుతల్లి / తండ్రిద్వారాసంబంధం
half blooded: having half blood. అర్ధరక్త సంబంధంగల, సవతిబంధుత్వంగల, అనులోమవిలోమమాతాపితరులుగల
half brother: సవతి తమ్ముడు
half holiday: సగం సెలవు దినం
half hulled: సగం దంచిన / పొట్టు తీసిన
half margin: సగం అంచు
half mast: సగంవరకుదించినజెండాసంతాపసూచకంగా
half pay leave: సగం జీతపుసెలవు
half silvered: సగం వెండి గల
half sister: సవతి చెల్లెలు
half truth: అర్ధసత్యం
halfway: సగం దారిలో
half yearly: అర్ధవార్షిక, అర్ధసంవత్సరపు
hall: హాలు, పెద్దగది
hall mark: an official mark, serving as a proof of quality. ప్రామాణికచిహ్నం, అధికారపుగుర్తు
hallage: హాలు కిరాయి, హాలు బాడుగ
hallow: పవిత్రీకరించు, పావనం చేయు, పవిత్రంచేయు
hallucination: మతి భ్రమ
halt: ఆగుట, ఆపుట, మకాం వేయుట
halving: సగం చేయుట
hamlet: పల్లె, శివారు గ్రామం, ఖండ్రిక, మజరా
hamper: గంప,బుట్ట, ఆటంకపరచు, దారికి అడ్డు వచ్చు

hammer: సుత్తె, సమ్మెట, bring to hammer. to put up for sale at public auction.బహిరంగవేలానికిపెట్టుట

hampered: విరుద్ధ, నిరోధింపబడిన, అడ్డు పెట్టబడిన

hand: a person's signature. సంతకం చెవ్రాలు, దస్తూరి. change. hands of property. ఆస్తి చేతులు మారుట, give one's. hand, to వాగ్దానం చేయుట, signifies to pledge of marriage. వివాహ వాగ్దానం సూచించు, lay. hands oదొంగతనం, ~bill. కరపత్రం, ప్రయత్నం చేయు, ~labour. రెక్కల కష్టం, శారీరక శ్రమ, ~lens. చేతిఅద్దం, భూఅద్దం, కటకం, ~loom. చేమగ్గం, ~receipt. చేతికందుట/రసీదు.

hand bill: కరపత్రం

handful: గుప్పెడు

hand grenade: చేతి బాంబు

hand book: చిన్న రాత పుస్తకం

hand cart: తోపుడుబండి, చేతిబండి

hand to hand fight: చేతులు చేతులు కలిసిన కొటాట,హస్తా హస్తియద్ధం

handcuffs: చేతి బేడీలు, చేతి సంకెళ్లు, చేతిగుండీలు

handicap: కష్టం, ప్రతిబంధకం, ఇబ్బంది

handicraft school: చేతి పనుల బడి,హస్తశిల్ప పాఠశాల

handicrafts: చేతి పనులు

handicraftsman: హస్తశిల్పి, చేతిపనివాడు

handiwork: చేతిపని

handle: held in the hand. పిడి, ఉపకరించు కొనువిషయం, to treat. వ్యవహరించుట, నడపించుట, తిప్పుట, లాగుట

handling: వాడుట, ఉపయోగించుట, touching. తాకుట, controlling. అదుపు చేయుట,managing. వ్యవహరించుట, ఏర్పాటు చేయుట, using. ఉపయోగించుట, ~agent. ఏజెంటు, వ్యవహర్త, నడిపేవాడు, ఏర్పాటు చేయువాడు, హేండిలింగు, ~charges. ఏర్పాట్లవ్యయం, వ్యవహారవ్యయం

handloom: చేతి మగ్గం, loom. మగ్గం

handloom industry: చేనేత పరిశ్రమ

handmade: చేతితోచేసిన, చేతయారి

handout: కరపత్రము
hand over: స్వాధీనము చేయు
handmoney: earnest money. సంచకరువు, బయానా
hand: picking: చేతితో పెరుకుట, చేతితో ఏరుట
handsome: having a pleasing appearance. సుందర, generous. ఉదార. suitable. తగిన, యథోచిత, తృప్తికర
handsome present: a reasonable recompense for services. యథోచిత బహుమానం /కానుక,తృప్తికర బహుమానం /కానుక
handwriting: చేతి వ్రాత, దస్తూరి
handwriting expert: దస్తూరి పరిశీలన నిపుణుడు
hang: to hold in a suspended manner. వేలాడజేయుట, ఉరితీయుట
hangover: మద్యం మత్తు వదలని దశ
hang bag: వేలాడే సంచి
hand bag: చేతి సంచి
hank: నూలుకండె
handkerchief: చేతిరుమాలు, దస్తీ
haphazard: determined by chance. అనుకోకుండా, accidental. ఆకస్మిక
haphazard: haphazardly: in a haphazard manner. ఆకస్మికంగా
hapless: unfortunate. దురదృష్టకరమైన, miserable. దయనీయమైన
happen: సంభవించు, జరుగు, ఘటించు
happening: phenomenoసంఘటన, ఘటన
happy: ఆనందంతో కూడిన
happiness: సుఖం, ఆనందం
harass: తొందరపెట్టు, పీడించు, బాధించు
harassment: వేధింపు, విసిగింపు, చికాకు పెట్టటం
harassed: తొందర పెట్టబడిన, బాధించబడిన
harassing: బాధాకర, విసిగించెడు, బాధించు
harbour: ఓడరేవు, a shelter. ఆశ్రయం,రక్షణ, ఆశ్రయమిచ్చు, రక్షించు. havea natural harbour. సహజంగా ఏర్పడ్డ ఓడరేవు, port ఓడరేవు, ఓడరేవుపట్టణం, బందరు, ~authority.

ఓడరేవు అధికారి, ~limits. ఓడరేవు, హద్దులు, ~line. it marks the: boundary of a harbour. ఓడరేవుహద్దుగీత, ~traffic regulations. ఓడ రేవు రాక పోకల నిబంధనలు

harbouring: ఓడలు రేవుకు చేరటం

harbouring of criminal: నేరస్తునికి ఆశ్రయమిచ్చుట

hard: కఠిన, కఠోర, గట్టి, తీవ్ర

hard bitten: tough. కఠినమైన, hardened. గట్టిపరచబడిన, uncompromising. ఆశాజనకం కాని

hardened criminal: రాటుదేలిన నేరస్తుడు

hard: hearted: కఠినహృదయం గల

hard and fast rule: నిర్నిబద్ధమైన, కచ్చితనియమం

hard case: కష్టంతోకూడినవాదం, విషయం, స్థితి

hard cash: ready money. చేతి రొఖ్ఖం, వాడుకకుసిద్దంగానున్న నగదు రొక్కం

hard currency: దుర్లభ చలామణి, soft currency. సులభ చలామణి

hard labour: కఠిన శిక్ష, కష్టపు పని

hard money: నాణెం

hard steel: గట్టి ఉక్కు

hardlabour: కఠిన వరకం, కఠినశ్రమ

hardness: కాఠిన్యం, గట్టితనం

hardship: కష్టం, శ్రమం, ఆయాసం

hardware: పాత్రసామగ్రి, ఇనుము, ఇత్తడి మొదలుగా గల

hardware man. గృహనిర్మాణ సామగ్రి వ్యాపారి

harm: wound. అపకారం, గాయం, హాని

harm: అపకారం

harmful: ప్రమాదకరమైన

harmless: హానిలేని

harmonious: సమన్వయముతో

harm: అపకారం,damages. నష్టం, హాని, నష్టపరిహారం, హానిపరిహారం,loss. నష్టం, క్షతి,injury. హాని, indemnity క్షతిపూరణం,compensation.నష్టపరిహారం,hurt. గాయం, బాధ, నొప్పి, దెబ్బ, wound. గాయం

harm compensation: నష్టపరిహారం
harming reputation: ప్రతిష్ఠకు కీర్తి హాని కలిగించు, ఖ్యాతి
harmonize: సామరస్యం కూర్చుట, శ్రుతికలుపుట, అనుకూలపరచుట, సమరస పరచుట
harmony: ఏక శ్రుతి, సామరస్యం
harmony: సామరస్యం, ఆనుకూల్యం, సమశ్రుతి, tranquillity. ప్రశాంతత, నెమ్మది, order. భద్రత, వ్యవస్థ,calmness. ప్రశాంతి,quietness. నిశ్చలత, శమం
harry: వేధించు, హెచ్చించు, చికాకు కలిగించు
harsh: కఠినమైన
harsh: క్రూరమైన, కరుకైన, unconscionable. అంతరాత్మ విరుద్ధ, అంతఃకరణ విరుద్ధ
harsh and unconscionable: క్రూర, అంతఃకరణ విరుద్ధ
harsh punishment: కఠిన శిక్ష
harsh treatment: క్రూరవ్యవహారం
harsh word: కఱకుమాట, కఠన పలుకు
harshness: క్రౌర్యం, కఱకుతనం
harvest: పంట, కోత
haste: తొందరపాటు
hasty: తొందరపాటుతో కూడిన
harvest prices: కళ్లం మీది ధర, పంట కోత సమయాన ధర
harvester: కోత యంత్రం, పైరుకోత యంత్రం
hasten: త్వరపెట్టు
hasty: తొందరపాటుతో
hat and coat stand: హేటు కోటు స్టాండు
hatch: of a ship: hatchway. ఓడపై భాగద్వారం, పొదుగుట, కుట్రపన్నుట
hate: ద్వేషించు, ద్వేషం
hatred: ద్వేషం, enmity. శత్రుత్వం,ill: will. దురభి ప్రాయం, అయిష్టం,rancour. తీవ్ర ద్వేషం, అసహ్యం,malice. విద్వేషం,aversion. అయిష్టం, అసహ్యం,antipathy. వైరం,repugnance. విరోధం, అసహ్యం, అరుచి, malevolence. దురాశయం, దురుద్దేశం,malignity. అపకారబుద్ధి, పగ, malignancy. అపకారబుద్ధి, పగ, దూషణ
hat: trick: మూడు వరుస విజయాలు

haughty: proud. గర్వముకల, arrogant. తలబిరుసుగల, superior. ఆధిక్యములో గల
haul: transport by hauling: ఈడ్చు, త్రోయు /సరకు రవాణా
havoc: destruction.నాశనము, disorder. గందరగోళము, confusion. గజిబిజి
hawker: వీధి వ్యాపారి
hay: food. ఆహారము, feed. మేత, ఎండు గడ్డి
haulage: ఈడ్పు, త్రోపు
have and hold: తీసికొని పెట్టు కొనుట
have the effect of: ప్రభావం కలిగియుండు
have the force of law: చట్టం వలె ప్రభావం గల
haven: ఓడరేవు, ప్రకృతిసిద్ధ ఓడరేవు
haves: ఉన్నవారు, కలిగినవారు, ధనవంతులు
haves and have: nots: ధనవంతులు, బీదలు; ఉన్నవారు, లేనివారు
havaldar: సైనిక అధికారి
havildar watchman: హవల్ దారు పహారావాడు
having the force of law: చట్టం వలె ప్రభావం కల
hawk: వీధులు తిరిగి అమ్ముట
hawker: వీధులు తిరిగి అమ్మువాడు, pedlar. కాలినడక వర్తకుడు
hazard: సంకటం, ప్రమాదం
hazardous: అపాయకరం
hazardous insurance: ప్రమాదకర బీమా, సంకటకర బీమా
hazardous employment: ప్రమాదకర ఉద్యోగము
hazardous to the community: సమాజానికి సంకటకర, అపాయకర
hazy: మంచుతో కూడిన, అస్పష్టముగా గల,
head: ముఖ్య, ప్రధాన, శిరస్సు
heading: శీర్షిక
headman: ముఖ్యుడు, ప్రధాని
headquarters: నివాస కేంద్రము
head: of account. లెక్క శీర్షిక,of a department. శాఖ / ప్రధానాధికారి, ముఖ్యాధికారి
head clerk: పెద్దగుమాస్తా

head engineer: ముఖ్య ఇంజనీరు
head mechanic: ముఖ్య మెకానికు, ముఖ్య యాంత్రికుడు
head of a family: కుటుంబపు పెద్ద, కర్త
head of account: లెక్క శీర్షిక
head of department: శాఖాధ్యక్షుడు / శాఖ ప్రధానాధికారి ముఖ్యాధికారి
head of mission: రాయబార వర్గ నాయకుడు
head of section: విభాగం పెద్ద
head of the department: శాఖాధ్యక్షుడు, విభాగాధ్యక్షుడు
head of the office: కార్యాలయపు పెద్ద, కార్యాలయ ప్రధానాధికారి
head of the village: గ్రామపుపెద్ద, గ్రామంఖ్యుడు
head office: ప్రధాన కార్యాలయం, ముఖ్య కార్యాలయం
head space: పైచోటు, తలదూర్చే అవకాశం
head warder: ముఖ్యవార్డరు
head way: ప్రగతి, ముందంజ, evolution.పరిణామక్రమం
headache: తలనొప్పి
heading: శీర్షిక
headlessness: బుర్ర లేనితనం, మతిలేనితనం
headlight: బండ్లకు ముందు ఉండు దీపం / అగ్రదీవం
headline: వార్తా శీర్షిక, శీర్షిక
headman: పెద్దనాయకుడు
headquarters: ముఖ్యకార్యాలయం, హెడ్ క్వార్టర్సు, ప్రధాన నివాస స్థానం, ముఖ్యస్థానం, ప్రధాన కార్యస్థానం
heads of account: ఖాతా శీర్షికలు, లెక్కలశీర్షికలు
heads of charge: నేరారోపణ శీర్షికలు
heads of revenue: రెవెన్యూ ఖాతా శీర్షికలు
heal: గాయము నయం కావటం
health: const. ఆరోగ్యం, in good health. మంచి ఆరోగ్యంగా
health insurance: ఆరోగ్య బీమా
health officer: ఆరోగ్యాధికారి

health visitor: ఆరోగ్య పరిశీలకురాలు
healthy: ఆరోగ్యంగా, wholesome. ఆరోగ్యకారి, salutary. అరోగ్యవర్ధక మైన, salubrious. ఆరోగ్యప్రదం
heap: ప్రోగుచేయు, రాశిచేయు, కుప్పచేయు, accumulate. కూర్చుట, జమ చేయుట, amass. కూడబెట్టుకొను, ప్రోగుచేయు
hear: విను, overhear. అప్రయత్నంగా విను
hear and determine: విని, నిశ్చయించు
heard and finally decided: విని, తుదినిర్ణయం చేసిన
heard in person: స్వయంగా వినెను
hearing: సున్వాయి, హియరింగ్, విచారణ వినుట
hearing of case: దావా విచారణ
hearing of the suit: వ్యాజ్యవిచారణ
hearsay: వదంతి, వినినసంగతి, వినికిడి
hearsay: వినికిడి
hearsay evidence: వినికిడి సాక్ష్యం
hearse: for conveying the dead to the grave: పాడె, శవపేటిక
heart: హృదయం, ఎద
heart ache: గుండె నొప్పి
heart broken: హృదయవిదారకమైన
hearten: ప్రోత్సహించు, ఉద్దీపన కలిగించు, ఉల్లాసపరచు
heartily: హృదయపూర్వకంగా
heartless: దయాహృదయం లేని
heart disease: హృద్రోగం, గుండె జబ్బు
heat stroke: వడ దెబ్బ
heat of passion: భావావేశం, ఉద్రేకం
heat treatment: ఉష్ణచికిత్స
heating: కాచుట, వెచ్చచేయుట, వేగించుట
heave: n, drag, pull. లాగు, lift. పైకెత్తు
heaven: స్వర్గము

heavenly: దివ్యమైన, స్వర్గసంబంధ
heavily congested: అతి సమ్మర్దమైన, మిక్కిలి బిగుసుకొని పోయిన, గజిబిజియైన
heaviness: భారం, బరువు
heavy: బరువైన, భారమైన
heavy industries: భారీ పరిశ్రమలు
heavy water: భారజలము
heavy built: ఒడ్డుపొడుగైన, భారీ నిర్మిత
heavy metals: భారీ లోహాలు
heavy rains: కుంభ వర్షాలు
heavy sea: తుపాను సముద్రం
heavy weight: భారీ బరువు, పెద్ద బరువు
heckle: interrupt. అంతరాయము కలిగించు,express disapproval. అసమ్మతి వ్యక్తపరచు
hedge: evade. తప్పించుకొను, enclose. జతపరచు, protect. కాపాడు, రక్షించు
hedging stock exchange: స్టాక్ఎక్స్ఛేంజి రక్షణ
heed: లక్ష్యపెట్టుట, ఆదరంగా వినుట, care. జాగ్రత్త, శ్రద్ధ, సావధానం,
జగరూకత,attention.ధ్యానం, శ్రద్ధ
heedful: vigilant. అప్రమత్తమైన, జాగ్రత్తగల
heedlessness: అలక్ష్యం
hegemony: domination.ఆధిపత్యము, supremacy. authority. అధికారము
heinous: అతిదుష్టమైన, atrocious. మిక్కిలి క్రూరమైన, అతిక్రూర,flagitious. సిగ్గుచేటైన,
క్రూరమైన,flagrant. ఘోర, అక్రమ
heinous crime: హీనమైన నేరము
heinous offence: హీన నేరము
heir prospective: సంభావ్య వారసు /వారసు అగుటకు అవకాశంన్నట్టి
heir and devisee: వారసు, వీలునామా ద్వారా ఆస్తి సంక్రమించువాడు
heir and legatee: వారసు, రిక్థం పొందువాడు
heir apparent: యువరాజు
heir at law. చట్టప్రకారం వారసుడు
heiress: వారసురాలు

heirless: వారసులు లేని
heir presumptive: ఊహాత్మక వారసుడు
heir by custom: ఆచారరీత్యా, రివాజు రీత్యా వారసు
heir by devise: వీలునామా ద్వారా వారసు
heir expectant: సంభావ్య వారసు
heir of the body: వారసుడు, సాక్షాత్తువారసు, ఆత్మజుడు
heir of the line: అనువంశిక వారసు
heir, appointed: నియుక్త వారసు
heir, general: సామాన్యవారసు
heir, legal: చట్టరీత్యావారసు
heir, presumptive: భావి వారసు
heir: at: law: చట్టరీత్యావారసు
heirs: వారసులు. executors. అమలుజరుపు అధికారులు / మరణ శాసనం వీలునామా. administrators. వీలునామా అమలు జరుపువారు, వీలునామా వ్యవహర్తలు,assignees. ఆస్తి సంక్రమించిన వారు / వీలునామా ద్వారా. distributes. ఆస్తిభాగస్థులు / వీలునామా ద్వారా, representatives. ప్రతినిధులు /వీలునామా
heirs: వారసు
heirs of the body: issue of the body: వారసులు, ఆత్మజులు
heirs, lineal and collateral: వంశిక, ఆనుషంగిక వారసులు
heirship: వారసత్వం
hell: నరకము
helmet: శిరస్త్రాణము, శిరోరక్షణ పరికరము
held: అభిప్రాయపడిన, కలిగియున్న, పట్టుకొన్న, ఆపబడిన, ఉంచబడిన, అణచబడిన
held in trust: ట్రస్టుగా / నిలుపబడిన / ఉంచబడిన
held under attachment: జప్తు కింద ఉంచబడిన / ఆపబడిన
helmsman: చుక్కాని త్రిప్పువాడు
help: సహాయం, సహాయం చేయు
helpful: సహాయకరమైన
helpless: సహాయము లేని

hemisphere: భూగోళార్ధం
haemorrhage: రక్తస్రావం
hemp: జనపచెట్టు, జనపనార, భంగు / మత్తుపదార్ధం
hence: therefore. ఇక్కడ నుండి, ఇక మీద, ఇందువలన, కాబట్టి దీని నుండి
henceforth: ఇటుపైన, ఇక మీదట
henceforward: ఇటుపైన, ఇకమీదట
henchman: ముఖ్య సహాయకుడు, కుడిభుజం వంటివాడు, దాసుడు, స్వార్థబుద్ధితో రాజకీయ రంగ ముఖ్య అనుచరుడు
herald: forerunner. చాటించు వాడు, ముందుగా తెలియజేయువాడు, వంశ చిహ్నం
herbarium: మూలికావనము
herd: మంద, గుంపు
herdsman: మంద కాపరి
here in after: ఇకపైన, ఇప్పటి నుండి
here in after named: ఇకపైన పేర్కొనబోయే / చెప్పబోయే
here in before: ఇంతకు ముందు
here in before contained: ఇంతకన్న ముందు చేరిన
here in provided for: ఇందులో ఏర్పాటు చేయబడిన / దీనిలో
here to fore: ఇప్పటి వరకు, ఈనాటి వరకు
hereafter: ఇప్పటి నుండి, ఇకపైన, ఇక ముందు
hereby: దీనిద్వారా, దీనిమూలంగా
hereditament: any species of property that maybe inherited. వారసత్వం ద్వారా పొందుటకు వీలున్న ఆస్తి
hereditary: వంశ పరంపరాగతం కుల క్రమాగత
hereditary: వంశాగతం, వంశ పారంపర్య,inherited. వారసుడుగా పొందిన, legated. రిక్థంగా పొందిన, bequeathed. వీలునామా ద్వారా ప్రత్యేకింపబడిన / ఇవ్వబడిన
hereditary character: వంశాగత లక్షణం/ శీలం, ప్రకృతి
hereditary diseases: ఆనువంశిక రోగాలు / వంశాగత
hereditary office: వంశ పారంపర్యంగా వచ్చు అధికారం /ఉద్యోగం
hereditary tenure: వంశాగత అధికారం, వంశాగత అధికార కాలం / ఉద్యోగం

hereditas: the rights and liabilities to which a heir succeeds. వారసునకు సంక్రమించు ఆస్తికి సంబంధించిన హక్కులు, బాధ్యతలు

heredity: వంశాగతం, వంశపారంపర్యాగతం, heritage. వారసత్వం, పిత్రార్జితం,inheritance. వారసత్వం, పిత్రార్జితం,legacy. రిక్థం,bequest. వీలునామా ద్వారా వదలిన ఆస్తి,estate. ఎస్టేటు, సంపద, ఆస్తి

herein: in or into this. దీనిలో, ఇందులో

hereinafter: ఇక నుంచి, ఇప్పటి నుంచి

hereinbefore: ఇంతకు ముందు

heresy: నాస్తికుత, heterodoxy. పూర్వాచార విరోధం,schism. సంప్రదాయ విభేదం, సంఘవిభేదం

heretic: నాస్తికుడు

hereunder: దిగువ కల

heritable and transferable property: వారసత్వ యోగ్యఆస్తి, వినిమయ యోగ్యఆస్తి

heritable rights: వారసత్వ యోగ్యమైన హక్కులు

heritage: వారసత్వం, పిత్రార్జితం

hermit: మహర్షి, రుషి, ముని

heroism: మహా ధైర్యము, నిర్భయము, సాహసము

hermaphrodite: a human being combining the characteristics of both sexes. ఉభయ లింగి/ స్త్రీ పురుష లక్షణాలు గల వ్యక్తి

hermetically: గాలి చొరనట్లుగా

hesitate: సంకోచించుట, వెనక ముందు ఆడుట

hesitate: వెనుక ముందాడు, సంకోచం

hesitation: సంకోచం

heterodoxy: పూర్వాచార విరోధం

heterogeneous: నానా జాతీయ, భిన్నజాతీయ, సంకర

hibernation: చలికాలపు ఉనికి దీర్ఘమాంద్యం / అతి శీతల వాతావరణం

hidden: దాచబడిన, గుప్త, దాగియున్న, గూఢ

hidden part: దాచబడిన భాగం, గుప్తభాగం

hide: దాచుట, గుప్త పరచుట

hidebound: సంకుచిత మనసుగల
hideous: నీచమైన
hider: దాగుకొను వాడు
hierarchism: నిచ్చెనమెట్ల వ్యవస్త
hierarchy: అంచెలంచెల వ్యవస్త
higgling: బేరమాడుట / విసుగు బుట్టునట్లుగా
high: ఉన్నత, ఎత్తైన
high class: ఉన్నత తరగతి
high altitudes: మిక్కిలి ఎత్తైన ప్రదేశాలు
high and low water mark: నీటి మట్టం హెచ్చును, తగ్గును తెలియచేయు గుర్తు
high commission of India: ఇండియా హైకమీషను
high court: ఉన్నత న్యాయస్థానం, హైకోర్టు
high court of judicature: ఉన్నత న్యాయస్థానం
high: minded: ఉన్నత మనసు గల
highness: పెద్దరికము
high treason: అవిధేయత
high up: ఉన్నతస్థానము
high crimes misdemeanours: మహ నేరాలు, స్వల్ప నేరాలు
high dam: ఆనకట్ట
high diligence: అతిజాగ్రత్త
high grade: ఉన్నత శ్రేణి
high land: ఎత్తైన ప్రదేశం, భూమి
high power committee: ఉన్నతాధికార సంఘం
high priest: ప్రధానపూజారి, ముఖ్యపూజారి
high priority: అతి ప్రాధాన్యత, చూపవలసిన, ప్రథమంగా తీసికొనవలసిన
high road: హైరోడ్డు, మహాపథం
high school: ఉన్నత పాఠశాల
high seas: సంద్రమధ్యం
high speed: అతి వేగం

high street: పెద్దవీధి
high temperature: అత్యుష్ణం, అతివేడి, అతిజ్వరం
high tide: సంద్రపు పోటు
high velocity: తీవ్రగతి /హైవెలాసిటి/ నిర్ణీత దిశలో క్రమాభివృద్ధి వేగం
higher: ఉచ్చతర, కన్న ఎత్తైన
higher authorities: పై అధికారులు, ఉన్నతా ధికారులు
higher education: ఉన్నతవిద్య
highest: అన్నిటికన్న, ఎత్తైన ఉచ్చతకు
highest: గరిష్ట ధరలు, ఉచ్చతమ ధరలు
highest bidder: ఆఖరు పాటదారు
highest degree of: care and diligence. అత్యున్నత స్థాయిలో శ్రద్ధ, జాగ్రత్త
highly coloured: రంగు అతిగా వేసిన, అతిశయోక్తితో కూడిన/ చెప్పిన
highly polished: మిక్కిలి నునుపు చేయబడిన
highway: రహదారి
highway robbery: దారి దోపిడీ
highwayman: one who robs on highway. దారి దోపిడి గాడు
hijack: మనిషిని బలవంతంగా ఎత్తుకుపోవటం
hijacker: బలవంతంగా తీసుకుపోవు వ్యక్తి
hilarity: వినోదము,ఆనందం, ఉత్సాహము
hill: పర్వతము, కొండ, గుట్ట
hill tract: పర్వత ప్రాంతం
hill tribe: గిరిజనులు, కొండ జాతులు
hind: వెనుకపక్క గల
hinder: అటంకపరచు,అడ్డగించు,ఆడ్డుపడు
hindrance: అడ్డంకి, ఆటంకమం
Hindu law: హిందూ ధర్మశాస్త్రం
Hindureligious institution: హిందూమత సంస్థ
Hindu undivided family: హిందూ అవిభక్త కుటుంబం /సమష్టి
Hinduism: హిందూ మతం

hint: సూచన, గుర్తు, జాడ, suggestion.సలహా, intimation.తెలివిడి, తెలుపుట,insinuation.వ్యంగ్యాధి క్షేపం / నెపం పెట్టి నిందించుట, innuendo. వ్యంగ్యాధి క్షేపం
hinted: సూచిత, గుర్తుచేయబడిన, సూచింపబడిన
hinterland: వెనుక భాగం, ప్రాంతం / తీరానికి
hire: బాడుగ, అద్దె, కిరాయి
hire purchase: అద్దె కొనుగోలు
hire purchase agreement: అద్దె కొనుగోలు ఒప్పందం
hire charges: బాడుగ ఖర్చులు
hireling: కూలికి చెడ్డపనిచేయువ్యక్తి / క్షేత్రదాసుడు, mercenary. అర్ధదాసుడు / ప్రత్యేకంగా నీచకార్యాలలో
hire purchase: వాయిదాల విధానములో కొనటం
hire purchase agreement: వాయిదా కొనుగోలు ఒప్పందం
hirer: బాడుగ కిచ్చువాడు, అద్దెకిచ్చువాడు
hiring agreement: బాడుగఒప్పందం
hiring of weighing machines: తూకపు యంత్రాలు అద్దెకు తీసికొనుట
His Excellency: మాన్యశ్రీ
his highness: మహిమగల, పునీత
his majesty: ఏలినవారు, మహా ప్రభువు, సార్వభౌముడు
historic: చారిత్రక
history: చరిత్ర
historian: చరిత్రకారుడు
historical: చారిత్రక
history of service: ఉద్యోగ వృత్తాంతం / చరిత్ర /సర్వీసు రికార్డు
history sheet: చరిత్ర పత్రం / సర్వీసును గురించి
history ticket: of a prisoner. ఖైదీ /చరిత్ర పుస్తకం, నడవడి పుస్తకం
hit: కొట్టు,బాదు, విజయము, గెలుపు
hitch: పట్టుకొను, వెనుకంజ, ఆలస్యము, ఆటంకం
hitherto: ఇకనుంచి, ఇక తర్వాత
hoard: అతిగా నిలువచేయు, treasure. ఖజానా నింపు

hoarded wealth: సంచిత ధనం
hoarding: నిలువచేయుట / సంచయం
hoax: నకిలీ, దొంగ, బూటకపు
hold: వహించు, కలిగియుండు
hold: an election / a meeting. నిర్వహించు / సమావేశం, ఎన్నికలు మొ!!
holder: పట్టుకొను భాగము/ వ్యక్తి
holding: స్వాధీనములో గల ఆస్తి
holdup: delay. ఆలస్యము చేయు, difficulty. కష్టము, support. బలపర్చటం
hold an office: పదవిని వహించు / కలిగియుండు.
hold brief for: to advocate or defend. వకాలతు తీసికొను
hold court: కోర్టుతీర్చియుండు, hold election.ఎన్నికలునిర్వహించు
hold election: ఎన్నికలు నిర్వహించు
hold land: భూమి కలిగియుండు, to hold office. అధికారం కలిగి యుండు
hold on: అంటిపెట్టుకొని యుండు, ఆపు
hold out: to represent, to hold forth. ప్రకటించు / వెల్లడిచేయు, హెచ్చరించు
hold over: postpone. వాయిదా వేయు. to continue in occupancy of land or exercise the powers of an office beyond the limits of the terms set or fixed. నిర్ణీత కాలానంతరం అధికార నిర్వహణను / భూమి కబ్జాను కలిగియుండు
hold up: ఆపు
hold, keep: రక్షించు
holder: వహించు, నిర్వహించు, కలిగియుండు / వ్యక్తి లేక వస్తువు
holder: కబ్జాదాయ, స్వాధీనదారు
holder for the time being: తాత్కాలికంగానిర్వహించువాడు
holder for value: ప్రతిఫలానకై వహించువాడు
holder in due course: కాలక్రమేణా వహించువాడు
holder of a bill: హుండీ వహించువాడు, హుండీ కలవాడు
holder of an estate tenure: ఆస్తిహోదా కలిగియున్నవాడు
holder of power: అధికారం కలవాడు

holding: క్షేత్రం, కమతం, fragmentation of holdings. క్షేత్రఖండీకరణం / భూమి చిన్న తునకలగుట. Consolidation of holdings. క్షేత్ర ఏకీకరణం
holding company: నిర్వహించు కంపెనీ
holding office: అధికారం కలిగియుండు
hole: రంధ్రము, బెజ్జము, కన్నము
holiday: సెలవు దినం, పర్వదినం
holiness: పవిత్రత, పావిత్ర్యం, పరమపునీత, sanctity. పావనత
holograph will: స్వహస్తలిఖిత మరణ శాసనం
holographic will: స్వదస్తూరీ వీలునామా
holy: పావన, పవిత్ర
homage: శ్రద్ధాంజలి, భక్త్యంజలి
home: ఇల్లు,స్వదేశం
home company: దేశీయ కంపెనీ
home consumption: స్థానికోప భోగం, స్థానిక వినియోగం, గృహోపభోగం
home defence: స్వదేశ రక్షణ
home factor: దేశీ అడతీదారు / కమీషన్ ఏజంటు
home guard: హోంగార్డు
home industry: గృహపరిశ్రమ
home made: స్వదేశీ
home office: ముఖ్యకార్యాలయం, దేశ వ్యవహార మంత్రి కార్యాలయం
home port: స్వదేశీ ఓడరేవు
home science extension programme: గృహవిజ్ఞానవిస్తరణ కార్యక్రమం
home trade: స్వదేశీ వ్యాపారం
home waters: స్వదేశీ సంద్రభాగం
homeless: ఇల్లు లేనివాడు, దేశద్రిమ్మరి
homeopathic specific: హోమియో పతిమందు
homestead: the land and building thereon occupied by theowner. వాసక్షేత్రం
homestead farm: వాసక్షేత్రం
homestead law: వాసక్షేత్ర శాసనం

homicide in self: defense: ఆత్మరక్షణకై ఖూనీ
homicide: మానవ హత్య, ఖూనీ, వధ, హత్య
homogeneity: సాధర్మ్యం
homogeneous: ఏకధర్మం గల, సమాంగం గల, సమధాతువు గల
homogeneous mixture: సమాంగ మిశ్రణం
honest belief: చిత్తశుద్ధిగల నమ్మకం
honest claim: న్యాయమనుకొని చేసిన హక్కు / కోరిక
honesty: చిత్తుశుద్ధి
honeymoon: నూతన దంపతుల విహారయాత్ర
honorarium: గౌరవ వేతనం
honorary: గౌరవనీయ, నిర్వేతన, గౌరవార్ధ
honorary rank: గౌరవ హోదా
honorary statistical adviser: గణాంక సలహదారు
honour:. గౌరవం, గౌరవించు
honour a bill: బిల్లును ఆదరించు/ స్వీకరించు, హుండీ చెల్లించు
honourable: గౌరవనీయ, most honourable. పరమ గౌరవ నీయ, right honourable. రైట్ ఆనర బుల్, సమ్మాననీయ, ~member. గౌరవనీయ సభ్యుడు, ~minister. గౌరవనీయ మంత్రి,~relation.గౌరవసంబంధం
honoured bill: గౌరవప్రదమైన చట్టము
honourably acquitted: గౌరవంగా దోషంక్తుడైన
honourably bound: గౌరవబద్ధం
honoured: గౌరవింపబడిన
honoured bill: చెల్లింపబడినబిల్లు/ హుండీ
hook: కొండి
hooked: వంకరంగా నున్న
hookworm: కొండిపురుగు, కొక్కెం పురుగు
hooligan: గజదొంగ, లూటీదొంగ
hope: ఆశ
hopeful: ఆశతో కూడిన

hope of recovery: రోగ నివారణాశ
hopeless: ఆశారహిత, నిరాశుడైన, నిస్పృహచెందిన
horizon: క్షితిజం, దిగంతం,దిక్చక్రం / భూన్యాకాశంలుకలిసినట్లుకనబడురేఖ / మిన్నులుబడ్డచోటు: పెద్దన.
horizontal: సమతల, ~bar. సమతల దండం, హారిజాంటల్ బారు, ~combination.సమతల సంయోగం, ~mobility. సమతల గతిశీలత
hormones: అంతస్స్రావం, హార్మోన్లు
horoscope: జన్మపత్రిక, జాతకం
horrible, horrific: భయంకరమైన
horrify: భయపెట్టు
horror: భయోత్పాదము
horsepower: H. P. హా. ప /హార్స్ పవరు, అశ్వశక్తి/ అ. శ.
horse racing: గుర్రపు పందెం
horse: dealer: గుర్రాల బేరగాడు, అశ్వవర్తకుడు
horticultural development: ఉద్యాన వికాసం
horticulture: ఉద్యానశాస్త్రం
horticulturist: ఉద్యానవన సాగు నిపుణుడు
hospital: ఆసుపత్రి, దవా ఖానా, వైద్యశాల
hospitality: ఆతిధ్యము ఇవ్వటం
hospital leave: ఆసుపత్రి సెలవు
hospitality fund: ఆతిథ్య నిధి
host: ఆతిథేయి, ఆతిధ్యమిచ్చువాడు, గృహస్థు,బృహత్సమూహం, సమూహం, army. సైన్యం, armament. శస్త్ర సంభారం, ఆయుధ సామగ్రి
hostage: నిర్బంధితుడు / డబ్బు మొ॥ వాటి కొరకై బంధించి ఉంచబడినవాడు
hostel: వసతి గృహం, హాస్టలు, వసతిగృహం
hostess: ఆతిధ్యము ఇచ్చు స్త్రీ
hostile: ప్రతికూల, విరుద్ధ, శాత్రవ, adverse. వ్యతిరేక, ~attack. శత్రు ఆక్రమణం, శత్రుదాడి, ~possession. ప్రతికూల కబ్జా, ~witness. ప్రతికూల సాక్షి
hostile activities: విద్రోహక కార్యకలాపాలు

hostile possession: విద్రోహకచర్యలు
hostile witness: స్నేహపూర్వకం కాని సాక్ష్యము
hostilities: ఘర్షణ, ఆక్రమణ దారులు
hostility: ప్రాతికూల్యం, విరోధం
hotchpot: సమంగా పంచుటకు ఆస్తులను ఒకచోట చేర్చుట
hotel: హోటలు, restaurant. ఉపహార గృహం, cafe. ఉపహార గృహం, tea house. తేనీటి గృహం,eating house. భోజన గృహం,canteeకాంటీను, ఫలహారగృహం,restaurant car. ఉపహారాల బండి, refreshment room. ఉపహారాల గది, taverమద్య గృహం, సారా కొట్టు, పూటకూటి యిల్లు, rest house. విశ్రాంతిగృహం,inయాత్రికుల హోటలు, మద్య గృహం, hostel. హాస్టలు, వసతిగృహం,boarding house. బోర్డింగుహౌసు, భోజనగృహం,bar. మద్య విక్రయశాల, lodging house. నివాసగృహం
hotelier: హోటలు యజమాని
hound: pursue. కొనసాగించు, chase. వెంటాడు, తరిమి కొట్టు
hotel bill: హోటలు బిల్లు
hotel: keeper: హోటలు యజమాని
hotness: ఉష్ణత
hour: గంట
hour glass: సమయం తెలుపు ఇసుక గడియారము
hour to hour: గంట గంటకు
house: ఇల్లు, of the legislature. విధానసభా/భవనం,assembly. సభా, గొప్పవంశం, గొప్పకుటుంబం, family. కుటుంబం, పరివారం, lineage. వంశావళి, వంశపరంపర, race. తెగ, జాతి
house: వంశం
house accommodation: గృహవసతి, ~agent. ఇండ్లఏజంటు, ~boat. పడవ ఇల్లు, నివాసనౌక, ~breaker. కన్నపు దొంగ, ~breaking. కన్నం వేయుట, ~committee. సభా సమితి, ~property. గృహసంపద, ~refuse. ఇంటి చెత్త, ~rent. ఇంటి అద్దె, ~rent allowance. ఇంటి అద్దెఅలవెన్సు/ బత్తెం
house holder: గృహస్థు

house of commons: కామన్సు సభ, ~correction.సంస్కరణ గృహం, reformatory. సంస్కరణాలయం, house of refuge. శరణాలయం, ~legislature. విధాన సభ,శాసనసభ, ~refuge. prison for juvenile delinquents. బాలనేరస్థులశరణాలయం, ~refuge. శరణాలయం, ~the people. లోకసభ

house to let: house for letting / to be let: ఆద్దెకివ్వబడు ఇల్లు, అద్దెకు ఇల్లు

household: కుటుంబం, ~effects. కుటుంబం సామగ్రి, ~furniture. కుటుంబంసామగ్రి, గృహోపకరణాలు, ఇంటిఫర్నీచరు, ~goods. కుటుంబ సంభారం, ~servant. ఇంటి నౌకరు, ~stuff. ఇంట్టి సామాను

houseful: హాలులో ఆసనాలు నిండాయి.

household: నివాసము,

householder: గృహయజమాని

houseless: ఇల్లు లేని

house trespass: దౌర్జన్యంగా ఇంట్లో ప్రవేశించు

housewife: గృహిణి, ఇల్లాలు

house: keeper: గృహవ్యవహర్త, ఇంటి మేనేజరు

house: tax: ఇంటిపన్ను

house: trespass: అనధికారంగా ఇంటిలోచొరుట, గృహాతిచారం

housing loans: గృహనిర్మాణరుణాలు

hover: ఉపరిభ్రమణం చేయు, గాలిలో చుట్టుతిరుగు

however: అయినను

how: ఎలా ? ఎట్లా?

howsoever: ఎలాగైనా

hue: రంగు, రకము, వర్ణన, వివరణ

huff: ఊపిరి బలంగా పీల్చు, రొప్పు

huge: భారీ, మహా, పెద్ద

hugeness: మహాఆకారం

hugger: కౌగిలించు వ్యక్తి

hulk: పైపెంకు, శవము, శిధిలాలు

hull: పొట్టు తీయు

huckster: a retailer of small articles, a pedlar. చిల్లర వర్తకుడు, కాలినడక వర్తకుడు
huckstering: చిల్లర వర్తకం
hue and cry: కోలాహలం
hull of the ship: ఓడ ముందుభాగం
hulling: ఉముక తీయు/ ఊక
human: మానుష, మానవీయ, మానవ, human consumption.మానవ వినియోగం, human dwelling. మానవ వివాసం, human law. మానవ ధర్మం, human soul. మనుష్యాత్మ, human welfare. మానవ సంక్షేమం
humane: దయామయ, మానవోచిత
humanitarian: మానవీయ స్వభావముగల
humanities: మానవశాస్త్రాలు
human resources: మానవ వనరులు
human rights: మానవహక్కులు
human sacrifice: మానవ త్యాగము
human welfare: మానవ సంక్షేమము
humankind: మానవాళి, మానవజాతి
humble: వినయము గల
humbug: బూటకపు, బూటకము
humidity: గాలితేమ, వాతార్ధ్రత,absolute~. నిరపేక్ష వాతార్ద్రత, relative~. సాపేక్ష వాతార్ధ్రత
humiliate: చిన్నపుచ్చు, కించపరచు, చిన్నచూపు చూచు
humidity table: వాతార్ధ్రత వివరణ పట్టిక
humiliation: అవమానం
humility: నమ్రత, అడకువ, వినయం
humour: హాస్యము
hundi: హుండీ
hundred: వంద, నూరు
hunger: ఆకలి
hunger strike: నిరాహారదీక్ష
hunt: వేట, hunter: వేటగాడు

hurdle: ఆటంకం, అవరోధము

hurl: విసిరివేయు,

hurricane:తుపాను గాలి,~insurance. తుపాను బీమా

hurt: అపకారం, దెబ్బ, హాని, గాయం, బాధ, నొప్పి,damages. నష్టపరిహారం,damage నష్టం, హాని,loss నష్టం, క్షతి,injury. హాని, గాయం, indemnity. క్షతిపూర్ణం,compensation.నష్టపరిహారం,harm. అపకారం, wound. గాయం, బాధ, నొప్పి, దెబ్బ, grievous hurt. తీవ్రఘాత, simple hurt. సాధారణ ఘాత

husk: పొట్టు, ఊక, ఉనుక

husband: భర్త, మగడు, పెనిమిటి

husband and wife: భార్యాభర్తలు, ఆలుమగలు

husbandman: కర్షకుడు, వ్యవసాయదారుడు, రైతు, కాపు, సేద్యకాడు, కృషీవలుడు

husbandry: వ్యవసాయం, కృషి

husbands' man: కాపు, వ్యవసాయదారు

hush money: money paid for silence. లంచం

hustle: మూటకట్టు, నెట్టు, త్వరపడు

hut: గుడిసె, కుటీరం

hybrid: cross between different species/ genus etc. సంకర

hybridisation: సాంకర్యం

hybridization: సంకరము

hydration: శరీరంలో నీటి శాతం

hydrated: chem. జలమిశ్ర

hydraulics: జలశక్తి

hydro: electric cum irrigation projects. జల విద్యుత్సహిత నీటి పారుదల ప్రాజక్టులు

hydrology: జలశాస్త్రము

hydrophobia: నీటిని చూచి భయపడటం, వెర్రికుక్కకాటు వ్యాధి

hygiene: పారిశుద్ధ్యము

hydro power: జలశక్తి

hydro - electric: జలవిద్యుత్తు

hydro- electric generator: జల విద్యుత్ ఉత్పాదక యంత్రం

hydro - electric power: జలవిద్యుచ్ఛక్తి
hydro -electric works:జలవిద్యుత్తు ఉత్పాదక కేంద్రం
hydro - electricity: జల విద్యుత్తు
hydrography: జల శాస్త్రం
hydrology: జల విజ్ఞానశాస్త్రం /భూగర్భ
hydropathy: జల చికిత్స
hydrophobia: పిచ్చి కుక్క కాటు రోగం
hygiene: ఆరోగ్యశాస్త్రం, ఆరోగ్య రక్షణ
hygienic condition: శుభ్రత, ఆరోగ్యస్థితి
hygienic report: పారిశుద్ధ్య నివేదిక
hypergenesis: అతివృద్ధి
hypercritic: అతిగా విమర్శించువాడు
hypnotism: కనుకట్టు విద్య, సమ్మోహన విద్య
hypo: below. సాధారణము కంటె తక్కువగా, దిగువగా
hypocrisy: insincerity. అవిధేయత, double standards. ద్వంద్వ ప్రమాణాలు. Pretence. నటన
hypocrite: కపటి, వంచకుడు
hypothec: తాకట్టు, కుదువ
hypothecary/hypothecatory:తాకట్టు/కుదువ సం.
hypothecate: తాకట్టు పెట్టు
hypothecated: తాకట్టు పెట్టిన
hypothecation: తాకట్టు, letter of ~. తాకట్టు పత్రం
hypothecation bond: తాకట్టు దస్తావేజు / బాండు
hypothecation deed: తాకట్టు/కుదువ పత్రము
hysteria: స్త్రీల మూర్ఛ వ్యాధి
hypothesis:ఊహాధారం, ఉపకల్పితం,ఊహాధారం, వాదార్థం
hypothetical: ఊహాధారిత, ఉపకల్పిత
hypothetical question: ఉప కల్పిత ప్రశ్న

I beg leave to introduce bill no.: సంఖ్యగలబిల్లు ప్రవేశపెట్టుటకు నేను అనుమతిని వేడుచున్నాను

I beg to report: నేను వినయ పూర్వకంగా నివేదించునది

I have no instructions:నాకు సూచనలు/ఆదేశాలు లేవు

I have satisfied myself: నా వరకు నేను తృప్తి/ సమాధానం పడినాను

I promise: నేను మాట యిచ్చుచున్నాను/ వాగ్దానం చేయుచున్నాను

A. F. squadron: భారతీయ వైమానిక దళం, ఐ. ఎ. యఫ్. దళం

ibid: ibiden: in the same place. అదేచోట, అక్కడనే

ice pail: మంచుపాత్ర

ice- bound: మంచులో చిక్కుకున్న

ice - cold: మంచుచలవ, హిమశీతం

iconoclasm: విగ్రహభంజనం / పగలగొట్టుట

iconoclast: విగ్రహభంజకుడు / పగులగొట్టువాడు / ధ్వంసకుడు, one who attacks cherished beliefs, a radical. పూర్వ విశ్వాస విరోధి, నవ్యవాది

iconography: విగ్రహశిల్పశాస్త్రం

iconolater: iconolatry: the worshiping of religious images rather than of what they represent

idea: a product of reflection / mental concentration.భావం, mental image. మనఃకల్పన, మానసిక కల్పన, ఊహాచిత్రం, భావన, notion.ఊహ, అభిప్రాయం, conception.అవధారణ, ఆలోచన, perception.అనుభూతి, జ్ఞానం, sensation.తెలివి, ఇంద్రియ గ్రహణ

ideal: ఆదర్శం, కల్పనచేయబడ్డది

idealism: belief in and pursuit of perfection as an attainable goal, పరిపూర్ణతావాదము

idealist: impractical person, ఆదర్శవాది, ఆచరణసాధ్యము కాని ఆదర్శాలు గల వ్యక్తి

idealistic: ఆదర్శప్రాయమైన

ideal condition: ఆదర్శ స్థితి

ideal justice: ఆదర్శన్యాయం

ideally: in a perfect manner. పరిపూర్ణ విధానము

idem: the same, especially a book, article, or chapter previously referred to,అదే, (ఇంతకు ముందే ఉటంకించబడిన గ్రంథం/వ్యాసం/అధ్యాయం)
identical: తుల్యమైన, సమమైన
identically equal: అన్నివిధాలసమాన, సర్వసమమైన
identification: అభిజ్ఞానం, గుర్తింపు, రుజువు
identification card: గుర్తు కార్డు /చీటి
identification marks: గుర్తింపు చిహ్నం
identification parade:నేరస్తుని గుర్తించుటకు ప్రదర్శన
identification of persons and things: వ్యకుల/ వస్తువుల గుర్తింపు
identification of stolen property: దొంగిలించబడిన వస్తువుల గుర్తింపు
identification slip: గుర్తు చీటి
identify: గుర్తించు
identifying witness: గుర్తించు సాక్ష్యము
identity: ఐక్యం, తాదాత్మ్యం, అభేదత, పోలిక
identity card: రుజువు /గుర్తింపుకార్డు
identity certificate: గుర్తింపు పత్రము
identity slip: రుజువు /గుర్తు చీటి
ideograph: a symbol used in some writing systems. రాతలో వాడు గుర్తు
ideology: సిద్ధాంతం
idiocy: మౌఢ్యం, తెలివి మాలినతనం
idiom: a fixed distinctive expression whose meaning cannot be deduced from the combined meanings of its actual words, the way of using a language that comes naturally to its native speakers. జాతీయము, పలుకుబడి
idiomatic: జాతీయములతో కూడిన
idiosyncrasy: వైపరీత్యం, విలక్షణత, నైజం, ప్రత్యేకత, చాదస్తం
idiot: మూఢుడు, బుద్ధిహీనుడు, తెలివిమాలినవాడు, lunatic. మానసికరోగి, ఉన్మత్తుడు, disorderly person. క్రమబద్ధుడు కాని వ్యక్తి,
idiotism: బుద్ధిహీనత, మందమతితనం

idle:. a. not working, not in use, lazyrun without applying power. సోమరియైన, పని చేయని
idler: lazy person. సోమరిపోతు
idol: మూర్తి, విగ్రహం
idolater: విగ్రహారాధకుడు, మూర్తిపూజకుడు
idol worship: విగ్రహారాధన
i. e.: that is. అనగా
if: అయితే, ఎడల
if any: ఏదైనా
ignite: light / catch fire. అగ్నిని రగుల్చు, arouse emotion.ఉద్రేకాలను రెచ్చగొట్టు
if he should die: అతడు చనిపోక తప్పనిచో
if it be conceded: దాన్ని అంగీకరించినయడల
if no application has been made to set aside the award: మధ్యవర్తి తీర్పు, రద్దుకై దరఖాస్తు పెట్టుకొననిచో
ignominy: అప్రతిష్ట, opprobrium. అపకీర్తి
ignominy:.: మచ్చ, కళంకం అపకీర్తి, defamation.పరువు నష్టం
ignoramus: an offensive term that deliberately insults sb's level of intelligence/ education.అమాయకుడు
ignorance: అజ్ఞానం
ignorant:. a. అమాయకమైన
leader of the opposition: ప్రతిపక్ష నాయకుడు
leaderette: a paragraph in a newspaper. పత్రికలో ఉపసంపాదకీయం
leading: ప్రముఖ, అగ్ర, సూచక
leading article: ప్రధాన వ్యాసం
leading case: analogous case. సిద్ధాంత ప్రతిపాదక (దర్శక) వ్యాజ్యం
leading counsel: ప్రధాన న్యాయవాది
leading difference: ముఖ్యభేదం
leading question: ప్రత్యుత్తర సూచక / ప్రధాన ప్రశ్న
leafy vegetables: ఆకు కూరలు
leaflet: కరపత్రము, చిన్న చేతి కాగితం
league: సంఘం, సమితి
league of nations: నానాజాతి సమితి
leak: కారు, చుక్కలుగా కారిపోవు
leak proof: కారకుండ ఉంచునది
leakage: కారడం
lean: పలుచని, సన్నని
lean years: గడ్డు సంవత్సరాలు
leap day (math.): అధికదినం, ఫిబ్రవరి 29వ తేది
leap year: దినాధిక సంవత్సరం, లీపుసంవత్సరం, ఫిబ్రవరి నెలలో 29 రోజులు కల మాసం
learn: నేర్చుకొనుట
learned: విద్వాంసుడు, పాండిత్యం కల, జ్ఞానియైన
learned in the law: న్యాయ కోవిదుడు
learnedjudge: ప్రాజ్ఞ న్యాయాధీశుడు

learned profession: విద్యద్ వృతి
learner: నేర్చుకొనేవారు learning: విద్యత్తు, విద్య
leasable fishery:కౌలు కివ్వదగిన చేపల పెంపక కేంద్రం
lease: కౌలు, బాడుగ, కౌలుకిచ్చు, అద్దెకిచ్చు
lease agreement: కౌలు ఒప్పందం
lease deed: కౌలు దస్తావేజు, అద్దె దస్తావేజు
lease for agricultural purposes: వ్యవసాయ సాగుకు ఇచ్చు
lease from month to month: నెలసరి కౌలు
lease from year to year: సాలుసరి కౌలు
lease hold: held by lease. కౌలు ద్వారా హక్కు భూమి
lease hold property: కౌలుదారీ భూమి
lease hold system: కౌలుదారీ వ్యవస్త
lease holder: కౌలుదారు
lease money: కౌలు సొమ్ము
lease: కౌలు, గుత్త
leasing: కౌలుకు యివ్వటం
least: కనీసం
leather: చర్మం, తోలు
leave: విడచు, త్యజించు, వదలివెళ్లు
leave: అనుమతి, సెలవు, leave with pay. జీతంతో సెలవు, casual leave. అవసరపు సెలవు, యాదృచ్ఛిక సెలవు, hospital leave. ఆసుపత్రిసెలవు, segregation leave. వేరుచేసి యుంచుటకు సెలవు, compensatory leave. పరిహార రూపక సెలవు, earned leave. సంపాదించిన సెలవు, ఆర్జిత సెలవు, extraordinary leave. అసాదారణ సెలవు, maternity leave. ప్రసూతి సెలవు, పురుటి సెలవు,medical leave. వైద్య సెలవు, చికిత్సకై సెలవు, privilege leave. హక్కు సెలవు, quarantine leave. క్వారెంటైను సెలవు, రోగిని వేరుగా ఉంచు సెలవు
leave account: సెలవు ఖాతా
leave allowance: సెలవు భత్యం
leave not due: సంపాదింపని సెలవు
leave of absence: గైరుహాజరు సెలవు

leave of the court: కోర్టువారి అనుమతి
leave on average pay: సగటు జీతంపై సెలవు
leave on half average pay:సగటు అర్ధజీతంపై సెలవు
leave on medical grounds: వైద్య కారణంగా సెలవు
leave on private affairs: స్వంతకార్యాలకై సెలవు
leave preparatory to retirement:పింఛను పొందు పూర్వపు సెలవు, ఉద్యోగ విరమణ పూర్వపు సెలవు
leave reserve: సంచితమైన సెలవు
leave pay: సెలవు జీతము
leave rules: సెలవు నిబంధనలు, నియమావళి
leave salary: సెలవు జీతం
leave to appeal: సెలవు జారీచేయుట
leave travel concession: సెలవు ప్రయాణ తగ్గింపు
leave vacancy: సెలవు వల్ల ఏర్పడిన ఖాళీ
leavings: విసర్జకాలు
leave with pay: జీతంతో సెలవు
leave without pay: జీతం లేకుండా సెలవు
leave: విడుచు, సెలవు
lecture: లెక్చరు, ఉపన్యాసం, ప్రసంగం
lecture room: ఉపన్యాసమందిరం
lecturer: లెక్చరరు, ఉపన్యాసకుడు, అధ్యాపకుడు
ledger: ఆవర్జా, లెడ్జరు, bought ledger. కొన్న ఆవర్జా, cost ledger. ఖర్చు ఆవర్జా, creditor's ledger. రుణ ఆవర్జా, customers' ledger. ఖాతాదార్ల ఆవర్జా, general ledger. సాధారణ ఆవర్జా, impersonal ledger. వ్యకులకు / ఆసామీలకు సంబంధించని ఆవర్జా, nominal ledger. పేరువారీ ఆవర్జా, personal ledger, private ledger. వ్యక్తుల వారీ ఆవర్జా, purchase ledger. కొనుగోలు ఆవర్జా, sales ledger. అమ్మకాల ఆవర్జా, sold ledger. అమ్మిన లెక్క ఆవర్జా
ledger account: ఆవర్జా లెక్క, ఖాతా
ledger entry: ఆవర్ణా పద్దు
ledger folio: ఆవర్జాపుట, ఆకు

ledger: కొత్త ఆవర్జా: newly discovered evidence కొత్తగా కనిపించిన సాధ్యం
leftist: వామపక్ష భావాలు గలవ్యక్తి
left side: ఎడమ వైపు
legacy: అనురిక్థం, విల్లుద్వారా వచ్చిన ఆస్తి, conditional~. సప్రతిబంధఅనురిక్థం, contingent~. ఆగంతకు అనురిక్థం, cumulative~. సంచిత అనురిక్థం, demonstrative~. ప్రదర్శితఅనురిక్థం, general~. సాధారణ అనురిక్థం, lapsed~. విలుప్త అనురిక్థం, residuary~. అవశిష్టఅనురిక్థం, specific~. విశిష్టఅనురిక్థం, vested~. అనురిక్థం
legacy duty: అనురిక్థం శుల్కం
legacy for property left at death: రిక్థం, మరణసమయాన విడచిన ఆస్తి
legacy of goods: వస్తురూప అనురిక్థం
legacy: రిక్థం
legacy: మరణ శాసనం
legal: న్యాయాత్మక, న్యాయ సంబంధ
legal abortion: చట్టబద్ధ గర్భస్రావము
legal action: న్యాయసంబంధికృత్యం, న్యాయాత్మకకృత్యం
legal adjudication: న్యాయపరిష్కారము
legal advice: న్యాయసలహా
legal adviser: న్యాయసలహాదారు
legal affairs: న్యాయ విషయాలు
legal aid: న్యాయసహాయం
legal assets: న్యాయాత్మక ఆస్తులు, మరణించినవాని అప్పులు తీర్చవలసిన బాధ్యత గలవి.
legal attainments of: న్యాయశాస్త్రజ్ఞానం
legal capacity: పూర్ణన్యాయ సామర్థ్యం
legal character: న్యాయాత్మక స్వభావం
legal chemistry: forensic chemistry. న్యాయాత్మక రసాయనశాస్త్రం
legal claim: న్యాయాత్మక ప్రకటన
legal consequences: న్యాయపరమైన పరిణామాలు
legal custody: చట్టబద్ధమైన నిర్బంధం
legal decisions: చట్ట నిర్ణయాలు

legal commitment: న్యాయపూర్వకబందీకరణం
legal compensation: న్యాయపూర్వక పరిహారం
legal cost: న్యాయపరివ్యయం, కోర్టుఖర్చులు
legal damages: న్యాయపూర్వకనష్టపరిహారం
legal day: కోర్టు దినం
legal definition: న్యాయనిర్వచనం
legal demand: న్యాయపూర్వకడిమాండు
legal disability: న్యాయదృష్ట్యాఅశక్తత
legal discharge: న్యాయదృష్ట్యావిముక్తి / విడుదల
legal discretion: న్యాయానుసారివివేకం
legal duty: న్యాయోక్త కర్తవ్యం
legal entity: చట్టబద్ధ ప్రాణి/ వ్యక్తి
legal estate: న్యాయదృష్ట్యా ఆస్తి
legal estoppel: న్యాయాత్మక నిరోధం
legal guardian: చట్టబద్ధమైన సంరక్షకుడు
legal evidence: న్యాయపూర్వకసాక్ష్యం
legal expenses: కోర్టుఖర్చులు
legal fees: న్యాయప్రకారం ఫీజులు/రుసుములు
legal fiction: న్యాయశాస్త్రకల్పన
legal fraud: fraud in law. న్యాయదృష్ట్యా మోసం
legal ground: న్యాయ కారణం
legal heir: న్యాయదృష్ట్యా వారసు
legal heiress: న్యాయదృష్ట్యావారసురాలు
legal impediment: న్యాయాత్మకఅవరోధం
legal incapacity: న్యాయపరమైన అశక్తత
legal insanity: న్యాయదృష్ట్యా ఉన్మాదం, moral insanity. నైతికోన్మాదం
legal insanity: న్యాయదృష్ట్య ఉన్మాదం
legal interest: న్యాయప్రకారంవడ్డీ
legal interpretation: న్యాయాత్మకవ్యాఖ్యానం

legal knowledge: న్యాయపరిజ్ఞానం
legal laws: న్యాయశాస్త్రాలు
legal means: న్యాయోపాయం, న్యాయసాధనాలు
legal monopoly: న్యాయఏకాధికారం, న్యాయమైన సర్వమక్తా
legal mortgage: న్యాయతనఖా
legal name: న్యాయ ప్రకారం పేరు
legal necessity: న్యాయ ఆవశ్యకత
legal negligence: న్యాయప్రకారంఉపేక్ష, న్యాయప్రకారం అజాగరూకత
legal nominee: న్యాయ ప్రకారం పేర్కొనబడినవాడు, నిర్దిష్టుడు
legal notice: న్యాయప్రకారం నోటీసు / సూచన
legal notice to quit: ఖాళీచేయవలెననిన్యాయనోటీసు
legal parlance: న్యాయ పరిభాష
legal person: న్యాయదృష్ట్యా వ్యక్తి
legal practitioner: న్యాయవాది
legal presumption: న్యాయాత్మక భావన, శాసన కల్పిత భావన
legal procedure: న్యాయ కార్యక్రమం
legal proceeding: న్యాయ ఉపక్రమణం, న్యాయ వ్యవహారం
legal process: న్యాయ ప్రక్రియ
legal profession: న్యాయవాది వృత్తి
legal proof: న్యాయ ప్రమాణం, న్యాయప్రకారం రుజువు
legal punishments: న్యాయప్రకారం దండనాలు
legal rate of interest: న్యాయప్రకారం వడ్డీరేటు
legal relevancy: న్యాయప్రకారం ప్రస్తుతం, సంగతం
legal remedy: న్యాయ ప్రతిక్రియ, న్యాయ పరిష్కారం
legal remembrancer: న్యాయ పరామర్శికుడు
legal remuneration: న్యాయప్రకారం పారితోషికం/ మరల లెక్కపెట్టుట/పునఃపరిగణనం
legal representative: న్యాయవైయక్తిక ప్రతినిధి, సంబంధ ప్రతినిధి
legal representative of deceased: మరణించినవాని న్యాయ సంబంధ ప్రతినిధి
legal representative: మృతుని అనంతర న్యాయ ప్రతినిధి

legal residence: న్యాయప్రకారం నివాసం
legal right: న్యాయప్రకారం హక్కు
legal sanction: న్యాయప్రకారం అనుజ్ఞ/అనుమోదం/ మంజూరు
legal secretary: న్యాయశాఖా కార్యదర్శి
legal succession: న్యాయ ఉత్తరాధికారం
legal tender: న్యాయ సమ్మత ద్రవ్యం, చెలామణి
legal tender money:న్యాయ సమ్మత ద్రవ్య చెలామణి
legal tender note: న్యాయ సమ్మత కరెన్సీనోటు
legal tender: న్యాయ సమ్మత ద్రవ్యం, చెలామణి
legal remedies: న్యాయ నివారణచర్యలు
legal representative: న్యాయ ప్రతినిధి
legal requirements: న్యాయ అవసరాలు
legal restrictions: న్యాయ నిబంధనలు/అవరోధాలు
legal right: న్యాయపరమైన హక్కు
legal sanction: న్యాయపరమైన మంజూరు
legal succession: న్యాయబద్ధ వారసత్వము
legal: న్యాయానుగత
legalism: న్యాయపరాయణత్వం, న్యాయోత్కర్ష
legality: న్యాయత
legalize: make legal or lawful. న్యాయీకరణం
legalization: న్యాయబద్ధం చేయటం
legal knowledge: చట్టపర జ్ఞానము
legal liability: చట్టప్రకారం బాధ్యత
legally: న్యాయతః
legally bound: న్యాయతః బద్ధుడు
legally recoverable: న్యాయతః రాబట్టుకొనదగిన
legally competent: చట్టపరంగా అర్హుడైన
legally evicted: చట్టం ద్వారా ఖాళీచేయబడిన
legelly married: చట్టబద్ధంగా వివాహమాడిన

legally qualified: న్యాయపరంగా అర్హతలుగల
legally recoverable:న్యాయపరంగా వసూలు చేయగల
legate: రాయబారి
legated: అనురిక్థ ఆగతం, రిక్థంగా/విల్లు ద్వారా వచ్చినది
legated: రిక్థంగా పొందిన
legatee: the person to whom a legacy is giveఅనురిక్థ గ్రాహి
legation:లెగేషన్,ప్రభుత్వ ప్రతినిధి ఆవాసం(విదేశంలో)
legend: మేధావి, ప్రముఖుడు
legibility: సువ్యకత, సుస్పష్టత
legible: సువ్యక్క, సుస్పష్ట
legible, distinct: చదువతగిన, స్పష్టమైన,సుందర, సరస
legibly and indelibly: సుస్పష్టంగా చెరగకుండా
legislate: to make or enact a law / laws. శాసించు, చట్టం చేయు
legislation: శాసనం, చట్టం
legislative: శాసన సంబంధి
legislative act: శాసనం, చట్టం
legislative amendment: శాసన సవరణ
legislative assembly: శాసనసభ
legislative authority: శాసనాధికారం
legislative body: శాసనసభ, శాసనాధికారం గల సంస్థ
legislative business: శాసనసభా కార్యక్రమం
legislative council: శాసన పరిషత్తు, కౌన్సిలు
legislative functions: శాసనసభా విధులు
legislative department: శాసనశాఖ
legislative divorce: శాసన విహిత / వివాహ విచ్ఛేదం
legislative intention: శాసన/శాసనకర్తల ఉద్దేశం
legislative measure: శాసన, క్రియ, ఉపాయం, చర్య
legislative office: శాసనసభ కార్యాలయం
legislative officer: శాసనసభా కార్యకర్త / ఆఫీసర్

legislative power: శాసన నిర్మాణాధికారం
legislative procedure: శాసననిర్మాణ పద్ధతి/ విధానం
legislature: శాసనమండలి
legislator: శాసన మండలి సభ్యుడు/ ప్రతినిధి
legislature of a state: రాజ్య/రాష్ట్ర శాసనమండలి
legitimacy: the state or quality of being legitimate as the legitimacy of a child. ఔరసత్వం
legitimate: lawfully begotteఔరస, real, not false. యథార్థమైన, lawful. న్యాయమైన, reasonable. సహేతుకమైన
legitimate and reasonable:న్యాయమైన, సహేతుక, న్యాయసమ్మత, యుక్తమైన
legitimate child: ఔరస సంతానం
legitimate claim: న్యాయపర హక్కు
legitimate purpose: న్యాయమైన/సంచిత ప్రయోజనం
legitimate: క్రమమైన, ఔరస
legitimately: న్యాయంగా
legitimate purpose: న్యాయపర కారణం
legitimation: ఔరసీకరణం, ఔరసునిగ చేయుట
legitimatize: legitimize: ఔరసునిగ చేయు
leisure: తీరిక, విరామం
lemon: నిమ్మ
lend: రుణమిచ్చు, బదులిచ్చు, ఎరువిచ్చు
lender: రుణదాత, ఎరువిచ్చువాడు
lending: రుణదానం, ఎరువిచ్చుట, అప్పు ఇచ్చుట
length: పొడవు
lenience, leniency: చులకన, చిన్నచూపు
lenient: చులకనైన
lenity: ఔదార్యం
leprosy: కుష్టువ్యాధి
lesion: చర్మముపై/ శరీర భాగంలో మచ్చ

less: తక్కువ, న్యూన
less than: కంటె తక్కువ
lessee: కౌలుదారు
lessen: తగ్గించు
lessor: కౌలుదాత
lest: అట్లు కానిచో
let: hindrance. అడ్డం
let: అద్దెకిచ్చు, కిరాయకిచ్చు, ఇచ్చు, to lease. కౌలిచ్చు
lethal: మారణ
lethal weapon: మారణాయుధం
lethargy: అలసత్వం, a state of inaction and indifference. మాంద్యం, మందకొడి
let: off: వదలివేయు, విడిచి పెట్టు
letter: జాబు, పత్రం, లేఖ,. అక్షరం
letter book: టపా పుస్తకం
letter box: ఉత్తరాల పెట్టె
letter carrier: టపా మోయువాడు
letter of administration: వ్యవహరణాధికార పత్రం
letter of advice: సూచనా పత్రం
letter of allotment: వాటాల కేటాయింపు లేఖ
letter of appointment: నియామక పత్రము
letter of assignment: కేటాయింపు పత్రము
letter of application: దరఖాస్తు లేఖ
letter of attorney: ముక్త్యారునామా, పవరాఫ్ అటార్నీ
letter of authority: అధికార పత్రం
letter of credit: ఋణ మంజూరు పత్రము
letter of credence: అధికార పరిచయ పత్రం
letter of exchange: bill ofexchange. వినిమయ పత్రం
letter of guarantee: గారంటీ హామీపత్రం
letter of hypothecation: కుదువ పత్రం

letter of indemnity: క్షతిపూరణ పత్రం
letter of intent: లక్ష్య పత్రము
letter of introduction: పరిచయ పత్రం
letter of licence: లైసెన్సు పత్రం, అనుజ్ఞా లేఖ
letter of regret: భేదపత్రం, సంతాప లేఖ
letter of renunciation: పరిత్యాగ పత్రం
letter pressprinting: అక్షర ముద్రణం
letter: box: post box: తపాలాపెట్టె, టపాపెట్టె
letters: అక్షరాలు, ఉత్తరాలు, లేఖలు
letters of credence: అధికార పరిచయ పత్రాలు
letters of credit: పరపతి పత్రాలు
letters of introduction: పరిచయ పత్రాలు
letters patent: ఉన్నతన్యాయస్థాన అధికార పత్రాలు
letters patent appeal: లెటర్సు పేటెంటు అప్పీలు, అధికారపత్రం ననుసరించి అప్పీలు
let: up: వదలివేయు
levant: అప్పులు తీర్చకుండా పారిపోవు
levanter: బాకీలు చెల్లించకుండా పారిపోవు
levee: కరకట్ట, కట్టవ, నది పొంగి పొరలకుండ వేయు కట్ట
level: తలం, ప్రమాణం, మట్టం, స్థాయి
level crossing: లెవెల్ క్రాసింగు, రైలుపట్టాల అడ్డుదారి
level of administration: పరిపాలన స్థాయి
level of nutrition: పౌష్టిక ప్రమాణం
level of prices: ధరల స్థాయి
levelling: చదును చేయు, మట్టం చేయు, సమానంచేయు. ఉదా. ఆదాయాలు
lever: మీట, లీవరు
leviable: పన్ను వేయతగిన, విధించతగిన, ఆరోప్య
levity: చులకన, తేలిక
levied: ఆరోపిత, వేసిన, విధించిన
levitical degrees: అవివాహ్యవర్గాలు, వివాహమాడతగని వావి వరుసలు

levitical degrees: వివాహ నిషిద్ధ తరాలు
levy: to raise or collect, as by assessment, execution/other legal process. వసూలు చేయు, అమలు జరిపి వసూలు చేయు, సైన్యం వగైరా కూర్చు
levy: ఆరోపణం వేయుట, విధించుట,వసూలు
levy a tax: పన్ను విధించు
levy system: వసూలు పద్దతి
levying war: విప్లవం / తిరుగుబాటు చేయుట
lewd: నీచమైన, అసభ్యకరమైన
lex: a law. న్యాయం
lex domicilli: the law of domicile. స్థిరనివాస శాసనం
lex loci: the law of the place. స్థానగత న్యాయం
lex loci contractus: the law of a place where a contract is made. స్థానగత న్యాయం
lex loci delictus: the law of a place where the crime took place. అపరాధ స్థాన గత న్యాయం
lexicographer: నిఘంటుకారుడు, శబ్దకోశకారుడు
lexicography: నిఘంటు రచనం, శబ్దకోశరచనం
lexicology: నిఘంటునిర్మాణ శాస్త్రము
lexicon: నిఘంటువు, శబ్దకోశం
liabilities by endorsement:బరాతం ద్వారా బాధ్యతలు
liabilities lawfully incurred: న్యాయంగా ప్రాప్తించిన బాధ్యతలు
liability: జవాబు దారీతనం
liability: బాధ్యత, ఉత్తర దాయిత్వం
liability: బాధ్యత
liable: బాధ్యత గల, ఉత్తరదాయి
liable to: బాధ్యుడగు, ఉత్తరదాయియగు
liable to attachment: జప్తు కాదగిన
liaise: మధ్యవర్తిత్వము చేయు
liasion: అనుసంధాయక,
liaison officer: మధ్యవర్తి అధికారి

liar: అబద్ధాలు చెప్పు వ్యక్తి
libelist: పరువునష్టము, దూషణపత్రిక
libel: నిందాలేఖనం
libellous matter: నిందాత్మక విషయం/లేఖనం
liberal: ఉదార, ధారాళ
liberal arts: లలితకళలు, వికాసకళలు
liberal construction: సంకుచితం గాని అన్వయం, అసంకుచితాన్వయం
liberal education: బుద్ధివికాస విద్య
liberal interpretation: అసంకుచిత వ్యాఖ్యానం, ఉదార వాఖ్యానం
liberality: ఉదారత్వము, దాతృత్వము
liberalism: principles of the liberal party. ఉదారవాదం
liberate: విముక్తం చేయు, విడిపించు, విమోచన చేయు, విముక్తి చేయు
liberated: విముక్త, విడిపించిన
liberation: విముక్తి, విడిపించిన, liberty. స్వేచ్ఛ, freedom. స్వాతంత్ర్యం, licence. లైసెన్సు, అనుజ్ఞ, exemption.మినహాయింపు
liberationalism: principles or theories of those
opposed to a state church. చర్చి స్వాతంత్ర్యవాదం
liberty: స్వేచ్ఛ, absolute~. సంపూర్ణ స్వేచ్ఛ, civil~. సివిలుస్వేచ్ఛ, పౌరస్వేచ్ఛ, వ్యావహారికస్వేచ్ఛ, individual~. వైయక్తిక స్వేచ్ఛ, వ్యకిగతస్వేచ్ఛ, natural~. నైసర్గికస్వేచ్ఛ, personal~. స్వేచ్ఛవ్యక్తి, వ్యక్తి స్వేచ్ఛ, political~. రాజకీయస్వేచ్ఛ
liberty of franchise: ఎన్నికస్వేచ్ఛ
liberty ofspeech: వాక్ స్వాతంత్ర్యం
liberty of the press: free right of publishing books, etc. ముద్రణ, పత్రికాస్వాతంత్ర్యం
liberty of thought: ఆలోచనా స్వాతంత్ర్యం
liberty of worship: ఆరాధనా స్వాతంత్ర్యం
library: గ్రంథాలయం
library committee: గ్రంథాలయసంఘం
liberate: విడుదల చేయు, స్వేచ్ఛనిచ్చు
liberation: స్వేచ్ఛ, విడుదల

liberty: స్వేచ్ఛ
libidinal: కామేచ్ఛ సంబంధ
libido: కామవాంఛ
librarian: గ్రంథాలయాధికారి
licence: అనుమతి, అనుజ్ఞ, విచ్చలవిడి
licence for occupation: ఉపజీవిక అనుజ్ఞ
licenced: అనుజ్ఞప్త, అనుమతి పొందిన
licenced dealers: అనుజ్ఞప్తవ్యాపారులు, అనుమతి పొందిన వ్యాపారులు
licenced hawker: అనుజ్ఞప్త వీధి బేరగాడు,
licenced plumber: అనుజ్ఞప్త కొళాయిల మరమ్మతు వ్యక్తి
licenced victualler: అనుజ్ఞప్త, ఆహార పదార్థ విక్రేత
licences: అనుజ్ఞలు, లైసెన్సులు
licenciate: one who has a licence to practise a profession especially one granted by a university or a degree conferring body. సనదుదారు, సనదు పొందినవాడు, విశ్వవిద్యాలయ పట్టా పొందినవాడు
license fees: లైసెన్సు ఫీజు
license: అనుమతి
licensee: అనుజ్ఞప్తుడు, లైసెన్సుపొందినవాడు,
licenser: అనుమతి ఇచ్చువారు
licentiate: అధికారికంగా అనుమతి పొందినవారు
licensor: అనుజ్ఞాదాయకుడు, అనుజ్ఞాత,అనుమతి దాత
licentious: స్వైర, విచ్చలవిడి
licentious: విశృంఖల, స్వేచ్ఛాచారి
licentiously: స్వైరంగా, విచ్చల విడిగా
licentiousness: స్వైరవర్తనం,విచ్చలవిడితనం
licit: అనిషిద్ధ, నిషిద్ధం కానిది
licitly: న్యాయబద్ధంగా గుర్తింపబడిన
licitum: lawful. న్యాయమైన
lie: అసత్యం, to lie in wait, to lie in ambush. పొంచియుండు

lie. అబద్ధం, కల్ల, అనృతం, అసత్యం
liege: loyal; faithful. స్వామిభక్తి గల
lien: law. లీను హక్కుక, పరవస్తు ధారణాధికారం
lien: లీను హక్కు, ధారణాధికారం, attorney's lieముక్త్యారు ధారధికారం, bankers lieబ్యాంకరుధారణాధికారం, common law lieకామన్ లా ధారణాధికారం, equitable lieసమధర్మధారణాధికారం, general lieసామాన్య ధారణాధికారం, maritime lieసముద్ర ధారణాధికారం, particular lieప్రత్యేక ధారణాధికారం, printer's lieముద్రాపక ధారణాధికారం, statutory lieశాసనగత ధారణాధికారం
lien on appointment: ఉద్యోగం పైనలీను, ధారణాధికారం
lien on title deeds: హక్కుమూలాల పైన లీను, ధారణాధికారం, హక్కు పత్రాలపైన ధారణాధికారం
lieu of, in: ఆస్థానంలో, వానికి బదులుగా
lieutenant: army. సేనా, లెఫ్టినెంట్, ప్రగౌల్మిక, royal navy. నావిక, captain (army). సైనిక, కెప్తాను, navy. నావిక,
lieutenant colonel (army): లెఫ్టినెంట్ కర్నల్, ప్రసేనాని
lieutenant governor: లెఫ్టినెంట్ గవర్నరు, ఉపరాజ్యపాలకుడు
lieutenant governor in council: సభాయుతుడైన ఉప రాజ్యపాలకుడు
life: ప్రాణం, జీవితం
life annuity: యావజ్జీవ వార్షికం, జీవిత పర్యంత వార్షికం
life assurance: జీవితా బీమా
life assurance business: జీవిత బీమా వ్యాపారం
life assurance policy: జీవిత బీమా పట్టా
life convict: యావజ్జీవ శిక్ష
life imprisonment: జీవనకాల ఖైదు
life belt: రక్షక పటకా
lifeboat: రక్షక నౌక
life bouy: లైఫ్ బోయ్, రక్షక ప్రవ, తేల్చి వుంచు పరికరం, ఈతతెప్ప
life cycle: జీవితచక్రం
life employment: యావజ్జీవ ఉద్యోగం
life estate:జీవిత పర్యంత సంపద, జీవిత కాల ఆస్తి హక్కు

life history: జీవిత చరిత్ర
life insurance: జీవిత బీమా
life insurance company: జీవిత బీమా కంపెనీ
life land: land held for the term of a life / lives. జీవిత కాలభూమి, జీవితాంతం స్వాధీనంలో ఉండు భూమి
life of an asset: ఆస్తి యొక్క జీవిత ప్రమాణం
life office: జీవిత బీమా ఆఫీసు / కార్యాలయం
life policy: జీవిత బీమా పట్టా, జీవిత బీమా పాలసీ
life saving appliances: జీవరక్షక సాధనాలు
life sentence: a sentence of imprisonment for one's term of life. యావజ్జీవ ఖైదు
life table: జీవిత ప్రమాణ పట్టిక
life tenant: జీవితకాలపు కౌలుదారు
life tenure: జీవితకాలపు కౌలుదారీ
lifetime: జీవితకాలము
life interest: జీవిత ఆసక్తి
lifeboat service: రక్షక నౌకా సేవ
lifeless: నిర్జీవ, ప్రాణరహిత
life like: జీవకళ ఉట్టిపడు,ప్రాణి సదృశం
life long: యావజ్జీవిత
lifetime: జీవితకాలం
lift: లిఫ్టు, ఎత్తు, ఉద్ధరించు
lift irrigation scheme: ఎత్తిపోతల పథకము
ligate: బంధనం, కుట్లు వేయు
lifting: ఎత్తుట, ఉద్ధరించుట
ligeance allegiance: భక్తి, విశ్వాసం
lighterage: తేలికబరువుల మోత కూలి
lightening strike: ఉరుము పడుట
light: వెలుతురు, కిటికీ, ప్రకాశం, కాంతి, తేలిక, లఘు
light artillery: శతఘ్నులు

light charges: దీప గృహ వ్యయాలు, చార్జీలు
light dues: దీపగృహ చార్టీలు
light energy: ప్రకాశశక్తి, కాంతిశక్తి
light house: దీపగృహం
light ship: దీపనౌక
light tractor: తేలిక ట్రాక్టరు
light weight: తేలిక (బరువు)
lighten: బరువు తగ్గించు
lightening: తేలిక పరచు, బరువు తగ్గించు
lighter: వెలిగించునది, జ్వాలకం
lighterman: దోనెపడవవాడు
lighting: ప్రకాశం, ప్రకాశనం, దీపం వెలిగించు
lighting and heating charges: వెలుతురు, వేడిమి చార్టీలు, ప్రకాశన, తాపన వ్యయాలు
lighting charges: ప్రకాశన వ్యయాలు, దీపపు ఖర్చులు
lightning: మెరుపు, పిడుగు
lightning insurance: పిడుగుపాటు/అశనిపాత బీమా
like: విధం, వలె, సదృళ, సమాన, వంటి
likeable: ఇష్టపడదగిన
like amount: అంత మొత్తం, సమానమైన మొత్తం
like another: అన్య సదృశం
like effect:అట్టి ప్రయోజనం/ఫలితం, సదృశ ప్రభావం
like manner, in: ఆ రీతిగనే
like punishment:అటువంటి దండనం, సదృశశిక్ష
likelihood: బహుశః, సంభావ్యత
likely: బహుశః, సంభవత
likeminded: భావస్వారూప్యము గల
likely to arise: ఉత్పన్నం కావచ్చును, సంభవింపవచ్చును
likeness: similarity. పోలిక, సాదృశ్యం
likewise: ఆ రీతిగానే, అట్లే

limb: అవయవం
lime: సున్నం
lime kiln: సున్నపు బట్టి
limestone: సున్నపురాయి
limewater: సున్నపు నీరు
limit: అవధి, పరిమితి, హద్దు, సీమ
limitation: కాల పరిమితి, గడువు, అధికార పరిమితి, కాలపరిమితి, కాలావధి
limitation: కాలదోషం, కాలపరిమితి, పరిమితి
limitation act: కాలదోష చట్టం, కాలపరిమితి చట్టం
limitation of suit: వ్యాజ్యానికి కాలదోషం
limited: పరిమితి, లిమిటెడ్
limited by law: న్యాయపరిమితం, న్యాయంచే పరిమితం
limited coinage: నాణెపు ద్రవ్యం
limited company: లిమిటెడ్ కంపెనీ, పరిమితి కంపెనీ
limited guarantee company:మిత గ్యారంటీ సంస్థ
limited interest: పరిమిత స్వత్వం, హక్కు
limited jurisdiction: పరిమిత అధికార పరిధి
limited legal tender: పరిమిత చలామణి ద్రవ్యం, పరిమిత న్యాయ సమ్మత ద్రవ్యం
limited liability: పరిమిత బాధ్యత
limited liability company: పరిమిత బాధ్యత కంపెనీ
limited owner: పరిమిత యజమాని
limited monarchy: పరిమితి రాజరికం
limited option: పరిమిత స్వేచ్ఛ
limited/restricted interpretation: పరిమిత వ్యాఖ్యానం/ అన్వయం
limited partner: పరిమిత భాగస్వామి
limited partnership: పరిమిత భాగస్వామ్యం
limited supply: పరిమిత సరఫరా
limits: హద్దులు
limitless: అవధిలేని, హద్దులేని

limits aforesaid:పైన చెప్పిన హద్దులు,పూర్వోక్త హద్దులు
limits of the ordinary original civil jurisdiction: సామాన్య మౌలిక వ్యావహారిక పరిధి హద్దులు
line: వంశం, వంశానుక్రమణిక, a thread, cord. దారం, గొట్టం మార్గం, రేఖ, గీత, పంక్తి, వరుస, శ్రేణి, వాహన శ్రేణి, యానశ్రేణి, బండ్లవరుస, పడవల వరుస
line of ascent: పూర్వజ పరంపర
line of communications: రాకపోకల/సమాచార మార్గం, సంచారమార్గం
line of descent: వంశజ పరంపర
line of duty: కర్మవ్యక్రమం, కరవ్యంలో నున్న
line of navigation: నౌకాయన మార్గం
line of supply: సరఫరా మార్గం
lineage: వంశావళి, వంశపరంపర, వంశక్రమం
lineal: వంశ పరంపరాగత, వంశ పారంపర్య
lineal and collateral heirs: వంశ పరంపరాగత, పార్శ్విక వారసులు, వంశ పారంపర్య,
lineal ascendant: సరళమైన ఆరోహణ/ ఎదుగుదల
lineal consanguinity:వంశ పరంపరాగత రక్తసంబంధం
lineal descendant: వంశ పరంపరాగతుడు
lineal descent: వంశ పారంపర్యం
lineal heirs: వంశ పరంపర వారసులు
lineal kinsmen: బంధువులు
lineally: వంశ పారంపర్యంగా
line of argument: వాదనా సరళి
line of authority: ఆధిపత్య విధానము
lineally descended: వంశ పరంపరాను గతం
liner: ఒక మార్గంలో సక్రమంగా ఒకే ఆధిపత్యం కింద నడుచునట్టి నౌకలు / విమానాలలోఒకటి
lingua: భాష
linguist: బహు భాషాకోవిదుడు
lingulstic state: భాషా ప్రయుక్త రాష్ట్రము
linguistics: భాషాశాస్త్రం
link: లింకు, మెలిక, అనుసంధానం, సంబంధం, కలుపు, అనుసంధాన పరచు

linked file: వెంట ఉంచబడిన కవిలె / దస్త్రం
liquid: ద్రవం / ద్రవరూప
liquid assets: ద్రవ్యతుల్య / ఆస్తి
liquid security: ద్రవ్యతుల్య, సెక్యూరిటీ, హామీ
liquidate: నిర్ధారించు, సమాప్తి చేయు
liquidated: నిర్ధారిత,సమాప్త
liquidated damages: పూర్వ నిర్ధారిత నష్టపరిహారం
liquidated demand: నిర్ధారిత డిమాండు
liquidation: సమాప్తి
liquidator: లిక్విడేటరు, సమాపకుడు
liquidity: ద్రవత్వం
liquify: ద్రవీకరించు
liquor: మద్యం, సారా
liquor shop: మద్యశాల, పానశాల
lis: a suit action.వ్యాజ్యం, దావా
lis pendens: a pending suit. అవలంభిత వ్యాజ్యం, లంబిత వ్యాజ్యం, వ్యాజ్యమధ్యస్థితి, దావా జరుగుచుండగా, resjudicata. పూర్వ నిర్ణయం, note. నిర్ణయం, notice. గమనిక, సూచన, నోటీసు
list: పట్టికలని కెక్కించు, జాబితాలో చేర్చు, roll. పట్టి, సూచి, catalogue. క్యాటలాగు, సూచి, జాబితా, register. రిజిస్టర్
list of business: కార్యపట్టిక
list of prices: ధరల పట్టీ, ధరల
list of writings: గ్రంథపట్టిక
lister: పట్టిక కూర్చు వ్యక్తి, జాబితా లేఖరి
listing: పట్టిక రాయు, జాబితా రాయు
lite pendente: వ్యాజ్య కాలీన, వ్యాజ్య కాలిక
literal interpretation: శబ్దాధార వ్యాఖ్యానం
literacy: అక్షరాస్యత, చదువుకున్నవారు
literal: భావపరమైన

literal meaning: పదపు అర్థము
literary: సాహిత్య సంబంధ
literary and artistic work: సాహిత్య, కళల సంబంధ పని
literary language: సాహిత్య / వైజ్ఞానిక భాష
literary or scientific institution: సాహిత్య వైజ్ఞానిక సంస్థ
literary property: సాహిత్య విషయక స్వత్వం, copyright. కాపీరైటు, గ్రంథస్వామ్యం
literary work: సాహిత్యగ్రంథం,స్వతంత్ర సాహిత్య రచన
literatim: అక్షరాస్యత
literature: సాహిత్యం
lithograph: శిలా ముద్రణం చేయు
litigant: పేచీలకోరు, తగాదాల మారి
lithography: శిలాముద్రణం
litigate: వ్యాజ్యమాడు
litigated: వ్యాజ్యమాడిన
litigating under the same title: ఆ హక్కుమూలం కిందనే వ్యాజ్యమాడుట
litigation: వ్యాజ్యం, దావా
litigious: addicted to litigation.వ్యాజ్యాల కోరు, కోర్టు పక్షి, వ్యాజ్యగ్రస్తమైన
litigious right:వ్యాజ్యగతస్వత్వం,వ్యాజ్యసంపాద్య స్వత్యం
litterateur: సాహితీవేత్త, పండితుడు
litter: మేనా, పల్లకి, తృణశయ్య, గడ్డిమెత్త
little more or less: కొంచెం హెచ్చు / తక్కువ
littoral: తీరగత, సముద్ర తీరం దగ్గర
live: to be alive, to have life. బ్రతికియుండు, జీవితంతోనుండు, to be maintained in life. ఆధారపడి బ్రతికియుండు, to dwell, to reside. నివసించు
live apart: విడిగా నివసించు
live assets, quick assets: త్వరగా అమ్మగల ఆస్తి, సులభ విక్రయ ఆస్తి
livelihood: జీవిక, జీవనోపాధి
livelong: దీర్ఘకాలము జీవించు
liver: లివరు, యకృతు, కాలేయం

livery: దవాలీ, దుస్తులు
livery: the act of delivering legal possession of property. ఆస్తి సమర్పణం
livery of seisin: ఆస్తి సమర్పణ
livery stable: అశ్వశాల
livery stable keeper: అశ్వశాల పాలకుడు
lives in being: జీవించియున్న వారు అనుసూచన
livestock: జీనధనం, పశుధనం
livestock farm: పశు క్షేత్రం
livestock inspector: పశుక్షేత్ర పరీక్షకుడు,తనిఖీ ఉద్యోగి
livestock insurance: పశుధన బీమా
livestock officer: పశుధన అధికారి
livestock supervisor: పర్యవేక్షకుడు
live wire: విద్యుతు ప్రవహించుచున్న తీగ
living: జీవిక, జీవించియున్న, సజీవ
living being: ప్రాణి, సజీవ వ్యక్తి
living child: సజీవ శిశువు, ఉదా. గర్భస్థశిశువు
living in adultery: వ్యభిచారంలోనున్న
living stream: సంతత ప్రవాహం
living wage: జీవనభృతి, జీవించుటకు సరిపడు వేతనం
living, not dead: ప్రజ్వలించుచున్న, మండుచున్న, electrically charged. విద్యుత్ సహితం
L. L. B.: bachelor of laws: ఎల్. ఎల్. బి. , న్యాయశాస్త్ర పట్టభద్రుడు
lawfully: న్యాయంగా
load: భారం, బరువు, బరువు వేయు, సరుకు ఎక్కించు
loaded arm: మందు గుండు సామాను / తోటాలుగలఆయుధం
loaded gun: తోటా, మందుగుండు, దట్టించిన తుపాకీ
loading: ఎక్కించు, నింపు, మందు దట్టించు
loading charges: లోడింగు చార్జీలు, ఎక్కింపు చార్జీలు
loading place: సరుకులు నింపు స్థలం
loading point: ఎక్కింపు స్థానం

loaf: రొట్టె ముక్క

loafer: idler. సోమరిపోతు, dropout. చదువు మధ్యలో మానినవాడు, good for nothing. ఎందుకూ పనికి రానివాడు

loan: బాకీ, debt. రుణం, deposit. డిపాజిటు, నిక్షేపం, capital loaక్యాపిటల్ లోను, పెట్టుబడి రుణం, private loaప్రయివేటు వ్యకిగతరుణం, public loaపబ్లిక్ రుణం, రాజ్య సార్వజనిక రుణం

loan and advances: బాకీలు అడ్వాన్సులు

loan and advances bearing interest: వడ్డీగలలోను, బాకీలు, అడ్వాన్సులు

loan at call and short notice: అడిగినప్పుడు, స్వల్ప నోటీసు పైన, తీర్చవలసిన బాకీ

loan at short notice: స్వల్పనోటీసుపై తీర్పు బాకీ

loan company:రుణాల సంస్థ, బాకీలిచ్చు కంపెనీ

loan for exchange: వస్తు వినిమయ రుణం

loan for money: ద్రవ్య రుణం

loan: రుణం. అప్పు

loanee: అప్పు తీసుకొనువాడు

loath,loth:: ఇష్టములేని, అంత శ్రద్ధలేని, వ్యతిరేకత గల

loaning out: బాకీలిచ్చు, లోను జారీచేయు

loans: బాకీలు, రుణాలు

lobby: to address or solicit members of a legislative body in the lobby or elsewhere as before a committee with legislation.లాబీ చేయు, తమ పక్షానికి తిప్పుకొను గోష్ఠి ప్రయత్నాలు, to urge or procurethe passage of a bill, measure etc. by lobbying; also to influence or persuade a legislator by lobbying. లాబీచేయు, తమపక్షాన ఓటు చేయుమని గోష్ఠి ప్రయత్నం చేయు

lobby: లాబీ, గోష్ఠిప్రదేశం

lobby member: is a person who frequents the lobby of a house for the purpose of influencing measures thereinpending. లాబీ మెంబరు, గోష్ఠిసభ్యుడు, శాసనసభ్యుల అభిప్రాయంపై ప్రభావం వేయుటకు ప్రయత్నించు వ్యక్తి

lobby services: గోష్ఠిసపర్యలు, అనేక ఉపాయాలచే గోష్ఠిలో ప్రయత్నం చేయుట

lobbyist: లాబీ చేయువాడు, గోష్ఠినిర్వాహకుడు

lobbyman: one who works as attendant or porter in a lobby. లాబీపరిచారకుడు, గోష్ఠి పరిచారకుడు
local:. స్థానిక
local act of parliament:పార్లమెంటు స్థానిక చట్టం
local action: స్థానికచర్య
local administration: స్థానిక పరిపాలనం
local agent: స్థానిక ఏజెంటు
local allegiance: స్థానిక అభిమానం, స్థానికవిశ్వాసం
local amendments: స్థానిక సవరణలు
local area: స్థానిక ప్రదేశం
local assessment: స్థానిక పన్నుల మదింపు
local authorities: స్థానికాధికారులు
local authority:. స్థానికాధికారం, స్థానిక అధికృతం
local board: లోకలు బోర్డు, స్థానిక పరిపాలక మండలి
local body:. స్థానిక సంస్థ
local cantonment board: స్థానిక కటక మండలి, స్థానిక కంటోన్మెంటు బోర్డు
local commissioner: స్థానిక కమీషనరు
local corps: స్థానికదళం
local courts: స్థానిక న్యాయ స్థానాలు
local custom: స్థానికి ఆచారము
local candidate: స్థానిక అభ్యర్థి
local delivery: స్థానిక బట్వాడా
local division: స్థానిక విభాగం
local editor: స్థానిక సంపాదకుడు
local election: స్థానిక ఎన్నిక
local finance: స్థానిక ద్రవ్య, ఆర్థిక ఉపాయాలు
local fund: స్థానిక నిధి
local fund accounts: స్థానిక నిధి, లెక్క, అకౌంట్లు
local government: స్థానిక ప్రభుత్వం, స్థానిక పరిపాలక సంస్థ

local government board: స్థానిక ప్రభుత్వ మండలి, స్థానిక పరిపాలక మండలి
local improvement: స్థానిక అభివృద్ధి
local influence: స్థానిక ప్రభావం, స్థానిక వశ్యత
local inspection: స్థానిక పరీక్షణం, స్థానిక తనిఖీ
local investigation: స్థానిక దర్యాప్తు
local investigation report: స్థానిక దర్యాప్తు నివేదిక
local jurisdiction: స్థానికాధికార పరిధి
local law: స్థానిక న్యాయం
local legislature: స్థానిక శాసనమండలి
local limits: స్థానిక అవధులు, స్థానిక హద్దులు
local meeting: స్థానిక మీటింగు, స్థానిక సమావేశం
local option: స్థానిక వైకల్పికాధికారం
local option law: స్థానిక వైకల్పిక న్యాయం
local/ overseas allowance: స్థానిక/సముద్ర యాన భత్య ఖర్చులు
local partner: స్థానిక భాగస్వామి
local procurement: స్థానిక సేకరణ
local purchases: స్థానిక క్రయాలు, కొనుగోళ్లు
local purpose: స్థానిక ప్రయోజనం
local rate: స్థానిక రేటు / పన్ను
local rate advice: స్థానిక ధరల సూచన
local resolution: స్థానిక తీర్మానం
local rules: స్థానిక నియమాలు
local self - government: స్థానిక స్వపరిపాలనం
local staff: స్థానిక సిబ్బంది
local statutes: స్థానిక చట్టాలు
local tax: స్థానిక పన్ను, స్థానిక శుల్కం
local taxation: స్థానిక పన్ను విధింపు
local venue: జూరీ సమావేశ స్థానం, స్థానిక సంఘటన జరుగుచోటు
localism: affection for a particular place. స్థానిక అభిమానం

locality: వాడ, ప్రదేశం, స్థానం, వాడ, బస్తీ
local jurisdiction: స్థానిక పరిధి
local language: ప్రాంతీయ భాష
local law: స్థానిక చట్టము
local tax: స్థానిక పన్ను
local usage: స్థానిక వాడకము
local usage of custom: స్థానికవాడుక ఆచారము
localization of industries: పరిశ్రమల స్థాన ప్రతిష్టాపనం
localization, localize: స్థాన ప్రతిష్ఠితం, ప్రత్యేక స్థాన ప్రతిష్ఠాపనం
localized: ప్రత్యేక స్థాన ప్రతిష్ఠితం
localized industries: స్థానప్రతిష్టిత పరిశ్రమలు
locate: to designate the site or place of. స్థాననిద్దేశం, to let out by location.స్థాననిర్దేశం చేసి అద్దె కిచ్చు
location: స్థితి, స్థానం. బాడుగకిచ్చుట
location plan: స్థాననిర్దేశ ప్లాను
lock: లాకు, తాళం
lock up: నిర్బంధం చేయు, ఖైదుకొట్టులో ఉంచు, లాకపు చేయు, quarantine. క్వారంటైను చేయు, రోగనిరోధపు నిర్బంధంలో పెట్టు
lock up: నిర్బంధం, ఖైదుకొట్టు
locked harbour: భూ పరివేష్టిత రేవు, పట్టణం
locking up: the jury. నిర్ణయ మొసగు వరకు జూరీని బయటకు రానివ్వకుండుట
lock out (cf. strike): తాళాబంది, పని బందు, సమ్మె
lock up: బంధించు, నిర్బంధించు
loco parentis: స్థానిక సంరక్షకుడు
locomobile: లోకో చలనయంత్రం, రైలువగైరా
locomotion: moving from place to place; progressive movement; travel. లోకో చలనం
locomotive: లోకో చలన సంబంధం
locus: స్థానము

locus sigili: the place of the (l. s.): ముద్రాస్థానం, సీలు వేయుచోటు
locus standi: place of standing. అధికారస్థానం, తాహతు, a right to appear in a
locust: మిడుతల దండు
lodeman (pilot): కర్ణధారి, చుక్కానివాడు
lodemanage: కర్ణధారి, చుక్కానికేవు
lodes: ముడి ఖనిజరేఖ, గైరికధాతురేఖ, కొండ ఖనిజం
lodge: వసతిగృహం, మకాం, వసతి గృహం నుండు, మకాం చేయు, complaint. ఫిర్యాదు, దాఖలు చేయు, నేల వ్రాలు
lodger: వసతి గృహనివాసి, మకాం దారు
lodging allowances: వసతి భత్యాలు, అలవెన్సులు
lodging house: వసతిగృహం, నివాసగృహం
lodging of claim: క్లెయిం దాఖలు చేయు
lodging a complaint: ఫిర్యాదు చేయటం
lodgings:వసతులు, మకాములు, apartments. గదులు
lofty: భారీ, పెద్ద, ఎత్తయిన, ఉత్తమ, హుందాతనముగల
log book: వాహనరవాణా వివరాల పుస్తకము
loggerhead: మూర్ఖుడు, బుద్ధిహీనుడు
log: a heavy piece of wood. మొద్దు, దుంగ, వేగగతి వివరణం, ఓడయొక్క, నౌకావేగ గతివివరణ
log book: daily progress of a ship. నౌకాయాన వివరణ, నౌకాగమన వివరణ పుస్తకం, ఫ్యాక్టరీ వగైరాల దినచర్య పుస్తకం
log measure: దుంగకొలత, కలపకొలత
log: మొద్దు, పెద్ద కొయ్య
logic: తర్కం, అనుమానం, హేత్వాభాసం, ఆభాసం
logical: సహేతుకం, తర్క యుక్తం
logically: తార్కికంగా
logogram: సంక్షిప్తలిపి సంకేతము
logical relevancy: తార్కిక సంగతత్వం
logistics: సైనిక నివాస తంత్రం, సైనిక వసతి తంత్రం
loiter: తారటలాడు

lonely: ఒంటరిగా
long: దీర్ఘ
longanimity: దీర్ఘాయువు
long bill: దీర్ఘకాలికబిల్లు, వినిమయ పత్రం, హుండీ
long exchange: దీర్ఘకాలిక వినిమయం
long period market: దీర్ఘకాలిక మార్కెటు
long range: దీర్ఘకాలిక, దూరం పోవు
long rate: దీర్ఘకాలిక ధరలు
long title: పెద్ద పేరు, దీర్ఘ శీర్షిక, దీర్ఘనామం
long voyage: దూరప్రయాణం
long, continual and peaceable enjoyment: దీర్ఘంగా/నిరంతరంగా/శాంతియుతంగా అనుభవం
longevity: long duration of life. దీర్ఘాయుర్దాయం, a length of life. ఆయుఃప్రమాణం
longitude: రేఖాంశ
longitudinal plan: రేఖాంశ ప్లాను
longitudinal section: రేఖాంశ విభాగం
long sighted: దూరదృష్టిగల
(long term) credit: దీర్ఘకాలిక పరపతి
finance: దీర్ఘకాలిక ద్రవ్యపద్దతి
rate of interest: దీర్ఘ కాలిక, వడ్డీరేటు
fluctuations: దీర్ఘకాలిక హెచ్చుతగ్గులు
imprisonment: దీర్ఘకాలిక జైలు/ ఖైదు
lease: దీర్ఘకాలిక కౌలు
loan: దీర్ఘకాల రుణము
changes: దీర్ఘకాలిక మార్పులు
looby: అమాయకుడు, మూర్ఖుడు
look out: వెదుకు, వెతకటం
loop: hole: కన్నము, రంధ్రము,కంత
look: చూడు, దర్శనం, చూపు

loom: మగ్గం, hand loom. చేమగ్గం
loose: not fastened. వదులు, విడిగా, కట్టివేయక యుంచిన, free from bonds. విముక్త, disconnected,random. సంబంధం లేని, అసంబద్ధ, dissolute, immoral, lewd. భ్రష్ట, అవినీతికరమైన, wanting in restraint. నిగ్రహంలేని
loose character: భ్రష్టశీల, చెడునడవడిగల
loose conduct: భ్రష్టాచారం, చెడు నడవడి
loose morals: కఠినముకాని విలువలు
loose leaf ledger: విడికాగితాల ఖాతా
loose leaves: విడి కాగితాలు
loose tools: విడి పనిముట్లు
loose woman: వ్యభిచారిణి
loot: దోచుకొను, దొంగిలించు
loquacious: తక్కువ
lop: ఛేదించు
lord: లార్డు, ప్రభువు
lordship: ప్రభువు
lore: జ్ఞానము, సంప్రదాయము, బోధనలు
lose: to miss from one's possession. నష్టపడు, be deprived of. కోల్పోవు, to suffer loss through the death or removal of. నష్టపడు, to fail to gain or wiఓడిపోను, to wander from, to go astray from. దారితప్పు
loss: నష్టం, క్షతి
loss of sight: దృష్టినష్టం, అంధత్వం
loss in transit: రవాణాలో నష్టము/ పోగొట్టుకోవటం
loss in profits: లాభాలలో నష్టము
lost: నష్టపోయిన, నష్టమైన
lost bill: నష్టమైన బిల్లు, పోయిన బిల్లు
lost goods: పోయిన వస్తువులు
lot: a group of articles offered as an item for sale. లాటు, మొత్తం
lot/luck: అదృష్టం, తలవ్రాత, లలాటరేఖ

lot money: a charge made by an auctioneer for each lot of goods sold by him. లాటు కింతయని ఇవ్వవలసిన మొత్తం
lots: చీట్లు వేయుట, drawing of lots. లాటరీలో వలె,
lottery: లాటరీ, prize: chit. లాటరీ, బహుమతి చీటి, wager. పణం, పందెం, betting. జూదం పందెం
lottery office: లాటరీ ఆఫీసు
loudspeaker: లౌడ్ స్పీకరు, ధ్వనివిస్తారకం
lounge: విశ్రాంతి గది, కూర్చొను గది
lour: కోపంతో చూచు
low brow: చిన్న నుదురు
low bombing ( ): నేలబారు బాంబులు వేయటం
low: నిమ్న, నీచ, స్వల్ప, depressed, dejected. ఖిన్న, దిగులు గల
low tide: సముద్ర అలల పోటు
low water mark: దిగువ నీటిమట్టం
low water: low tide: పాటు, నీటితీత
lower: క్రింది, నిమ్న, అవరం
lower grade: దిగువ రకము
lower court: క్రిందికోర్టు,subordinate court. అధీన న్యాయస్థానం, inferior court. అవర న్యాయస్థానం
lower division clerk: లోయరు డివిజన్ గుమాస్తా, అవర విభాగ గుమాస్తా
lower exchange: నిమ్న వినిమయం
lower house: దిగువ సభ
lower income: తక్కువ ఆదాయం
lower house of legislature: మండలిలోని దిగువసభ
lower world (hell): నరకం
lowest: నిమ్నతం, తక్కువలో తక్కువ, అల్పతమ
lowest prices: కనిష్ట ధరలు
lowland: low lying country. పల్లపుభూమి, పల్లం
low land: పల్లపు నేల

low minded: అధమ ఆలోచనలు గల
loyal: విధేయమైన
loyalist: విధేయుడు, విశ్వసనీయుడు
loyalty: భక్తి విశ్వాసం, రాజ్యభక్తి, రాజభక్తి
lubricant: కందెన, చందు, స్నేహనం
lubricate: స్నేహనం చేయు, చందు వేయు
lubricating oil: మెత్తగా నడుపు తైలము, స్నేహనతైలం, కందెన చమురు
lubrication: స్నేహనం, కందెన
lubricator: స్నేహనకారి, కందెన వేయునది
lucid: స్వచ్ఛమైన
lucid interval: a temporary period of sanity between periods of insanity/delirium. సంధి, ఉన్మాద, విరామస్థితి, నిరున్మాద స్థితి, పిచ్చి /సంధి తగ్గిన మంచి స్థితి
luck: అదృష్టము lucky: అదృష్టం గల
lucky man: అదృష్టవంతుడు
lucrative: లాభకరమైన, civil law. acquired without a valuable deration.లాభసాటి సంపాదనం, సరియైన ప్రతిఫలం లేకుండా సంపాదించు
lucrative interest: లాభాకారియైన ప్రయోజనం
lucrative office: లాభకారమైన ఉద్యోగం
lucrative title: లాభకారియైన స్వత్వం
lucre: ధనం, లబ్ధి, ద్రవ్యలాభోద్దేశం
ludicrous: హాస్యాస్పదమైన, నవ్వులమారి
ludicrous blunder: అపహాస్యకరమైన పెద్ద తప్పు, వ్యాఘాతం
luggage: లగేజి, సామాను
luggage compartment (aviation): సామానుల గది (విమాన)
luggage van (rly.): సామానుల పెట్టె
lumber: timber, especially that sawed or split into boards, planks,staves. కోసిన కలప, కోత కలప
lumber wagon: లంబరు వాగను, కోతకలప వాగను
lump: ముద్ద, మొత్తం

lump of earth: మట్టిముద్ద
lump sum: ఒకే మొత్తం
lunacy: ఉన్మాదం, మానసిక అనారోగ్యం
lunar: చాంద్ర
lunar month: చాంద్రమాసం
lunatic: ఉన్మాదుడు, మానసిక రోగి
lunatic asylum: పిచ్చి ఆసుపత్రి
lure: ఆకర్షించు, ఎరవేయు
lurk: ఎదురుచూచు, తొంగిచూచు
lurking: ప్రచ్ఛన్న, దాగియుండు
lurking house trespass: ప్రచ్ఛన్న అక్రమ గృహప్రవేశం
lurking house trespass by night: ప్రచ్ఛన్నంగా రాత్రిపూట చేయు అక్రమ గృహప్రవేశం
lust: ఎదురుచూపు,తీవ్రకోరిక/ వాంఛ
lustily: గాఢవాంఛగా
lustful: విషయలోల
lustre: కాంతి
luxuries: భోగ వస్తువులు
luxury: భోగం
luxury goods: భోగ వస్తువులు
lying: పరుండి యున్న
lying about: ఉండుట, పడియుండుట
lying exposed in the open: బట్ట బయలున ఉండుట
lying in wait: పొంచియుండుట
lymph: లసిక, టీకారసి
lynch: చిత్రవధ చేయు,వధించు

M

M L A: a member of the legislative assembly. ఎం. ఎల్. ఏ, శాసనసభ్యుడు

macabre: chilling. చలికి గడ్డ కట్టించు, deathly.

ప్రాణాలు తీయునంతటి

mace: అధికారదండం

machination:artful design/plot: కుతంత్రం, కుట్ర

machine: మిషను, మర, యంత్రం, made యంత్ర నిర్మిత, మరచేత, చేయబడిన

machine: యంత్రం

machine shop: యంత్రశాల

machine tool: యంత్రపరికరం, మర పనిముట్టు

machinery: working parts of a machine: మెషినరీ, మిసనులు, యంత్రాంగం, యంత్ర భాగాలు, the means and appliances by which anything is kept in action or a desired result is obtained. సాధన సామగ్రి, యంత్రాలు, యంత్రసముదాయం

machinery of government: ప్రభుత్వయంత్రాంగం

machinist, machiner: యంత్ర కార్మికుడు, పనివాడు

macroscopic: కంటితో చూడగల, భారీ/సాధారణ

mad: ఉన్మత్త, మానసిక వ్యాధిగల

made: నిర్మిత, చేయబడిన

made absolute: పరిపూర్ణముగా చేయబడిన

made in that behalf: అందుకై చేసిన/నిర్మించిన

made known: తెలియ చేసిన

made to order: పురమాయింపు మీద చేసిన,ఆర్డరు ప్రకారం చేసిన

magazine: నియతకాలీన పత్రిక, మాగజైను, ఆయుధాగారం,భాండాగారం, భాండారంసంకీర్ణపత్రిక

magazine of explosives: ప్రస్ఫోటక, వస్తుఆగారం, పేలుడు వస్తు భాండారం

magician:గారడివాడు, ఇంద్రజాలికుడు,మాయాకారుడు,

magisterial: official, dictatorial. అధికారయుత, నిరంకుశ

magisterial enquiry: న్యాయమూర్తి విచారణ

magisterially: న్యాయమూర్తి పరంగా

magistracy: న్యాయమూర్తి పదవి, న్యాయ విచారణ చేసే అధికారం
magistrate: మేజస్ట్రేటు, న్యాయమూర్తి
magistrate court: మేజస్ట్రేటు న్యాయస్థానము
magna carta: ఆంగ్లేయుల ప్రాథమిక హక్కుల ప్రతం
magnet: అయస్కాంతం, సూదంటురాయి, చుంబకం
magnificent: wonderful. అద్భుతమైన, brilliant. ప్రకాశవంతమైన
magnify: పెద్దదిగా చూపు, పెద్దగా చూపు
magnetic: ఆకర్షక
magnetic effect: లోహాకర్షక ప్రభావం
magnetism: లోహా కర్షకత్వం
magnificence: వైభవం, శోభ, splendour. ఉజ్జ్వలత్వం, దివ్యత్వం, pop. ఆడంబరం
magnifying lens: భూతఅద్దం
magnitude: ప్రమాణం, size. సైజు,quantity. రాశి, పరిమాణం, extension. విస్తరణ, expansion. వ్యాప్తి, ప్రసారణ, మహత్వం, ప్రాధాన్యం
magnum: పెద్దదైన
maid: కుమారి, పడుచుపనిమనిషి, పని అమ్మాయి, పని చారిక
maiden speech: ప్రథమ ఉపన్యాసం
mail: మెయిలు, టపా
mail bag: మెయిలు/టపా సంచి
maim: వికలాంగుని చేయు, మూకాభినయం
main: ప్రధాన,ముఖ్య, ~book. ప్రధాన పుస్తకం,ముఖ్య పుస్తకం, ~branch. ప్రధాన శాఖ, ~channel. ప్రధానకాలువ, ~line. ముఖ్య మార్గం, ~observation.ప్రధానవాక్యం, చెప్పిన ముఖ్యాంశం, పరిశీలన, ~road. ముఖ్యరహదారి
mainly: ముఖ్యంగా, ప్రధానంగా
main sea high seas: సముద్ర మధ్యం, నడిసముద్రం
mainprise bail: బెయిలు, జామీను, జమానతు
mainstay: ప్రధానాధారం,ఆధారం
maintain: పోషించు, నిర్వహించు
maintain institutions: సంస్థలను నిర్వహించు

maintain order: శాంతిభద్రతలను కాపాడు
maintained: పోషించబడు
maintained by the state: రాజ్యంచే నిర్వహింపబడిన
maintenance: భరణం,పోషణ, నిర్వహణ, వ్యాజ్యప్రోత్సాహం, దావామద్దతు
maintenance allowance: నిర్వహణ భత్యము
maintenance of internal security act: అంతర్గత భద్రతా చట్ట నిర్వహణ
maintenance and repairs: నిర్వహణ, మరమ్మతులు
maintenance charges: నిర్వహణ ఖర్చులు
maintenance order: భరణపు ఉత్తరవు
maistri: మేస్త్రి, ముఖ్య కార్మికుడు
majesty: ఔన్నత్యము
majestic: ఠీవిగల, దర్జగల, హుందాగల, మహావైభవంగ
major: మేజరు, వయస్కుడు, ప్రధాన, ప్రధానఅక్షం, ముఖ్య, సేనాని
major district roads: జిల్లా ముఖ్య రోడ్లు
major forest produce:ప్రధాన అటవీ ద్రవ్యాలు, అడవిఫలసాయం
major general army: మేజరు జనరలు, ప్రసేనాపతి
major head: లెక్కలలోని ప్రధానశీర్షిక
major irrigation: భారీ నీటిపారుదల
major head of accounts: లెక్కల్లో ప్రధాన శీర్షకం, ముఖ్య పద్దు
major port: ప్రధాన రేవుపట్టణం, ముఖ్య రేవుస్థానం
majority: మెజారిటి వయస్కత, వ్యవహార వయస్సు, బహుసంఖ్య, బహుసంఖ్యాక
majority of corporation: పాలకసమిలో బహు సంఖ్యాక వర్గం
majority vote: బహు సంఖ్యాకుల ఓటు
make: చేయు, నిర్మించు, తయారుచేయు
make: believe: నమ్మకము కలిగించు
make good: బాగుచేయు, మంచివానిగా చేయు
make a condition: షరతు విధించు
make a contract: ఒప్పందం చేసికొను
make a false entry: దొంగపద్దు

make a will: విల్లు వ్రాయు, మరణశాసనం వ్రాయు
make an affirmation: ధ్రువీకరించు, ప్రతిజ్ఞ చేయు
make an application: అర్జీ పెట్టు, దరఖాస్తుచేయు
make an award: మధ్య వర్తి తీర్పుచెప్పు
make an oath: ప్రమాణం/శపథం చేయు
make an order: ఆదేశించు,ఉత్తరువు చేయు, to make arrangements. ఏర్పాట్లు చేయు
make good: భరీచేయు, చక్కచేయు
make promissory note payable to bearer on demand: అడిగినప్పుడు చెల్లించు షరతు వాగ్దాన పత్రము
make use of: ఉపయోగించు
make void: శూన్యంగా చేయు
maker: నిర్మాత, సృష్టికర్త, చేయువాడు
make- up. అలంకరణ
making: చేయుట
making a false document: దొంగ దస్తావేజు కల్పించు
making up: రుణపరిష్కరణ
making any law: ఏదైనా చట్టనిర్మాణము
makings: చేతలు
mala fide possessor: దురుద్దేశపు భుక్తదారుడు
mala fide purchaser: దురుద్దేశపు క్రయదారు
mala in se: స్వభావసిద్ధంగా అపరాధం, చట్టప్రకారమేగాక
mala prohibita affront: చట్టని షేధం ద్వారా అపరాధం
maladjustment: సరిపోని సర్దుబాటు
maladministration: దుష్పరిపాలనం
malady: వ్యాధి, జబ్బు
malaise: మానసిక కుంగుదల, ప్రశాంతతలేమి, అసంతృప్తి
malapropism: దుష్ప్రయోగం, చెడ్డ ప్రయోగం
malafides: అసద్భావం, దురుద్దేశం, దుర్భావం, malice. ద్వేషం, దుర్బుద్ధి,
malaria: మలేరియా, చలిజ్వరము

malconduct: దురాచరణం
maldistribution: దుర్విభజనం
male: పురుషుడు,మగవాడు
male agnate: పితృ బంధువుడు
male heir: పురుషవారసు, సన్నిహిత పురుష వారసుడు
male heirs in the descending line: వంశపరంపరలోనిపురుష వారసులు
male issue: పురుష సంతతి
male line: పురుష పరంపర, పితృ పరంపర
male numbers of family: కుటుంబంలోని పురుషులు
male progenitor: మూలపురుషుడు
malediction: తిట్లు, శాపనార్ధములు
malefaction: దుష్కర్మ, అపరాధం
malefactor: దుష్కర్ముడు, అపరాధి
maleficence: హాని, మోసము
maleficent: హానికరమైన, మోసపూరిత
malevolence: అపకారబుద్ధి,దురాశయం, దురుద్దేశం
malevolent: అపకార బుద్ధిగల
malevolently: అపకారము చేయు ఆలోచనతో
malfeasance: the doing of an act which a person ought not to do; evil conduct. దుష్కార్యకరణం, చేయరానిపని చేయటం
malfeasant: దుష్కార్యకర్త
malformation: వికృతం, వికార రూపం, దుష్టనిర్మాణం
malice: ద్వేషం, దుర్భావం, దుర్బుద్ధి, ద్రోహం, విద్వేషం
malice aforethought: ద్రోహ పూర్వకమైన
malice in fact: వాస్తవికద్వేషం, దుర్భావం, ద్రోహం
malice in law: implied malice: సంభావిత ద్వేషం, న్యాయదృష్ట్యా ద్రోహం
malice prepense malice afore thought: పురస్కృత
malicious: దుర్భావపూరిత, ~conduct. ద్రోహపూర్వక, ప్రవర్తన, ~injury. ద్రోహకృత హాని, ~intention.ద్రోహ బుద్ధి,~mischief. ద్రోహపూర్వక/ద్వేషపూర్వక దుశ్చేష్ఠ,

~prosecution.ద్వేషపూర్వక అభియోగం, ~publication.ద్వేషాత్మకప్రచురణం, ~wrong. ద్రోహపూర్వక తప్పిదం అపకృతి

malicious: ద్వేషం/ద్రోహచింతగల, ద్రోహ పూరిత నష్ఠం/ హాని

malicious abandonment: the desern of a wife by the husband or vice versa without just cause. ద్రోహచింతతో భార్య/భర్తను పరిత్యజించుట, దుర్బుద్ధితో వదలిపెట్టుట

malicious abuse of legal process: ద్రోహపూర్వక న్యాయప్రక్రియా దురుపయోగం

malicious act: కార్యం, ద్రోహపూర్వకకార్యం

malicious and willful injury: ద్రోహపూర్వకంగా, బుద్ధిపూర్వకంగా చేసిన హాని

maliciously: ద్రోహబుద్ధితో

maliciousness: meanness. నీచత్వము, viciousness. క్రూరత్వము

malign: దూషించు, దుర్భాషలాడు

malignancy: దుర్భాషణం, దూషణం, అపకారబుద్ధి, పగ,దూషణ

malignant act: ద్వేషాత్మక చర్య

malignant: spiteful. పగతో కూడిన, hateful. అసహ్య, wicked. దుష్ట

malignantly: ద్వేషపూర్వకంగా

malignity: అపకారబుద్ధి, పగ, ద్వేషం

malinger: to feign illness /inability: రోగనటనం చేయు రోగంన్నట్లు నటించు

malingerer: timewaster. కాలయాపన చేయువాడు, idler. సోమరిపోతు

malism: చెడ్డతనము

malleability: సుతిమెత్తనితనం, తీగగా సాగదీయుటకు వీలైన లోహగుణం

malleable: సుతిమెత్తన, సుతి మెత్తనగు, తీగగా సాగదీయుటకు వీలైన లోహం

mallignant: ద్వేషాత్మక, ప్రాణాంతక

malnutrition: పౌష్టి కాహారలోపం

malpractices: దురాచరణంలు

malpractitioner: దురాచారపరాయణుడు

malt liquor: మాల్టు మద్యం

maltreat: హింసించు, నిరాదరించు, చెడుగాచూచు, ill: treat. సరిగా చూడకపోవు, బాధించు, కష్టపెట్టు

maltreatment: హింసించుట, నిరాదరణ

maltreatment: ill: treatment: సరిగా చూడకుండుట, కష్టపెట్టుట
malversation: చెడ్డనడత, లంచగొండితనం
mammal: స్తన్యజీవి, పాలుతాగి పెరుగు ప్రాణి
manacle: సంకెళ్లు, handcuff, chain.గొలుసు
man: పురుషుడు,మానవుడు, వ్యక్తి
man and wife: భార్యాభర్తలు, దంపతులు
man at arms: సాయుధ సైనికుడు
man of blood and iron: కఠినుడు
man of destiny: అదృష్ఠవంతుడు, అవతారపురుషుడు
man of letters: విద్వాంసుడు, సాహితీపరుడు
man of means: సంపన్నుడు
man of pleasure: భోగి
man of straw: తృణప్రాయుడు, అకించనుడు,నిర్ధనుడు
man of the world: వ్యవహార చతురుడు
manage: నిర్వహించు, జరుపు, నడుపు
managed: వ్యవహరించిన, నిర్వహించిన, నడిపిన
managed currency: నిర్వహితచల ద్రవ్యం, కరెన్సీ
manageable: యాజమాన్యము చేయగల, నిర్వహించగల
management: మేనేజిమెంటు, నిర్వహణం
management shares: యాజమాన్య వాటలు
manager: నిర్వాహకుడు
manageress: నిర్వాహకురాలు
managerial: నిర్వహణ సంబంధ
manager of estate: ఎస్టేటు/ఆస్తి మేనేజరు
manager postal department: తపాలా నిర్వాహకుడు
managerial work: నిర్వహణకార్యం
managing: వ్యవహరించుట, ఏర్పాటుచేయుట
managing agents: కార్యనిర్వాహక ప్రతినిధులు
managing committee: కార్యనిర్వాహక వర్గం

managing director: నిర్వాహక సంచాలకుడు,
managing editor: ప్రధాన సంపాదకుడు
managing partner: యాజమాన్య భాగస్వామి
managing officer: నిర్వహణాధికారి
managing owner: నిర్వహణయజామాని
mandamus: మాండమసు, హుకుము, విధిలేఖనం, రిట్టు
mandate: అదేశం, విధి, మాండేటు, హుకుం
mandated: ఆదిష్ఠ
mandated territory: ఆదిష్ఠ ప్రదేశం
mandatory: compulsory. తప్పకచేయవలసిన, binding. విధిగా చేయవలసిన, fixed. స్థిరమైన
mandatory injunction: ప్రవర్తకాదేశం, కర్తవ్యాదేశం
mandatory: ఆదేశక, ప్రవర్తక, ~injunction.కర్తవ్యాదేశ నిషేధాజ్ఞ, ~provision. విధివచనం, నిషేధ వచనం, ~state. ఆదిష్ఠ రాజ్యం, ~system. ఆదేశక/విధానం
man eater: నరమాంసభక్షకుడు
manful: మానవశక్తిగల
man handle: దౌర్జన్యము చేయు
manganese: మాంగనీసు ఖనిజము
mangle: ఛిన్నాభిన్నం చేయు, ముక్కలుచేయు
manhole: మురుగుకాల్వ బాగు చేయు గుంట/ద్వారం
manhood suffrage: వయస్కనియోజనాధికారం, వయస్కుల ఎన్నికహక్కు
mania: ఉన్మాదం, చాదస్తం, పిచ్చిఆవేశం, ప్రబలవ్యసనం,
maniac: ఉన్మాది maniacal: మతిస్థిమితములేని
manifest: వ్యక్తము చేయు
manifestation: వ్యక్తీకరణ
manifested quantity: వ్యకమైనరాశి, మొత్తం
manifesto: ప్రకటన పత్రం
manifold: బహువిధం, బహుళప్రతి
manifolding: బహుళప్రతి లిపి, కాగితం

manipulate: ఉపాయంగాచేయు, సమకూర్చు, నడుపు
manipulation of accounts: లెక్కలను అనుకూలంగా రాయుట, లేఖాభిసంధానం
manipulation: అభిసంధానం, ఉపాయంగా సంతరించుట, అనుకూల పరచుట, సంతనచేయుట
mankind: మానవ జాతి
manliness: పురుషత్వము
manlike, manly:పురుషోచితం, పురుషరూపం/సదృశం
manlys: పురుషోచిత
manner: ప్రకారం, పద్దతి, రీతి
mannerism: ప్రవర్తన, నడవడి, gesture. భావవ్యక్తీకరణ
manner and form: పద్దతి, ఆకారం
manner prescribed: నిర్ణయించిన/సూచించిన విధం
manners: సభ్యత, మర్యాద
mannerliness: సభ్యప్రవర్తన
mannerly: సభ్యతగా
manoeuvre: విన్యాసం, సంధానించు
man of letters: విద్యావేత్త
man of means: సంపన్నుడు
man of pleasures: విలాసపురుషుడు
man of war: యుద్ధప్రియుడు
manor: పొలంలో విలాసభవనము
manpower: బలగం,అంగబలం,జనశక్తి
mansion: ప్రాసాదం, మందిరం
man: slaughter: నరహత్య, నరవధ
mantle: ఉత్తరీయం
mantrap: మనిషి బోను
manual: చేతి, చేతిపని సంబంధ, సంగ్రహం, గ్రంథం
manual art: హస్తకళ, చేతిపనితనం
manual labour: శరీరశ్రమ, కాయకష్టం

manual occupation: కాయకష్టపు వృత్తి
manual of audit instructions:లెక్కల తనిఖీ నియమ సంగ్రహం
manual of standing orders: స్థిర ఆదేశ సంగ్రహం
manual possession: వాస్తవిక/సాక్షాత్తు స్వాధీనం
manual training: చేతిపనుల శిక్షణ
manual work: కాయకష్టం
manual worker: కార్మికుడు, శ్రామికుడు
manufactory: కార్ఖానా, నిర్మాణశాల
manufacture: తయారీ, యంత్ర నిర్మాణం తయారుచేయు, నిర్మించు, నిర్మాణం, తయారు
manufacture and trade: యంత్ర నిర్మాణ వ్యాపారం
manufactured: నిర్మిత, తయారు చేయబడిన
manufactured articles: తయారైన వసువులు,యంత్ర నిర్మిత వస్తువులు, ~ food: ఆహార పదార్థం
manufactured goods: యంత్ర నిర్మిత వస్తువులు
manufactured produce: యంత్ర ఉత్పాదనం
manufacturer:నిర్మాత,lieలీనుహక్కు, ధారణాధికారం
manufacturing: నిర్మాణం, తయారు,నిర్మించుచున్న, నిర్మాణ, ~account. working account. నిర్మాణఖాతా, తయారీలెక్క, ~charges. తయారీ ఖర్చులు, నిర్మాణవ్యయం, ~establishment. తయారీ సిబ్బంది, నిర్మాణ సిబ్బంది, ~value. నిర్మాణపు విలువ, ~wages. నిర్మాణభృతి, మజూరీ
manumit: దాస్యవిమోచనం చేయు
manure: ఎరువు
manuscript: రాతప్రతి
many: అనేక, బహు
map chart: మ్యాపు, దేశపటం, మానచిత్రం
maraud: బందిపోటు చేయు
marauder: బందిపోటు చేయు
march: సైనిక ప్రయాణం, పురోగమనం, సైనిక నడక
marching song: సేవాగీతం
mare: ఆడ గుర్రము

margarine: మార్గరైను, కృత్రిమవెన్న
margin: మార్జిను, అంచు, తేడావార, అవకాశం, అంతరం, the difference between loan and security. అప్పునకు తాకట్టుకు గల విలువ తేడా
margin of profit: లాభంమేర, లాభావకాశం
marginal: ఉపాంత్య, అంత్యంనకు దగ్గర
marginal cost: ఉపాంత్య వ్యయం
marginal demand: ఉపాంత్య, గిరాకీ
marginal price: ఉపాంత్య ధర
marginal profit: ఉపాంత్య లాభం
marginal utility: ఉపాంత్య ఉపయోగం
marine: సముద్ర సంబంధ, నౌకా సంబంధ, నౌకలు, ~corps. నావికా దళం,నికాయం, ~court. సముద్ర న్యాయస్థానం, ~engineering. సముద్ర ఇంజనీరింగు, ~insurance. సముద్ర బీమా, ~insurance policy. సముద్ర బీమా పట్టా, ~insurance. బీమా, ~losses. సముద్ర నష్టాలు, ~map. సముద్ర పటం, ~survey. సముద్ర సర్వే పయిమాయిషీ
mariner: నావికుడు
marital: pertaining to marriages. వైవాహిక
marital affection: దాంపత్యాను రాగం
maritime: సముద్ర,సముద్ర ధారణాధికారం, naval. నావిక, nautical. నౌకసంబంధ, సముద్ర, ~contract. సుముద్ర కంట్రాక్టు సంవిదా, ~law. సముద్ర న్యాయం, ~lieసముద్ర లీను ధారణాధికారం, ~peril. సముద్ర ఉపద్రవం, ~service. సముద్రయాన సేవ, ~shipping. సముద్రయానం, సముద్రనౌకాయానం, ~territory. సంద్రాధికార, ~warfare. సముద్రయుద్ధం
mark: సంజ్ఞ, గుర్తు, చిహ్నం, అంకం, trace. లేశం, token.గుర్తు,సంకేతం, symptom. లక్షణం, mole. పుట్టు మచ్చ, badge. బిళ్ల, stigma. మచ్చ, print. ముద్రణం, impression. గుర్తు, నొక్కుడు, ఒత్తుడు, stamp. ముద్ర
mark of identification: గురుతింపు చిహ్నం
mark, marking: గుర్తువేయుట
marked: గుర్తు వేసిన
marked cheque: గుర్తుపెట్టిన చెక్కు

perpetual injunction: డిక్రీ ద్వారా ఇవ్వబడు శాశ్వత నిరోధాజ్ఞ /ఇంజక్షను, perpetual interest. శాశ్వతహితం / స్వార్ధం
perpetual injunction: శాశ్వతనిషేధాజ్ఞ కోర్టు తీర్పు
perpetual lease: శాశ్వత కౌలు / పట్టా
perpetual ledger: శాశ్వత బహీఖాతా, ఆవర్జా, లెడ్జెరు
perpetual loan: శాశ్వత రుణం
perpetual succession: పరంపరాధికారం
perpetual trust for charitable use: శాశ్వత ధర్మనిధి
perpetual: శాశ్వత, స్థిర, నిరంతర
perpetuity: నిర్నిరోధ నిరంతరత్వం, పరిమిత కాలానికి అన్యాక్రాంత నిరోధం
perplex: విభ్రాంతపరచు, గాభరాపరచు
perplexing: గాబరా కలిగించెడు
perplexed: విభ్రాంత, గాభరాపరచబడిన
perquisite: పరిలబ్ది, స్వార్జితం
perquisite: పరిలబ్ది, acquired otherwise than by inheritance, self acquired. స్వార్జిత, వారసత్వరీత్యా కాక మరొక విధంగా

persecution mania: పరపీడనా వ్యసనం
persistent cruelty: నిరంతర క్రౌర్యం
per se: by itself. దానికదే, for itself. దానికోసమదే
persecute: pursue. కొనసాగించు, maltreat. చెడ్డగా చూచు, single out. ఒంటరిని చేయు
persecution: కొనసాగింపు
persecutor: కొనసాగించు మగవాడు
persecutrix: కొనసాగించు స్త్రీ
perseveration: పట్టుదలగా కొనసాగించటం
persist: వదలకుండా సాగించు
persistence,persistency: పట్టుదల
persistent: పట్టుదల గల
person: వ్యక్తి
person acquitted: విడుదల చేయబడిన వ్యక్తి
person designate: నియమించబడిన వ్యక్తి
persona grata: ఆమోదిత వ్యక్తిత్వము
person aggrieved: పీడిత వ్యక్తి, బాధిత వ్యక్తి
person apply: వ్యక్తి దరఖాస్తు చేయు
person carrying on business:వ్యవహారం నడుపు వ్యక్తి
person dealing with the firm: కంపెనీతో/ వర్తక సంస్థతో వ్యవహరించు వ్యక్తి
person entitled: హక్కు / అధికారం గల వ్యక్తి
person filling a public office: ప్రభుత్వ ఉద్యోగి
person having interst: స్వప్రయోజనం గల వ్యక్తి
person in authority: అధికారంలో నున్న వ్యక్తి
person in receipt of a pension: ఫించను/ ఉపకారవేతనం తీసుకొను వ్యక్తి
person interested: స్వప్రయోజనం గల వ్యక్తి
person non grata: అనంగీకార వ్యక్తి, ఇష్టుడు కాని వ్యక్తి
person of criminal tendencies: అపరాధ/నేర ప్రవృత్తి గల వ్యక్తి
person of unsound mind: unsoundness of mind: అస్థిరచిత్తం గల వ్యక్తి, మతి సరిగా లేని మనిషి

person presiding: అధ్యకత వహించుచున్న వ్యక్తి
person serving: ఉద్యోగం / సేవ చేయుచున్న వ్యక్తి
person who would have succeeded: వారసు కాగల వ్యక్తి
person, in, in person: స్వయంగా, ఖుద్దుగా
personable: ఆమోదయోగ్య/ ఆకర్షణీయ వ్యక్తిత్వం కల
persona designate: నిర్దిష్ట వ్యక్తి, పేర్కొనబడిన వ్యక్తి
persona grata: an acceptable person.అంగీకార్య, అంగీకరింపదగిన వ్యక్తి, ఇష్ట వ్యక్తి
personal: వ్యక్తిగత, స్వేచ్ఛవ్యక్తి, వ్యక్తి స్వేచ్ఛ, సొంత
personal account: వ్యక్తిగత/ సొంత ఖాతా
personal action: వ్యక్తిగత చర్య
personal appearance: స్వయంగా/ ఖుద్దుగా హాజరీ
personalassets: సొంత ఆస్తి, సంపద
personal assistant: (పి. ఏ.) వ్యక్తిగత సహాయకుడు
personal assistant to mint master:
టంకశాలాధికారికి వ్యక్తిగత సహాయకుడు
personal attack: వ్యక్తిగత దాడి / పైబడుట
personal attendance: స్వయంగా హాజరు కావటం
personal bond: వ్యక్తిగత హామీ పత్రము
personal contract: వ్యక్తిగత ఒప్పంద పత్రం, ఒక పార్టీ వ్యక్తిగత గుణాలు, నైపుణ్యం / సేవలపై ఆధారపడిన
personal covenant: వ్యక్తిగత ఒప్పందం
personal credit: వ్యక్తిగత పరపతి
personal decree: వ్యక్తిగత డిక్రీ
personal earning: వ్యక్తిగత సంపాదన / స్వార్జితం
personal effects: వ్యక్తిగత స్వీయసంపత్తి
personal estate: వ్యక్తిగత ఆస్తి
personal expenses: వ్యక్తిగత వ్యయాలు, సొంతఖర్చులు
personal hearing: స్వయంగా వినిపించటం
personal explanation: వ్యక్తిగత సంజాయిషీ

personal file: వ్యక్తిగత రికార్డు
personal fitness: వ్యక్తిగత అర్హత, శక్తత
personal goods: సొంత సామానులు
personal hygiene: వ్యక్తిగత పారిశుధ్యం
personal injury: వ్యక్తిగత హాని
personal labour: వ్యక్తిగత కాయ కష్టం, శ్రమ
personal law: వ్యక్తి న్యాయం
personal ledger account: సొంత/ఆవర్జా ఖాతా
personal ledger, private ledger: వ్యక్తులవారీ ఆవర్జా
personal ledger: private ledger: వ్యక్తిగత బహీఖాతా, సొంత ఆవర్జా
personal liberty: వ్యక్తి స్వాతంత్ర్యం
personal luggage: సొంత సామాను, సొంత లగేజి
personal notice: నేరుగా అందజేయు నోటీసు
personal pay: వైయక్తిక వేతనం, వ్యక్తిగత వేతనం
personal property: సంపూర్ణ హక్కుగల చరాస్తి, సొంత చర్యవల్ల/సొంత లోపం వల్ల తప్పు హక్కు నశించని చరాస్తి
personal representative: సొంత ప్రతినిధి
personal right: సొంత హక్కు, వైయక్తికాధికారం
personal security: వ్యక్తిగత హామీ/ జామీను/ పూచీ
personal security, right of: సొంతభద్రతకు సంబంధించిన హక్కు
personal service: స్వయంగా ప్రతివాదికి అందజేయు నోటీసు
personal tort: వ్యక్తికి సంబంధించిన అపకృతి, హాని
personal use: సొంత ఉపయోగం
personal wealth: వైయక్తిక సంపద, వ్యక్తిగత సంపద
personal liberty: వ్యక్తిగత స్వేచ్ఛ
personality: వ్యక్తిత్వం, మూర్తి మత్వం, చరాస్తి
personally appeared: స్వయంగా / ఖుద్దుగా హాజరైన
personally work for gain:స్వంతలాభానికై పనిచేయటం
personally liable: వ్యక్తిగా బాధ్యతగల

personally/by advocate: స్వయంగా/న్యాయవాది ద్వారా
personate:. మరొకరి బదులుగా పనిచేయు, వేరు మనిషిలా నటించు- personation: పరరూపధారణ, మరొకనిగా వర్తించుట, వేషం వేయుట, నటన
person convicted: శిక్షవిధించబడిన వ్యక్తి
person in authority: అధికారములో గల వ్యక్తి
person in duress: శాసించడం/ ఒత్తిడిలో గల వ్యక్తి
person in occupation: వృత్తిలో గల వ్యక్తి
person in possession: స్వాధీనములో గల వ్యక్తి
person in question: ప్రశ్నాత్మక వ్యక్తి
persona: person: వ్యక్తి
personify: ఉదాహరణగా చూపు, ప్రాతినిధ్యము వహించు
personnel: ఉద్యోగి వర్గం, సిబ్బంది, ఉద్యోగి బృందం
personnel officer: సిబ్బంది సంక్షేమ అధికారి
perspective: viewpoint. దృక్పథము, view. దృష్టి
perspiration: స్వేదం, చెమట
persuade: అనునయించు, ప్రోద్బలం, సమ్మతింపజేయు
persuasion: ప్రోద్బలం, సమ్మతింపజేయుట, ఒప్పించుట, అతి అనునయం
pertain: సంబంధించు, చెల్లుబాటు అగు, సమంజసమగు
pertaining to: కు సంబంధించిన, కు చెందిన
pertinacious: గట్టి పట్టుదల గల, మహా మొండి, tenacious. పట్టుదల గల, మొండి
pertinence: ప్రత్యేక బంధుత్వము
pertinent: సంగతమైన, పొసగిన
pertinent hypothesis: సంగతఊహధారం,ఉపకల్పన
perusal: పరిశీలన, చిత్తగింపు, వాచనం, చదవడం
peruse: పరిశీలించు
perusal of the application: దరఖాస్తు పరిశీలన
perverse: wicked. చెడ్డ, headstrong. తలబిరుసైన,
difficult. కష్టమైన
pervert: misrepresent. తప్పుగా ప్రాతినిధ్యము వహించు. spoil. చెడగొట్టు, పాడుచేయు

perverter: స్థిమితము లేనివాడు
pessimism: నిరాశావాదం, నైరాశ్యం, a gloomy or despairing temperament. నిరాశా ప్రవృత్తి
pessimist: నిరాశావాది, నిరాశాప్రవృత్తి గల వ్యక్తి
pessimistic: నిరాశాప్రవృత్తి గల
pestilential: రోగవ్యాపక / ప్రసారక
pests: any particularly injurious or destructive insect. రోగక్రిములు, కీటకాలు
pester: కష్టపెట్టు, విసిగించు, వేధించు
pesticide: తెగుళ్ల మందు
pet: పెంపుడు జంతువు
petiti jury: లఘు న్యాయసంఘ సభ్యులు
petiti larceny: కొద్దిపాటి దొంగతనం
petition. principii: begging the question. హేత్వభాసం, వివాదగ్రస్త విషయం ఆధారంగా చర్చించుట
petition: అర్జీ, విజ్ఞాపన పత్రం, పిటీషను
petition in error: తప్పుదిద్దుటకై సవరణ పిటీషను
petition in insolvency: దివాలకై పిటీషను / అర్జీ
petition of right: హక్కు నిర్ణయానకై దరఖాస్తు, అర్జీ, సర్కారుపై ఆస్తికి, హక్కుకు సంబంధ దావా / వ్యాజ్యం
petitioner: అర్జీదారు, పిటీషను దారు
petitioning creditor: అర్జీ పెట్టుకున్న రుణదాత
petitioning debtor: అర్జీ పెట్టుకున్న బాకీదారు
petrol coupon: పెట్రోలు కూపను
petroleum: పెట్రోలియం, మట్టినూనె
petticoat: government: చిన్న ప్రభుత్వము
pettifoggery: a lawyer who deals in petty cases. చిల్లర ప్లీడరు
petty: లఘు, స్వల్ప, క్షుద్ర, కొద్ది
petty case: చిన్న దావా
petty larceny: చిల్లర దొంగతనము
petty offences: చిల్లర నేరాలు

petty cash: స్వల్ప రొక్కం, స్వల్ప ధనం
petty cash account: చిల్లర రొక్కపు/నగదు ఖాతా
petty cash book: చిల్లర నగదు పుస్తకం, చిల్లర చిఠ్ఠా
petty cashier: చిల్లర ఖజానాదారు
petty expenses: చిల్లర ఖర్చులు
petty officer: నౌప్రనాయక్, చిన్న నౌకాధికారి, నాన్: కమీషన్డు రాంకు, నౌకాసైన్యాధికారి,
petty proprietor: చిన్న ఆస్తి యజమాని
petty repairs: చిల్లర మరమ్మతులు
petty works: చిల్లర పనులు, చిన్నపాటి పనులు
phantasm: భూతకల్పన, మాయా కల్పన, భ్రమ, మాయ
pharmaceutical: ఔషధ తయారీ సంబంధించిన
pharmaceutical chemist: ఔషధీయ రసాయనికుడు, మందులు తయూరు జేయు రాసాయనికుడు
pharmacist: మందులు తయారు చేయువాడు
pharmacological: మందులు తయారు చేయువానికి సంబంధించిన, మందుల తయారీకి సంబంధించిన
pharmacologist: ఔషధ నిర్మాణవేత్త
pharmacology: ఔషధ నిర్మాణశాస్త్రం
pharmacopoeia: ఔషధతయారీ శాస్త్ర గ్రంథం, వస్తుగుణ వివరణ గ్రంథం
pharmacy: ఔషధాలయం
phases: referring to military planదశలు, సైనిక పథక సంబంధ
phase: దశ, స్థాయి
phenomena: observable fact. పరిశీలించగల సత్యము, wonder. ఆశ్చర్యము
phenomenal: పరిశీలించగల సత్య సంబంధమైన
phenomenon: ఇంద్రియ గోచర /అసాధారణ ఘటన
philanthrophy: దయాశీలత, దానశీలత
philanthropic: దానశీల, వదాన్య, దయాశీల, కారుణ్యశీల
philanthropist: దాత, ఉదారంగా దానాలు చేయువ్యక్తి, సహృదయుడు
philanthropic purposes: దయా (దాన) కార్యాలు, కారుణ్యప్రయోజనాలు

philology: భాషా శాస్త్రం, భాషా విజ్ఞానం
philosopher: తత్త్వవేత్త, తాత్త్వికుడు, వేదాంతి
philosopher's stone: స్పర్శవేది, వరుస వేది
philosophy: తత్వశాస్త్రం, వేదాంతం
phobia, phobism: అనవసర భయం, ఆందోళన
photo interpretation groups: ఛాయాచిత్ర నిర్వచన వర్గాలు
photo interpretation team: ఛాయాచిత్ర నిర్వచన దళం
photo reconnaissance: ఫోటో పర్యవేక్షణ
photo section: ఫోటో సెక్షను, ఫోటో శాఖ, ఛాయాచిత్ర విభాగం
photograph: ఫోటో, ఛాయాచిత్రం
photographer: ఫోటోగ్రాఫరు, ఛాయాచిత్రకారుడు
photographic camera: కెమేరా, ఛాయా చిత్రయంత్రం
photography: ఫోటోగ్రఫీ, ఛాయాచిత్రకళ
photo: printing: ఫోటో ప్రింటింగు, ఫోటో ముద్రణం, ఛాయాచిత్ర ముద్రణం
photo: radiogram = radio: photograph: రేడియో ఫోటో, ప్రసార ఛాయాచిత్రం
photo: receptive: ఛాయాచిత్ర గ్రాహకమగు
photo: receptor: ఛాయాచిత్రగ్రాహి యంత్రం
phrase: పదబంధం, clause. వాక్యాంశం, ఖండం
physical education: భౌతికవిద్య, వ్యాయామవిద్య
physical fitness certificate: శారీరకసామర్థ్య పత్రము
physical comfort: శారీరక సౌఖ్యం, భౌతిక సుఖం
physical incapacity: శారీరక అశక్తత
physical injury: శారీరక హాని (క్షతి)
physical possession: ప్రత్యక్ష ఖబ్జా, వాస్తవిక స్వాధీనం
physical verification: భౌతికంగా రుజువు చూడటం
physical report: శారీరక స్థితి నివేదిక
physical science: భౌతిక శాస్త్రం, భౌతిక విజ్ఞానం
physical separation: భౌతిక వియోగం, శారీరకంగా విడదీయుట
physical weight: భౌతిక భారం

physicality: భౌతికత, శారీరకత
physician: వైద్యుడు, భిషక్కు
physicist: భౌతిక శాస్త్రజ్ఞుడు, పదార్థ విజ్ఞానశాస్త్రం
physiology: శరీర భాగాలు పనిచేయు విధము తెలుపు శాస్త్రము
physique: శరీర నిర్మితి, ఆకారము
physics: భౌతిక శాస్త్రం, పదార్ధ విజ్ఞానశాస్త్రం
physics section: భౌతికశాస్త్ర విభాగం
pick: ఎంచుకొను, ఏరుకొను
picker: పోగుచేయువాడు, ఏరేవాడు
pickery: petty theft. చిన్న/చిల్లర దొంగతనం
picket: తిష్ఠ వేసుకొని అడ్డగించు, నిరోధించు, అడ్డగించు, అడ్డగించువాడు, సైనిక రక్షక దళం, అడ్డగించు దళం, a person. అడ్డగించువాడు
picketing: పికెటింగు, నిరోధం
pickings: odds and ends of profit made by agents. ఏజంట్ల చిల్లర లాభం, ఉపరి ఆదాయం, పై సంపాదన
pick - pocket: జేబుదొంగ
pictorial: సచిత్ర, చిత్రయుక్త
pictorial publication: సచిత్ర ప్రచురణం
pictorial representation: సచిత్ర నిరూపణం
picture: బొమ్మ, చిత్రం, బొమ్మ వేయు, చిత్రం గీయు
piece: తునక, ముక్క
piece meal: ముక్కలుగా చేయు పని
piece goods: fabric or goodsusually woven and sold by pieces. వస్త్రాలు, బట్టలు (తానులుగా అమ్ము నేత బట్టలు)
piece rate: నిర్ణీత భాగానికి కూలీ రేటు,శాల్తీవారీగా కూలి
piece wages: నిర్ణీత భాగానికి కూలీ
piece work: కార్య ఖండం, పని భాగం
pier: a breakwater, navigable water for use as a landing place. ఓడ చేరు వంతెన, a single pillar. ఒంటి స్తంభం

piety: మంచితనము, పవిత్రత, విశ్వసనీయత
pig iron: ముడి ఇనుము
pigeonhole rack: గూళ్ల రాకుస్టాండు, గుళ్ల స్టాండు
pilferage: చిన్న చౌర్యం, చిల్లర చోరీ
pilferer: చిల్లర దొంగతనం చేయువాడు
pilgrim: యాత్రికుడు
pilgrimage: యాత్ర, తీర్థయాత్ర
piligrimage ship: తీర్థయాత్రా నౌక, యాత్రానౌక
piling up: పేర్చుట
pillage: కొల్లగొట్టుట, దోపిడి
pillar: స్తంభం
pillar box: పాతియున్న స్తంభాకారపు టపాపెట్టె
pilot: నావ నడుపువాడు, చుక్కాని పట్టువాడు, కర్ణధారి, పైలటు, వైమానికుడు, అగ్రగామి, మార్గదర్శి
pilot heading: irrigation.మార్గదర్శక శీర్షికలు, నీటి పారుదలకు సంబంధించిన
pilot officer: పైలటు అధికారి, వైమానికాధికారి, వైమానికుడు, flying officer. ప్రవైమానికుడు, flight lieutenant. సంవైమానికుడు
pilot survey: pilot 'to direct'. పైలటు సర్వే, మార్గదర్శక సర్వే
pilotage: pilotship. కర్ణధారిత్వం, ఓడ, విమానం నడుపు విద్య, కర్ణధార కార్యం / కర్మ, ఓడ/ విమానం నడుపుట, compensation allowance to a pilot. పైలటు / పొందు ప్రతి ఫలం, నావికుని, వైమానికుని ప్రతిఫలం
pin: పిన్ను, గుండుసూది
pin money: money allowed by a man to his wife for her private purposes. భార్య సొంత ఖర్చు, భర్త భార్యకు ఆమె సొంత ఖర్చులకై ఇచ్చు సొమ్ము, పైకం
pin cushion: సూదులు గుచ్చు మెత్త
pin point: నిశితంగా చూపు
pioneer: అగ్రగామి, మార్గదర్శి, పథ నిర్మాత
pious: నిష్పాప, ధర్మశీల, దైవభక్తిగల
pique: నిరసన, కోపం, ఉద్రేకపరచు,విసిగించు,శ్రద్ద చూపు
pipeline: గొట్టాల దారి, పైపులైను

piracy: సంద్రపు బంది పోటు, సముద్రపు దోపిడి
piracy of copyright: గ్రంథస్వామ్య చౌర్యం, కాపీరైటు దొంగతనం
pirate: సంద్రపు బందిపోటు దారు, an infringer of the law of copyright. కాపీరైటు చట్టంను ఉల్లఘించువాడు, కాఫీరైటు దొంగ
pirciculture: మత్స్యపరిశ్రమ
pirate: ఓడ దొంగ
pisciculturist: జలచరాల పెంపకము
pit: గుంట, గుంత, గొయ్యి
piteous: జాలి కలిగించెడు,
pitiful: దయచూపవలసిన
pitched: గాఢ, స్థాపిత, తుముల, వ్యూఢ
pitched battle: వ్యూఢ యుద్ధం, తుముల సంగరం, సంకుల సమరం
pithy: సారగర్భిత
pittance: క్షుద్ర దానం, స్వల్ప వేతనం
pity: దయ, అనుకంప, కారుణ్యం
pivot: that upon which something turns. ఇరుసు బొడ్డు
placate: సంతోషపెట్టు, తృప్తిపరచు
place: స్థానం, చోటు, స్థలం: ఉంచు
place of suing: దావా వేయు చోటు
placement: నియామకము
place and date: స్థలం, తేది
place before: ఎదుట పెట్టు, ముందు ఉంచు
place lawfully set apart: చట్టబద్ధంగా వేరుపరచిన స్థలం
place of amusement: వినోదస్థానం
place of birth: పుట్టిన చోటు, జన్మ స్థానం
place of business: వ్యవహార/వ్యాపార స్థానం/స్థలం
place of duty: కర్తవ్య నిర్వహణ స్థానం, డ్యూటీ స్థలం
place of loading: సరుకు ఎక్కించు/ నింపు స్థానం
place of profit: లాభదాయక స్థానం, ఉద్యోగ స్థానం,

place of public entertainment: ప్రజా వినోద స్థానం
place of public resort: సర్వజన సమాగమ స్థానం, జనులు చేరు స్థానం
place of publication: ప్రచురణ స్థానం
place of residence: నివాస స్థానం
place to which the public haveaccess: అందరికి ప్రవేశం ఉన్న స్థానం / సార్వజనిక
place utility: స్థాన ప్రయోజనం / ఉపయోగం
place, a ship lies when at anchor: లంగరు స్థానం
place where votes are cast: వోట్లు వేయు చోటు
placatory: ఉపశమనం/ ఊరట కలిగించెడు
plagiarism: గ్రంథ చౌర్యం
plague: ప్లేగు, మహామారీ
plague spot: ప్లేగుపుట్టు చోటు, మహామారీ స్థానం,
plain: an extensive open field. మైదానం, బయలు, unwritten, unprinted, paper. తెల్ల, రాయని, అచ్చు కాని కాగితం
plain dealing: సాధారణ సంప్రదింపు
plain paper: ఉత్త కాగితం, తెల్ల కాగితం, రాయని కాగితం, అచ్చు కాని కాగితం
plain words: సులభమైన మాటలు, సాదా మాటలు
plaint: వాద పత్రం, ప్లెయింటు, అర్జీవాద / దావా అర్జీ, written statement. ప్రతివాద పత్రం, జవాబు దావా, దావా జవాబు, లిఖిత కథనం, లిఖిత ప్రకటనం, replication.జవాబు, ప్రత్యుత్తరం, reply. జవాబు, ప్రత్యుత్తరం, statement. కథనం, plea pleading. ప్లీడింగు, వాదం, complaint. ఫిర్యాదు, మొర, charge. దోషారోపణ, కోర్టు దోషారోపణ, accusation.నేరారోపణ
plaintiff: వాది, దావా చేయువాడు, complainant. ఫిర్యాది, ఫిర్యాదు చేయువాడు, respondent. ప్రతిపక్షి, ఎదుటి పక్షం వాడు, defendant. ప్రతివాది
plaintive: విషాదకర, విచారము కలిగించు, దుఃఖము కలిగించు
plan: పథకం, ప్లాను, యోజన, ప్రణాళిక, నక్షా
plane: సమతల, చదును
plank road: చెక్కల దారి
planned: యోజిత, పథకం ప్రకారం ఏర్పాటు చేయబడిన
planned economy: యోజిత ఆర్థిక వ్యవస్థ

planning: ప్లానింగు, యోజ్య, ప్రణాళిక
planning agency: ప్లానింగు ఏజెన్సీబృందం
planning commission: ప్లానింగు కమిషను, యోజన సమితి
planning machinery: ప్లానింగు యంత్రాంగం
plant: మొక్క, నాటు
plant and machinery: భారీయంత్రం, యంత్రజాలం
plant protection scheme: సస్య సంరక్షణ పథకం
plantation: a place or estateplanted. మొక్కలు మొలిపించు క్షేత్రం, తోట
plantation industry: తోట పెంపు పరిశ్రమ
plantation labour: తోటకార్మికులు / కార్మిక బృందం
plant macine: భారీయంత్రం, ఉత్పత్తి యంత్రం
plaster: ప్లాస్టరు, పట్టి, లేపనం
plastering: లేపనం చేయుట, పట్టి వేయుట
plastic: capable of being moulded, medelled. ప్లాస్టికు, వంచుటకు, మలచుటకు వీలైన మెత్తని
plastic substance: ప్లాస్టికు సరుకు, మెత్తని సరుకు
plasticity: మెత్తదనం, ఏరూపంలోనైనా మలచుటకు
plate: ప్లేటు, పళ్లెం, కంచం
plateau: మైదానము
platform: ప్లాటుఫారం, వేదిక, అరుగు,తిన్నె
platitude: అలసట వ్యక్తపరచుట, విసుగుదల
platoon: ప్లాటూను, గుల్మం / బృందం
platoon commander: ప్లాటూను కమాండరు, గుల్మపతి
plausible: apparently.యుక్తముగ/న్యాయంగా తోచు
play: ఆట, క్రీడ, ఆటలాడు
play of colours: రంగులాట, వర్ణలీల
playing: ఆట ఆడుట
playing: to play cards. చీట్లాడుట, పేకాడుట
playwright: నాటక కర్త

plea: వాదం
plea in abatement: నివర్తనవాదం, dilatory plea. కాలయాపనవాదం
plea in bar: నిరాకరణ / నిరోధ వాదం
plea in discharge:విమోచన/విడుదల/చెల్లింపు వాదం
plea of alibi: అలిభీ వాదం, అన్యత్ర ఉపస్థితి వాదం, మరొక చోట వున్నట్టు వాదం
plea of guilty: నేరపు ఒప్పుదల/అపరాధ అంగీకార వాదం
plea of justification: సత్యసమర్థన వాదం, పరువు నష్టం దావాలో ప్రతివాది తానన్న మాటలు సత్యమని వాదించుట
plea of release: విడుదల వాదం
plea, pleading: వాదం, ప్రత్యేక వాదన
plead: వాదించు, వకాలతు చేయు
pleadable: వాదించదగిన
pleader: వకీలు, ప్లీడరు, న్యాయవాది
pleadingly: వాదనతో కూడిన
pleading a statute: శాసనానుసరణ వాదం
pleadings: వాదోపవాదాలు
pleasant: ఆహ్లాదకరమైన: please: మెప్పించు, దయచేసి
please refer to: దయతో పంపు
pleasure: ఆనందం
pleasant taste and smell: ఇంపగు రుచి, సువాసన
pleasure: సంతోషం, ప్రసాదం, at the pleasure. చిత్త ప్రసాదం, చిత్తానుసారం
pleasure carriage: విహారయానం / వాహనం
plebiscite: అభిప్రాయసేకరణ
pledge: తాకట్టు/ కుదువ పెట్టు
pledgee: గిర్వీదారు, కుదువ పెట్టువాడు
pledge- holder: గిర్వీదారు, కుదువ పెట్టుకొనువాడు
pledger: తాకట్టు పెట్టినవాడు
plenary: full, entire. సంపూర్ణ, సర్వాధికారాలు గల, fully attended or constituted including all entitled to be present. సర్వసభ్యులు హాజరైన

plenary cause: సంపూర్ణ వాదం
plenary meeting: సర్వసభ్య సమావేశం
plenipotentiary: సర్వాధికారం గల, సర్వాధికారి
plentiful: సమృద్ధిగా: plenty: సమృద్ధిగా
plight: దుర్దశ, అవస్థ
plinth: స్తంభం యొక్క చదరపు అడుగు భాగం, ఇంటి మట్టం
plot: to mark the position of. స్థల, వస్తు, వ్యక్తి నిర్దేశం, స్థలాన్ని / వ్యక్తిని / వస్తువును గుర్తించి చూపు
plot of land: స్థల భాగం, ప్లాటు
plough: నాగలి, అరక
plough land: దున్నదగిన భూమి
ploy: trick. కపటోపాయము, strategy. వ్యూహము
ploughed land: దున్నిన భూమి
plowland: ploughland: దున్నదగిన భూమి
plumber: నల్లాల పనివాడు, కొళాయిల పరివాడు, గృహ నీటిపారుదల వ్యవస్థ సరిచేయు వ్యక్తి
plunder: దోచుకొను, దోపిడి, దోపిడి ధనం
plunderage: దూకుడుతనము
plural:బహుళ, అనేక, చాలా, ఒకటికంటే ఎక్కువైన
plus: కూడిన, కలిసిన, ఆదాయం
plus: minusmemo: జమాఖర్చు పత్రం
plutocracy: ధనిక స్వామ్యం, ధనిక వర్గాధిపత్యం, ధనిక ప్రభుత్వం
ply: నడుపు
plying for hire: కిరాయికి / బాడుగకు నడుపుట
plywood: ప్లైవుడ్డు, పొరల చెక్క
pnysic: medicine. మందు, ఔషధం
poach: వేట దొంగ
poaching: జంతువుల వేట
pocket: money: చిల్లర ఖర్చులకు జేబు డబ్బు
poet: కవి

poetess: కవయిత్రి
podu cultivation: forest land cultivation.పోడు వ్యవసాయం
poet laureate: ఆస్థానకవి
point: చూపు, నిర్దేశం,చుక్క,బిందువు,అంకె, కొస, అంశం దశాంశ చిహ్నం,: నిర్దేశించు, వ్రేలితో చూపు
point at issue: ముందున్న సమస్య
point of law: న్యాయ దృష్ట్యా విషయము
point for decision: నిర్ణయము తీసుకోవలసిన అంశము
points for discussion: చర్చించవలసిన విషయాలు
point of order: ఆర్డరు, పాయింట్ ఆఫ్ ఆర్డరు, నియమభంగ ఆక్షేపణ, order, సద్దు
point of dispute: వివాదాస్పద విషయము
poison: విషం, విషం పెట్టు
poke one's nose: ఒకరి ముక్కు గిల్లటం, జోక్యము చేసుకోవటం
poison baiting / bait: విషపు టెర, విషపు టెర పెట్టుట
poison, deathby: విషంచేత కలిపిన / కలిసిన
poisoned food: విషాక్త ఆహారం, విషాహారం, విషాన్నం
pole axe: పరశు, గండ్ర గొడ్డలి



police: పోలీసు, రక్షక భటుడు, కానిస్టేబులు
police investigation: పోలీసు పరిశోధన
police surveillance: పోలీసు సర్వేక్షణ
police authority: పోలీసు అధికారి, పోలీసు అధికారం
police commissioner: కమీషనరు, కొత్వాలు
police constable: కానిస్టేబులు, పోలీసు జవాను
police court: పోలీసు కోర్టు, రక్షక న్యాయస్థానం
police custody: పోలీసు స్వాధీనం/నిర్బంధం,కస్టడీ
police department: పోలీసు శాఖ

police district: పోలీసు జిల్లా / మండలం

police force: పోలిసు బలగం
police inspector: పోలీసు యినస్పెక్టరు
police judge: police justice: న్యాయాధిపతి
police jurisdiction: పోలీసు అధికార పరిధి
police magistrate: పోలీసు మేజిస్ట్రేటు
police officer: పోలీసు అధికారి
police purposes: పోలీసు ప్రయోజనాలు
police regulations: పోలీసు నియమావళి / నిబంధనలు
police report: పోలీసు రిపోర్టు, report of the police officer. పోలీసు అధికారి రిపోర్టు
police squads: పోలీసు దళాలు
police station: పోలీసు స్టేషను, అమీను కచ్చేరీ
police the power: ప్రభుత్వ శాంతిభద్రతల నిర్వహణాధికారం
policeman: పోలీసు జవాను
policy: పాలసీ, విధానం, diplomacy. రాజ్యతంత్రం, politics. రాజనీతి
policy holder: పట్టాదారు
policy matter: పట్టా విధానము
policy of discrimination: విచక్షణా విధానము
policy and plans: కార్యవిధానం, ప్రణాళికలు
policy decision: విధాన నిర్ణయం
policy loan: బీమాపత్ర రుణం
policy matter: విధాన విషయం
policy of insurance: బీమా పత్రం
policy of sea insurance: సముద్ర బీమాపత్రం

policy question: విధాన విషయం, విధాన ప్రశ్న
policy year: బీమాపత్ర సంవత్సరం
policy, insurance: బీమా పాలసీ, బీమా పట్టా, accident policy. ప్రమాద బీమా పాలసీ, fire policy. అగ్ని బీమా పాలసీ, life policy. జీవిత బీమా పాలసీ, running policy. నడుచుచున్న బీమా పాలసీ, అమలులోనున్న బీమా పాలసీ,unvalued policy. లెక్కకట్టని బీమాపాలసీ, valued policy. లెక్కకట్టిన బీమా పాలసీ, whole life policy. యావజ్జీవిత బీమా పాలసీ
policy broker: బీమాదళారి, బీమా బ్రోకరు
policy holder: బీమా పట్టాదారు
polite:మృదువైన, సాధుస్వభావం/సంస్కారం కల
politeness: మంచి స్వభావము, సాధుస్వభావము
polish: వస్తువు,తుడవటం/శుభ్రపరచటం /మెరుగు పెట్టటం తుడుచు, శుభ్రపరచు, మెరుగుపెట్టు
politic: రాజనైతికి, రాజనీతికి సంబంధించిన, sagacious in divising / promoting a policy. రాజనీతి, చతురత, రాజనీతి కుశలత, రాజనీతియుక్త, కుటిలనీతియుక్త
political: రాజనైతిక, రాజకీయ
political affairs: రాజకీయ విషయాలు
political agents: రాజకీయ ప్రతినిధులు
political arithmetic: రాజకీయ గణిత శాస్త్రం, economics. అర్ధశాస్త్రం, statistics. గణాంక శాస్త్రం
political corporation: రాజకీయ కార్పొరేషను, ఒక వ్యక్తిగా వ్యవహరించగల రాజకీయ సంఘం
political discretion: రాజకీయ వివేచనం
political division: రాజ్య విభాగం, రాజకీయ విభాగం
political economy: అర్థ/ఆర్థిక శాస్త్రం, రాజకీయ ఆర్థికవ్యవస్థ
political liberty: రాజకీయ స్వాతంత్ర్యం
political life: రాజకీయ జీవితం
political newspaper: రాజకీయపత్రిక/ వార్తా పత్రిక
political offence: రాజకీయ నేరం
political officer: రాజకీయ అధికారి
political party: రాజకీయ పక్షం
political pension:రాజకీయ ఉపకార వేతనం(ఫించను)
political power: రాజకీయాధికారం

political prisoner: రాజకీయ ఖైదీ/నిర్బంధితుడు
political right: రాజకీయ హక్కు
political science: రాజనీతి శాస్త్రం
political sovereignty: రాజకీయ సార్వభౌమత్వము
political warfare: రాజకీయ యుద్ధం
politician: రాజకీయ వేత్త
politics: రాజనీతి శాస్త్రం, రాజకీయాలు, రాజనీతి
polity: రాజకీయాలు
poll: casting votes. ఓటుచేయుట, ఓటు వేయుట, recording of votes. వోట్ల నమదు, number of votes cast. వేయబడిన వోట్లు, place where votes are cast. వోట్లు వేయు చోటు
poll tax: a tax of so much per head or person. తలపన్ను, మనిషి ఒక్కింటికి వేసే పన్ను, జుట్టు పన్ను
polling: వోట్లు వేయుట
polling booth: వోట్లు వేయు కేంద్రం, పోలింగు బూతు
pollute: కలుషితం చేయు
pollution: కాలుష్యము
polyandry: బహు భర్తృత్వ వివాహ వ్యవస్థ
polyarchy: అనేకుల పరిపాలన
polyclinic: బహుళ నైపుణ్యాల వైద్యకేంద్రము
poly (eco): monopoly. ఏకవ్యక్తి గుత్తాధికారం, ఒక్కని గుత్తాధికారం,duopoly. ద్వివ్యక్తి గుత్తాధికారం, ఇద్దరి గుత్తాధికారం, oligopoly. కొద్దిమంది గుత్తాధికారం
polygamist: బహుపత్నీకుడు, బహు పత్నిత్వవాది
polygamous: బహుభార్యాత్వ సంబంధ
polygamy: బహుభార్యాత్వం
polytechnic: బహుళ సాంకేతికతల విద్యాసంస్థ
polytheism: బహుదేవతా వాదం
pomp: వైభవం, ఆడంబరం
pompous: వైభవోపేత, ఆడంబరం గల
pond: కుంట, గుంట, కోనేరు

ponder: think about. ఆలోచించు, consider. పరిగణించు
ponderous: heavy. భారమైన, unwieldy. అలవికాని, tedious. విసుగు పుట్టించెడు, tiresome. అలసట కల్గించు
pontoon: a pontoon bridge. నౌకా సేతువు, పడవల వంతెన, a flat bottomed boat. బల్ల కట్టు పడవ
pony: తట్టు గుర్రం, పొట్టిగుర్రం
pool: గుండం, కోనేరు, మొత్తం పందెపు సొమ్ము, వివిధ భాగస్థుల హక్కు మొత్తం
pool prices: సమకూర్చిన ధరలు / వెలలు
pool rates: సమకూర్చిన రేట్లు
pooled wagons: సమకూర్చబడిన వ్యాగన్లు, గూడ్సు పెట్టెలు, మాలు డబ్బాలు
poor: దరిద్ర, బీద, పేద
poor house: alms house: బిచ్చం పెట్టు ఇల్లు, బీదల సత్రం
poor law: దారిద్ర్య చట్టం
poor relief: పేదల ఊరట/ ఉపశమనం
poorest: అతిబీద, నిరుపేద
pope: మత పెద్ద: pomp: ఆడంబరం
populace: సామాన్య ప్రజ
popular: accepted. ఆదరించబడిన, ప్రజాదరణ గల,
popularity: పలుకుబడి, అభిమానము
popular election: ప్రజాదరణ ఎన్నిక
popular government:ప్రజాదరణగల ప్రభుత్వం
popularize: జనప్రియం చేయు, అందరికి మేలు
population: జనాభా, జనసంఖ్య
populous parts of the city: నగరంలో జన వత్తిడి, సమ్మర్దం గల భాగాలు, poramboke. పొరంటోకు, porcelain cup. పింగాణీ కప్పు, పింగాణీ పాత్ర
pore: చిన్నరంధ్రము: portable: వెంటతీసుకుపోగల
portage: స్వంతసరుకులు/ సామగ్రి
porter: మోతకూలి
portfolio: శాఖ, మంత్రిత్వ శాఖ

poramboke: village common land. పొరంబోకు
porcelain cup: పింగాణీ కప్పు, పింగాణీ పాత్ర
porch: ద్వార మండపం
port: ఓడరేవు
port administrative officer: ఓడరేవు పాలనాధికారి
port advisory committee: ఓడరేవు సలహా సంఘం
port authorities: ఓడరేవు అధికారులు
port charges: ఓడరేవు ధరలు
port commissioner: ఓడరేవు కమీషనరు
port dues: ఓడరేవు పన్ను బకాయిలు
port health officer: ఓడరేవు ఆరోగ్యాధికారి
port limits: ఓడరేవు హద్దులు
port of call: ఓడల విశ్రామ స్థానం
port of discharge: where cargo is taken out. సరుకు దించు ఓడరేవు
port of loading: సరుకు ఎక్కించు ఓడరేవు
port of origin: ఓడ బయలుదేరిన రేవు
port of shipment: సరుకు ఎక్కించు ఓడ రేవు
port operations: ఓడరేవు కార్యకలాపాలు/వ్యవహారాలు
port overtime bes: అతిరిక్త అధిక కాలం
port police: ఓడరేవు పోలీసు
port quarantine: క్వారంటీను రోగ కారణాన
port trust: సంస్థ
port trust ('trust' from @): ఓడరేవు ట్రస్టు, పోర్టు ట్రస్టు
port trust (railway): ఓడరేవు రైలుమార్గం
port trust charges: ఓడరేవు సుంకాలు
port trust commissioner: ఓడరేవు కమీషనరు
portability: సులభంగా తీసుకొని పోదగిన స్థితి, సులభ వాహ్యత
portion: భాగం, అంశం
portion of the produce of land: భూమి పంట భాగం, ఫలసాయ భాగం

portrait: ముఖాకృతి చిత్రం, ప్రతికృతి,చిత్రం
pose: భంగిమ, భంగిమ చూపు, ప్రదర్శించు
position: స్థితి, హోదా, situation.పరిస్థితి, ఉద్యోగం, office. ఉద్యోగం, అధికారం, post. పదవి, job. ఉద్యోగం, berth. an allotted place, an appointment. శయన స్థానం, ఉద్యోగం, లంగరు స్థానం, capacity (@). శక్తి, సామర్థ్యం, అధికారం, place. స్థలం, స్థానం, putsuit. అభిమాన విషయం, seat. స్థానం, ఆసనం, సీటు
position to dominate the will: అన్యాభిప్రాయ దమనస్థితి, ప్రాయాని అదుపులో నుంచుకొను స్థితి, అణచు స్థితి
positive: నిశ్చయాత్మక ప్రమాణం, నిశ్చయాత్మక, వాస్తవిక, అసందిగ్ధ
positive (elec.): ధన, నిశ్చయాత్మక, నిజమైన, వాస్తవిక
positive (photog.): ఫొటో, negative. ప్రతిచ్ఛాయ, నెగెటివు ఫోటో
positive and negative evidence: నిరూపణ, నిరాకరణ సాక్ష్యం, అవునను సాక్ష్యం, కాదను సాక్ష్యం
positive check(eco): సహజ నిరోధం
positive evidence: నిరూపణ/నిశ్చయాత్మక సాక్ష్యం
positive number: ధనసంఖ్య
positive print: అనుచ్ఛాయ ఫోటో, పాజిటివ్ ఫోటో
positive proof: నిశ్చయాత్మక ప్రమాణం / రుజువు
positive utility: వాస్తవిక ప్రయోజనం, నిశ్చయ (అసలు) ఉపయోగం
positively: సానుకూలముగా, అనుకూలంగా, కోరుకున్నట్లుగా
positive proof: అనుకూల రుజువు
posse: a force with legal authority; a detachment, as of police. అధికారదళం, పోలీసు దళం మొదలగు
posse (possibility):సంభావ్యత, వీలు, శక్యత, అవకాశం
possess: ఉంచుకొను: possessed: ఆవహించబడిన,
possess (law): స్వాధీనంలో నుంచుకొను
possession: స్వాధీనం, కబ్జా, స్వవశం, ధారణం, as British~. అధీన ప్రాంతం, వలస ప్రాంతం, ownership. యాజమాన్యం, స్వామ్యం, enjoyment. అనుభవం, actual~. వాస్తవిక కబ్జా / అధీనం, constructive~. సంభావిత స్వాధీనం, adverse~. వ్యతిరేక స్వాధీనం

possession follows title: హక్కు మూలం ననుసరించి కబ్జా జరుగును
possession in fact: వాస్తవిక స్వాధీనం / కబ్జా
possessive: కలిగియున్న
possession of explosives: పేలుడు వస్తువుల స్వాధీనం, దగ్గర ఉంచుకొనుట
possession of land: భూమి స్వాధీనం
possession utility: స్వాధీనత ఉపయోగం, కబ్జా ప్రయోజనం
possessor: కబ్జాదారు, స్వాధీనదారు
possessory action: కబ్జావిషయక చర్య
possessory lien: కబ్జా విషయక ధారణాధికారం
possessory title: కబ్జా ద్వారా హక్కు, a title gained bypossession. కబ్జా ద్వారా పొందిన హక్కు మూలం
possibility: సాధ్యత, అవకాశం, వీలు
possible: సాధ్యమైన, అవకాశం గల,వీలైన,practicable. యోగ్యమైన, practical. వ్యావహారికమైన, అభ్యాస సిద్ధమైన
possibly: సాధ్యంగా, బహుశః
possibilist: అవకాశవాది
post: పదవి, స్థానం, టపా, తపాలా, నియోగించు, నియుక్తపరచు, (prefix)అనంతర, యుద్ధానంతర, ఉద్యోగం, పదవి
post and telegraph audit office: తంతితపాలా లెక్కల తనిఖీ కార్యాలయం
post and telegraph services: తంతి తపాలా సిబ్బంది
post card: పోస్టు కార్డు
post date: అనంతర తేదీ, అనంతర తేదీ వేయుట, తరువాత తేదీ
postdated cheque: అనంతర తేదీ వేసిన చెక్కు
post facto sanction: కార్యానంతర అనుమతి / మంజూరీ
post harvest estimate: పంటకోత / కళ్లం, అనంతరపు అంచనా
post mark: పోస్టు ముద్ర
post obit: effective, or to take effect after death. మరణానంతం అమలులోనికి వచ్చు
post obit bond: మరణానంతరం అమలులోనికి వచ్చు పత్రం, దస్తావేజు
post office: పోస్టు ఆఫీసు, తపాలా ఆఫీసు

post office act: పోస్టు ఆఫీసు చట్టం
post office banks: పోస్టు ఆఫీసు సేవింగ్సు బ్యాంకులు
post office box: పోస్టు పెట్టె, తపాలా పెట్టె
post office cash certificates: తపాలా నగదు పత్రాలు
post office national savings certificate: జాతీయ తపాలా పొదుపు పత్రం
post restante: తపాలా కార్యాలయంలో ఉంచిన వస్తువులు
postage: పోస్టేజి, తపాలా చార్జి
postage stamp: పోస్టు బిళ్ల, టప్పా, టిక్కెట్టు, తపాలా టిక్కెట్టు
postal: పోస్టు బాపతు, పోస్టలు
postal ballot: తపాలా ద్వారా వేయు ఓటు
postal and telegraph service: తంతి తపాలాశాఖ / ఉద్యోగం/సేవలు
postal article: తపాల వస్తువు, పంపిన, వచ్చిన
postal cash certificate: తపాలా నగదు పత్రం
postal officer: తపాలా అధికారి
postal order: పోస్టలు ఆర్డరు, తపాలా డబ్బు చీటి
postal service: తపాలా శాఖ
postal stamp: పోస్టు బిళ్ల, తపాలా టిక్కెటు
postal stationery: పోస్టు / తపాలా వ్రాత సామగ్రి, పోస్టలు స్టేషనరి
postal voting: పోస్టు ద్వారా ఓటుచేయుట
post: audit: లెక్కల తనిఖీ అనంతరం
post dated: రాబోయే తేదిని వేసిన
post dated cheque: రాబోయే తేదితో ఇచ్చిన చెక్కు
post bag: తపాలా సంచి
post box: తపాలా పెట్టె, letter box. ఉత్తరాల పెట్టె
poster: ప్రకటన పత్రం, గోడ పత్రము
post entry: తరువాత పద్దు
posterior:వెనుకవైపుకు చెందిన
posterity: సంతతి, రాబోవు తరాలు
post free: పోస్టు ఉచితం

Post Graduate: పట్టభద్రానంతర, పోస్టు గ్రాడ్యుయేటు
Post Graduate course: పట్టభద్రానంతర చదువు
Posthumous award: మరణానంతర పురస్కారము
posthumous child: పితృ మరణానంతర జాత శిశువు
post meridiem: P. M. , p. m. ,సాయంత్రము
post mortem: వైద్యపరిశోధనకై శవపరీక్ష
post mortem report: శవపరీక్ష నివేదిక
postnuptial: శోభనము అనంతర
post obit: మరణానంతర
posting: పోస్టు చేయుట, నియుక్తుని చేయుట, accounts. నమోదు చేయుట
posting: నియామకం / చేయుట
posting a letter: ఉత్తరం పోస్టు చేయుట
posting entries: పద్దులు నమోదు
posting of transaction(Accts.) వ్యవహారాల నమోదు
postliminium: యథా పూర్వ స్థాపనం, యుద్ధం నందు పట్టుకొనబడిన వ్యక్తి స్వదేశానికి వచ్చినప్పుడు/తిరిగి పట్టుకొనబడినప్పుడు అతనికి యథాస్థితిని కలిగించు హక్కుకు సంబంధించిన న్యాయసిద్ధాంతం
postman: తపాలా బంట్రోతు, టపా జవాను
postmaster: పోస్టు మాస్టరు
postmaster general: పోస్టు మాస్టరు జనరలు
postmortem: మరణానంతర
postmortem examination: autopsy: శవస్థాన పరీక్ష, మరణ కారణం తెలుసుకోవటానికి చేయు శవ సూక్ష్మపరీక్ష
post natal: జననానంతర
post paid: పోస్టేజి చెల్లింపబడినది
postpone: వాయిదా చేయు, adjourవాయిదా వేయు, prorogue. స్థగితం చేయు delay. ఆలస్యం చేయు
postponement: వాయిదా వేయటం
postprandial: భోజనము తరువాత

postponed: వాయిదా పడిన
Post Script: అనంతర లేఖనం, తర్వాత వ్రాసినది,
postulates of Economics: అర్ధశాస్త్ర మూలసూత్రాలు
postulation: మూలసూత్ర నిర్ణయం
postulate: guess. ఊహించు, suggest. సూచించు, propose. ప్రతిపాదించు
postulatory: ఊహా సంబంధ
posture: భంగిమ
post war: యుద్ధము తరువాతి
post war development: యుద్ధానంతర అభివృద్ధి
posy: bouquet. పూలగుత్తి, పుష్పగుచ్ఛము
potable: తాగుటకు పనికివచ్చు
pot: కుండ, పాత్ర
potency: మగతనం, శక్తి, పుంస్త్వం
potent: శక్తిగల
potential: గర్భిత, లోని, సంభావ్య, అవ్యక్త
potential existence: గర్భిత అస్తిత్వం, సంభావ్య అస్తిత్వం
potential wealth: గర్భిత / సంభావ్య సంపత్తి
potentiality: సామర్ధ్యము
potentially: గర్భితంగా, సంభావ్యంగా
potentiate: సమర్ధవంతునిగా చేయు
potentials: గర్భిత సాధనాలు, సంభావ్య సాధనాలు
potently: సమర్ధవంతంగా
pound: పౌండ్, (డబ్బు విలువ)
pottery: మట్టి పాత్రలు, కుమ్మరి పని
poultry: కోళ్లు వగైరా
poultry farming: poultry husbandry: కోళ్లు (మొ. వాని) పెంపకం
pound (cattle): బందెల దొడ్డి
pound register: బందెల దొడ్డి రిజిష్టరు

poverty: దారిద్ర్యం, పేదరికం, indigence. నిర్ధనత, want. అభావం, లేమి, లోపం, opp.need. అవసరం,
power: అధికారం, శక్తి, సత్తా, విద్యుచ్ఛక్తి, బిజిలీ
power cleaning: విద్యుచ్ఛక్తి ద్వారా శుభ్రత, బిజిలీ ద్వారా శుభ్రత
power of attorney: తన అధికారాన్ని మరొకరికివ్వటం
power coupled with an interest: స్వార్థంతో కూడిన అధికారం, ప్రయోజనంతో కూడిన అధికారం
powerhouse: విద్యుచ్ఛక్తి కేంద్రం, బిజిలీ గృహం
power in gross: అధికారం, ముఖ్యంగా మరియొకరి నుండి పొందిన ప్రత్యేకాధికారం
power in trust: ధర్మసంస్థ అధికారం,
power of appointment: నియమించు అధికారం
power of attorney: ముఖార్ నామా, అధికార బదిలీ
power of sale: విక్రయాధికారం, అమ్ము అధికారం
power of sanction: మంజూరీ అధికారం
power plant: విద్యుచ్ఛక్తీ ఉత్పాదక భారీ యంత్రం
power potential: గర్భితశక్తి, సంభావ్య శక్తి
power station: విద్యుచ్ఛక్తి కేంద్రం
power supply: విద్యుచ్ఛక్తి సరఫరా
power to save: పొదుపు శక్తి, సంచయ శక్తి
powerful: శక్తియుత
powers of court: కోర్టు, న్యాయస్థాన అధికారాలు
practicable: ఆచరణీయమైన, యోగ్యమైన, సాధ్యమైన
practicable as far as: సాధ్యమైనంత వరకు ఆచరణీయ, యథాసాధ్య, వీలైనంత వరకు ఆచరణీయ
practical: వ్యావహారికమైన, అభ్యాస సిద్ధమైన, అనుభవ సిద్ధమైన, ఉపయోగ్య, ఆచరణీయ
practical examination: శాస్త్ర ప్రయోగ పరీక్ష
practical advantage: శాస్త్రప్రయోగ, లాభం,
practical application: సాధారణ అన్వయం
practical experience: ప్రయోగసిద్ధ అనుభవం

practical record: శాస్త్రప్రయోగ రికార్డు
practical shape: వాస్తవిక/ఆచరణ యోగ్య రూపం
practical work: ఆచరణాత్మక చర్య, శాస్త్రప్రయోగ చర్య,
practice: అభ్యాసం, వృత్తి, ఆచరణ, ఆచారం
practically: అనుభవసిద్ధంగా, వాస్తవంగా
practician: వృత్తిలో కలవాడు
practice of law: వకాలతు, న్యాయవాద వృత్తి
practice of medicine: వైద్య వృత్తి
practice of osteopathy: అస్థి/ఎముకల చికిత్సా వృత్తి
practice of pharmacy: మందుల తయారీ వృత్తి,
practice of surgery: శస్త్ర చికిత్సా వృత్తి
practice of the court: న్యాయస్థాన ఆచరణ విధానం
practise: సాధన, వృత్తి, అభ్యాసన
practise a profession: వృత్తిని అవలంబించు
practising dentist: దంత చికిత్సా వృత్తిలోనున్నవాడు
practising lawyer: వకాలతు చేయుచున్న వకీలు, వృత్తిలోనున్న న్యాయవాది
practitioner: వృత్తిలోనున్న / వృత్తినవలంబించిన వ్యక్తి
praedial: of the nature of land, landed. భూగత, భూసంబద్ధ, భూమిలో పాతుకొనియున్న
praedial / real servitude: స్థావర అనుభుక్తి భారం
praedial servitude: భూ సంబంధ అనుభుక్తి భారం
pragmatic: practical. ఆచరణీయ, realistic. వాస్తవ, matter of fact, యదార్ధంగా, down to earth. అతి సాధారణ
praise: ప్రశంస, ప్రశంసించు, పొగడు, పొగడ్త
praiseworthy: ప్రశంసించదగిన
prandial: భోజన సంబంధ
prank: చిట్కా, హాస్యోక్తి
pray: ప్రార్ధించు
prairies: పచ్చిక బయళ్లు
prayer: ప్రార్ధన

prayer book: ప్రార్థనా పుస్తకం
praying: ప్రార్థించుచున్న, నివేదించుచున్న
preach: బోధించు, ప్రవచించు
pre acquaint: ముందే పరిచయము గల
pre plan: పూర్వ యోచన, పూర్వ ప్రణాళిక
preamble: ప్రస్తావన
pre audience: right to prior hearing.
ముందుగా/ మొదట వినిపించు హక్కు
pre audit: లెక్కల తనిఖీ పూర్వం/జరగకముందు
pre basic school: ప్రాతిపదిక పూర్వ పాఠశాల,
precarious: పరాయత్త, uncertain, unwarranted. అనిశ్చిత, సందిగ్ధ, అపాయకర, దైవాధీన.ప్రమాదకర
precarious possession: పరాయత్త కబ్జా, పరాయత్త స్వాధీనం. మరొకని ఇష్టం/అనుమతిపై ఆధార కబ్జా
precatory: ప్రార్థనాత్మక, సిఫారసు పూర్వక
precatory trust: ప్రార్థనాత్మక విశ్వాస పూచీ ట్రస్టు,
precatory words: వీలునామా ప్రార్థనా వాక్యాలు
precaution:ముందు జాగ్రత్త, పూర్వోపాయం, జాగరూకతలు
precautionary stage: పూర్వోపాయ స్థితి, ముందు జాగ్రత తీసుకొను దశ
precede: దారిచూపు, దారివేయు, ముందుగా వచ్చు
precedence: పూర్వత
precedence of business: వ్యవహార పూర్వత
precedent: పూర్వ సంభవిత, పూర్వం జరిగిన, ముందు జరిగిన, పూర్వ దృష్టాంతం, పూర్వ ప్రమాణం
preceding: పూర్వ, పూర్వగత
preceding census: పూర్వ జనాభా
precept (law): any command in the nature of process. ఆదేశం, process. కోర్టు వ్యవహారాదేశం, mandate. హుకుం, commandment. ఆజ్ఞ, principle. సూత్రం, maxim. నీతి వచనం, సూక్తి, doctrine. సిద్ధాంతం, tenet. నమ్మకం, సిద్ధాంతం, అభిప్రాయం, dogma. ప్రశ్నింపరాని ధర్మం, స్థిరాభిప్రాయం, aphorism. కారిక, సూక్తి, rule. నియమం

precinct: సరిహద్దు, పరిధి
precincts of prison: జైలు హద్దులు, కారాగార పరిధులు
precious: వెలగల, అమూల్యమైన
precipitate: sudden హఠాత్తుగా, hurried. హడావుడి, swift. వేగము, hasteత్వరపెట్టు
precious stone: రత్నం
precis: సంగ్రహ లేఖనం
precise: clear, precise and indubitable evidence. సరియైన, స్పష్టమైన, నిర్వివాదమైన
precise picture: యథార్థస్థితి, యథార్థ చిత్రణం
precise writing: సంక్షిప్త రచన
precise meaning: క్లుప్త భావము
precisely expressed: స్పష్టంగా వెలడిచేయబడిన
preclude: ఆటంకపరచు, నిరోధించు, ప్రతిబంధించు
preclusion: తప్పించుకోవటం, ఊహించటము
precocious: ఈడుకు మించిన బుద్ధిగల, అకాల పక్వ
precognition: ముందే గుర్తించటం
preconceive: ముందుగా అర్థము చేసుకొను
preconceived: పూర్వ చింత, ముందే అనుకొనినది,
preconception: పూర్వ చింత, పూర్వ భావన'
preconize: ముందే గుర్తించు
predate: గడచిన తేది వేయు
precondemn: decide before hearing the evidence. విచారణకు ముందే దోషియని నిర్ణయించు
predecessor: పూర్వాధికారి, ancestor. పూర్వీకుడు
ముందుండినవాడు, పూర్వుడు, ముందువాడు,
predecessor in title: పూర్వం హక్కు మూలం గలవాడు
predecessor in interest: పూర్వ ప్రయోజనం / హితంకలిగి యుండినవాడు
predestinarian: అదృష్టవాది, ప్రారబ్ధవాది
predestination: విధి, ప్రారబ్ధం, పూర్వ నిర్ణీతం
predetermine: ముందే నిర్ణయించు

predetermination: ముందుగా తీసుకునే నిర్ణయము
predestined: ప్రారబ్ద నిర్ణీత, విధి నిర్ణీత
predestined interpretation: పూర్వ నిర్ణీత, వ్యాఖ్యానం
predicate: in grammer, as against subject. క్రియా పదం
predication: భవిష్యత్తును ఊహించటం
predict: ముందుగా ఊహించు
predictor: భవిష్య సూచకుడు
prediction: భవిష్యత్తు చెప్పటం
predominance: ఆధిపత్యము, ప్రాముఖ్యము
predominant: ప్రబలమైన, ప్రధానమైన
pre empt: పూర్వ క్రయాధికారాలను ఉపయోగించు, మొదట కొను అధికారం ఉపయోగించు, arrogate. గర్వించు, అర్హత లేకున్నను ఉన్నట్లు బావించుకొను, usurp.లాగుకొను,appropriate.వినియోగించుకొను, seize. స్వీకరించు, పట్టుకొను, ex:communication బహిష్కారం, వెలి వేయుట, confiscate. ప్రభుత్వం స్వాధీన పరచుకొను
pre-emption: పూర్వక్రయాధికారం, మొదట కొను అధికారం, right of pre-emption పూర్వ క్రయాధికారపు హక్కు, ముందే ఖాళీ చేయటం
pre-emptor: పూర్వ క్రయాధికారి, ముందుగా కొను హక్కు గలవాడు
pre-existing: పూర్వవర్తి, ముందు ఉన్న
pre-existing debt: పూర్వపు రుణం, వెనుకటి అప్పు
pre-elect: ముందే ఎన్నిక కాబడిన
pre: experimental period: ప్రయోగ పూర్వ కాలం
preface: పీఠిక, ఉపోద్ఘాతం, ఆముఖం
prefect: పాలకుడు, విద్యార్థి వసతిగృహ, పర్యవేక్షకుడు
prefer: prefer an appeal. దాఖలు చేయు, estimate higher. ఎక్కువగా అగ్రగణనంను ఇచ్చు
prefer the charge: నేరారోపణ చేయు
prefer an appeal: విజ్ఞప్తినే ఇష్టపడు
preferable: అధిగణ్య, మేలైన
preferably: అధిగణ్యంగా, మేలుగా
preference: దాఖలు, అధిగణనం, ఎక్కువ ఇష్టం, అభిమానం

preference bonds: సామాన్య వాటాలకు పంచుటకు పూర్వం నిర్ణీత వడ్డీని పొందు పత్రాలు
preference creditors:రుణ అభిమాన, అధిగణ్య దాతలు
preference dividend: ముందుగా పంచవలసిన లాభం
preference schemes:ముందు అమలుపరిచిన పథకాలు
preference shares: ముందుగా పంచిన వాటా
preference stock: ముందుగా పంచవలసిన మూలధనం
preference system:ముందు గణన చేయవలసిన పద్ధతి
preferential: ప్రథమ గణ్య
preferential claim: ముందుగా కోరు హక్కు
preferential creditor: అభిమాన అధిగణ్య రుణదాత
preferential margins: ముందుగా లెక్కించిన వంతులు
preferential payment: ముందుగా చేసిన చెల్లింపు
preferential tariff: ముందుగా గణన చేయవలసిన, సుంకపు జాబితా (పట్టీ)
preferential vote: ప్రాధాన్యతా ఓటు
preferment: అధిగణనం
preferred: అధిమాన్య, అధిగణన చేయబడిన
preferred dividend: అధిమాన్య లాభాంశం
preferred stock: లాభం ముందుగా పంచిన మూలధనం
prefix: మాటకు ముందు చేర్చునది
pregnancy: గర్భ ధారణం
pregnant: గర్భవతి, గర్భిణి, గర్భిత, పిండం దాల్చిన,
prehension: స్వాధీనము
prehistoric: చారిత్రక కాల పూర్వపు
pre harvest estimate: పంట కోతకు పూర్వ అంచనా
prejudge: విచారణకు పూర్వమే నిర్ణయించు
prejudgement: ముందుగా తీర్పు చెప్పటం
prejudice: ప్రతికూలాభిప్రాయం, పక్షపాతం, దురభిప్రాయ, పూర్వాభిప్రాయం
prejudice: ప్రతికూలాభిప్రాయం, పూర్వ భావన
prejudiced:పూర్వనిశ్చితాభిప్రాయము గల

prejudicial: ముందే ఒక అభిప్రాయం ఏర్పరచుకున్న
prejudicially: ప్రతికూలంగా, affect prejudicially. ప్రతికూలంగా పరిణమించు
prejudicially affected: ప్రతికూలంగా పరిణమించిన
preliminary: ప్రస్తావిక, తొలి, మొదటి, ప్రారంభిక
preliminary arrangements: ప్రారంభిక వ్యవస్థలు, మొదటి ఏర్పాట్లు
preliminary estimates: మొదటి అంచనాలు
preliminary examination: ప్రారంభ పరీక్ష
preliminary expenses: మొదటి ఖర్చులు/వ్యయాలు
preliminary forecast: ప్రారంభిక జోస్యం, భవిష్యత్ సూచన
preliminary injunction:ప్రారంభ/ప్రాథమిక నిషేధాజ్ఞ
preliminary investigation: ప్రారంభ పరిశీలన
preliminary objection: ప్రథమా క్షేపణ
preliminary or interlocutory injunction: ప్రారంభిక / తాత్కాలిక నిషేధాజ్ఞ
preliminary point: ప్రారంభికాంశం, ప్రశ్న
preliminary survey: ప్రారంభిక పర్యాలోకనం / సర్వే
preliminary test: ప్రథమ పరీక్ష, ప్రారంభిక పరీక్ష
prelude: ప్రవేశకం, preface. ఉపోద్ఘాతం, తొలి పలుకు
premature: happening before time. పూర్వపక్వ, సమయాత్పూర్వ పరిణత
premature labour:నెలలు నిండని నొప్పులు/ప్రసవ వేదన
premature death: అకాలమరణము
premature retirement: ముందుగా పదవీ విరమణ
premature termination: ముందే తొలగించటం
premeditate: పూర్వాలోచన చేయు
premeditated: ముందే రూపొందించబడిన
premeditated murder: ముందే ఆలోచించబడిన హత్య
premeditated design: పూర్వాలోచిత పథకం
premeditatedmalice: ద్వేషం
premeditatedly: పూర్వాలోచితంగా
premeditation: పూర్వాలోచనం, పూర్వయోచన పూర్వాలోచన

pre miditated killing: పూర్వాలోచిత హత్య
premier: ప్రధాన, అగ్రగణ్య, ఉత్తమ, మొదటి
premise: ఆధారాంశం
premises: స్థానం,పరిసరం, ఆవరణ, సంస్థ ఆవరణ
premises intended for humanhabitation: మానవ నివాసానికి ఉద్దేశింపబడిన స్థానం
premises of a deed: దస్తావేజు పూర్వ పీఠిక
premium: ప్రీమియం, బీమాకు చెల్లించవలసిన సొమ్ము, లాభం, at premium. అధిక లాభంపై
premium on debentures: డిబెంచర్ల పై అధిక విలువ
premium on lease: కౌలుపైన అధికలాభం
premium on shares: వాటాల పైన అధిక లాభం
pre natal: ప్రసవమునకు ముందు
preoccupation: కార్య నిమగ్నత, పూర్వాక్రమణ
preoccupied: పూర్వాక్రమిత, కార్య నిమగ్న,అన్యమనస్క
prepage: వెనుకటి పుట, ముందుపుట
prepaid: ముందు చెల్లించబడిన
prepaid expenses: ముందు చెల్లించబడిన ఖర్చులు
prepaid voucher: ముందు చెల్లించబడిన రసీదు
preparation: సన్నద్దత, తయారు కావటం, సిద్ధమగుట
preparation of samples: నమూనాల తయారీ
preparations: యత్నాలు, సన్నాహాలు
preparatory: సన్నద్ధత సంబంధ
prepare: తయారు చేయు, సన్నద్ధము చేయు
prepared: సిద్దం చేయబడిన, సంసిద్ధ
prepay: ముందుగా చెల్లించు
prepay station: ముందు చెల్లింపు చోటు
prepayment: ముందు చెల్లింపు
preplanned air support:పూర్వ యోజిత విమాన సహాయం
preponderance: అధిక్యం, బాహుళ్యం
preponderance of evidence: సాక్ష్య బాహుళ్యం

preponderance of proof: ప్రమాణ బాహుళ్యం
prepossess: ముందే స్వాధీనములో కలిగియున్న
prepossession: ముందే స్వాధీనత
pre requisite: requirement. కావలసినది, qualification.అర్హత
preposterous: irrational, utterly foolish, nonsensical. అర్ధరహిత, అసంగత, మూర్ఖ
prerogative: పరమాధికారం, విశిష్టాధికారం
right. అధికారం,
perquisite. పరిలబ్ధి, స్వార్జితం, privilege. ప్రత్యేకాధికారం, birth right. జన్మహక్కు
prerogative court:అర్హత న్యాయస్థానం
prerogative legislation: విశిష్టాధికారంగల శాసనం
prerogative of mercy: కరుణచూపు విశిష్టాధికారం
prerogative writ: విశిష్టాధికార రిట్టు
prescribe: ఆజ్ఞాపించు, విధించు, ముందునిర్ణయించు, విహితం చేయు, నిర్ణయించు
prescribed: విహిత, నిర్ణీత
prescribed area: నిర్ణీత క్షేత్రం, నిర్ణీతప్రాంతం
prescribed by law: చట్టముచే నిర్ణయించబడిన
prescribed date: నిర్దేశిత తేది
prescribed manner: నిర్దేశిత విధానము
prescribed rule: నిర్దేశిత నియమము/ నిబంధన
prescribed day: నిర్ణీత దినం
prescribed form: నిర్ణీత ఫారం / నమూనా
prescribed limit: నిర్ణీత హద్దు
prescribed rate: నిర్ణీత రేటు
prescribed therein: అందు నిర్ణీతమైన
prescribed time scale: నిర్ణీత వేతనాభివృద్ధి క్రమం
prescriber of a medicine. ఔషధ నిర్ణాయకుడు
prescription (law): extinguished. అంతరించిన, prolonged failure. దీర్ఘకాలిక వైఫల్యం, చిరానుభవం వలన హక్కు సంపాదనం
prescription (med): prescribing. మందు చీటీ, a medical recipe. ఔషధ యోగం

prescriptive: సూచనా విషయ, నిర్దేశిత
prescriptive right: చిరానుభవ లబ్ధాధికారం
presence: ఉనికి, హాజరీ, సమక్షం
present: ఉన్న, హాజరైన, పారితోషికం, కానుక,వర్తమాన, హాజరైన, హాజరగు, హాజరుచేయు, ప్రవేశ పెట్టు, introduce. ప్రవేశపెట్టు, పరిచయం చేయు, move. ఉపపాదించు, propose. ప్రతిపాదించు, resolve. తీర్మానించు
present a bill: చిత్తు చట్టాన్ని/ బిల్లును ప్రవేశపెట్టు
present an indictment, to: నేరారోపణాన్ని ప్రస్తావించు
present right of appeal: అపీలుకు ప్రస్తుతాధికారం
present time: ప్రస్తుత కాలం
present value: ప్రస్తుత మూల్యం
present worth: ప్రస్తుతపు విలువ, ప్రస్తుత యోగ్యత
presentation: బహూకరణం, వివరణ విధానం
presentation of a bill: చిత్తుచట్టాన్ని / బిల్లును ప్రవేశపెట్టుట, హుండీని చెల్లింపుకై ముందుంచుట
presentation of a cheque: చెక్కును దాఖలు చేయుట
presentation of an address: సన్మాన పత్ర సమర్పణ
presentation of current statistics in charts, graphs and other pictorial media: వర్తమాన గణాంక ప్రదర్శన, చార్టు, గ్రాఫు చిత్రాల ద్వారా ప్రదర్శన
presentation of data: ఆధార సామాగ్రి సమర్పణం
presented: సమర్పితం
presentee: నివేదించువాడు, సమర్పించువాడు
presently: వర్తమానంలో, ఇప్పుడు
presentment for payment: చెల్లింపుకై దాఖలు
presentment: సమర్పణం
preservable: సంరక్ష్య, నిలువ ఉంచదగిన
preservation of forests: అటవీ పరిరక్షణ
preservation of fruits: ఫల పరిరక్షణ
preservation of juice: రస పరిరక్షణ

preservation of order: శాంతి పరరిక్షణ
preservation: పరిరక్షణ, conservation.సంరక్షణ, protection.రక్షణ
preservatives: పరిరక్షక ద్రవ్యాలు
preservator: పరిరక్షకుడు
preserve: పరిరక్షించు
preserve: పరిరక్షించు, భద్రపరచు, కాపాడు
preserve order: శాంతిని పరిరక్షించు
preservers: చెడిపోకుండ నిలువ చేయువారు
preside: అధ్యక్షత వహించు
presidency: superiority as in work. శ్రేష్ఠత, ప్రధానత, office of president. అధ్యక్ష పదవి, అధ్యక్ష పదవీ కాలం
president: of indian republic. రాష్ట్రపతి / భారత, అగ్రణి, chairmaఅధ్యక్షుడు, చైర్మను, speaker. సభాపతి
president of council: పరిషత్తు అధ్యక్షుడు
president, district board: జిల్లా బోర్డు అధ్యక్షుడు
president's vote: అధ్యక్షుని ఓటు
presidential rule: అధ్యక్ష పాలన
presider: అధ్యక్షత వహించువ్యక్తి
presiding: అధ్యక్షత వహించుచున్న
presidium: అధ్యక్షస్థానము,
presiding judge: అధ్యక్షత వహించుచున్న న్యాయాధిపతి
presiding officer: అధ్యక్షత వహించుచున్న అధికారి
press: ప్రెస్సు, పత్రికా ప్రపంచం, సమాచారం, అదుముడు మర, ముద్రణ యంత్రం, ముద్రణాలయం
press conference: పత్రికా సమావేశము
press correspondent: పత్రికా విలేఖరి
press adviser: పత్రికా సలహాదారు
press campaign: newspaper propaganda. పత్రికా ప్రచారం
press censorship: వార్తల పూర్వ పరిశీలనం

press gallery: ప్రెస్ గ్యాలరీ, విలేఖరుల స్థానం
press notes: పత్రికా ప్రకటనలు
press report: పత్రికా సమాచారం
press printing: ముద్రణాలయం
press adviser: వార్తాపత్రికా సలహాదారు
press communique: ప్రెస్ కమ్యూనిక్, పత్రికా ప్రకటన
pressing: అదుమునది, అనివార్య, urgent. అత్యవసర
press reporter: పత్రికా విలేకరి
press: representative: పత్రికా ప్రతినిధి
pressman: పాత్రికేయుడు
pressure: ఒత్తిడి
pressure cooker: ఒత్తుడు వంట పాత్ర
pressure of population on land: భూమిపై జనాభా ఒత్తిడి
pressure on money market: మార్కెటు డబ్బు ఒత్తిడి / కటకట
prestige: status. హోదా, reputation.ప్రతిష్ట
presume: guess. ఊహించు, believe. విశ్వసించు
presumption: ఊహ, నమ్మకం, నమ్మినది, భావన, సిద్ధపడుట
presumption: నిజమను భావన
presumption of fact: వాస్తవాంశ భావన
presumption of innocence: నిర్దోషిత్వ భావన
presumption of law: న్యాయాంశ భావనః
presumption of legal knowledge:న్యాయశాస్త్రజ్ఞానం
presumption of payment: చెల్లింపు భావన
presumptive: సంభావ్య
presumptive damages:'exemplary','vindictive' 'primitive' damages. కఠోర నష్ట పరిహారం
presumptive evidence: సంభావ్య సాక్ష్యం
presumptive heir: సంభావ్య వారసు
presumptive notice: సంభావ్య సూచన

presumptive pay: సంభావ్య వేతనం
presumptive proof: సంభావ్య ప్రమాణం
presumptive successor: సంభావ్య ఉత్తరాధికారి
presupposition: పూర్వ కల్పన
presuppose: ముందుగానే ఊహించు
pretence: మిష, సాకు, pretention.వ్యపదేశం, వ్యాజం, నటన, excuse. సాకు
pretend: to feign.నటించు, to lay claim. హక్కును చాటు, to simulate. వంచించు, మోసగించు
pretended right/title: బూటకపు హక్కు / హక్కు మూలం, కబ్జాదారుకు విరుద్ధంగా చాటిన హక్కు / హక్కు మూలం
pretended title: వాస్తవం కాని బిరుదు/ దస్తావేజు
pretending to claim: కబ్జా / స్వాధీనంలేనివాడు స్వాధీనంలో గల వానిపై / కబ్జాదారుపై హక్కు / హక్కు మూలం గలదని దుర్వాదం చేయుట, హక్కు ఉన్నదని నటించుచున్న
pretension: నటన, pretention: వ్యపదేశం, వ్యాజం, నటన, pretentious: నటనతో కూడిన
pretentiously: నటనా చాతుర్యముగా
pretext: సాకు, మిష
pretium affection: a fictitious value placed upon a thing by its owner because of some sentimental association or whim. అనురాగ జనిత మూల్యం, అనురాగ కారణంగా ఒక వస్తువునకు కల్పితమైన వెల కట్టుట
pretty: అందమైన, సుందరమైన
prevail: అమలగు, ఒప్పించు, ప్రభావం వేయు, గెలుచు
prevalence: వ్యాప్తి, : prevalent: వ్యాప్తిలో గల
prevailing: ఒప్పించుచున్న, ప్రభావం చూపుచున్న, గెలుచుచున్న, వర్తమాన, ప్రస్తుత, అమలులోనున్న
prevailing prices: ప్రస్తుత ధరలు, వర్తమాన ధరలు
prevailing rate: వర్తమాన ధర, ప్రస్తుత ధర / రేటు
prevaricate: సందిగ్ధంగా చెప్పు, మాట చేత వంచించు, అబద్ధం చెప్పు, ఎదురు పార్టీతో లాలూచీపడి తన పార్టీని వంచించు, అబద్ధం చెప్పు
prevarication: fabrication.కథ అల్లటం, forgery. నకిలీ, deception.వంచన, మోసము

prevent: ఆపు, నివారించు, అడ్డుపెట్టు
preventer: నివారించువాడు
prevention: నివారణ, అడ్డు, ఆపుదల
prevention of crime: నేర/ అపరాధ నివారణ
prevention of cruelty to animals: పశుహింసా నివారణం
prevention of cruelty to animals act: పశుహింసా నివారణ చట్టం
preventive: నివారక, ఆపునట్టి
preventive custody: ముందు జాగ్రత్తగా చేసిన నిర్బంధము
preventive action: నివారక చర్య, అడ్డు చర్య
preventive check: on population.జనాభాపై నివారక అవరోధం
preventive detention: నివారక నిర్బంధం
preventive injunction: నివారక నిషేధాజ్ఞ, నిరోధక నిషేధాజ్ఞ
preventive relief: ముందు జాగ్రత్త ఉపశమనము
previous: పూర్వ, వెనుకటి
previous consent: పూర్వాంగీకారం, పూర్వసమ్మతి
previous conviction: పూర్వశిక్ష, పూర్వదండనం
previous demand: పూర్వ డిమాండు, ఇదివరకు అడుగబడినది
previous holder: పూర్వ స్వాధీనదారు, పూర్వకబ్జాదారు
previous papers: వెనుకటి పత్రాలు, పూర్వ పత్రాలు
previous sanction: వెనుకటి మంజూరీ, పూర్వానుమతి
previous year: గత వెనుకటి సంవత్సరం
previous or subsequent: గతంలో జరిగిన/ తరువాతి
previous reference: గత ఉదాహరణ
previously: వెనుకటి నుండి, పూర్వం నుండి
pre war: యుద్ధ పూర్వ
pre war period: యుద్ధ పూర్వకాలం
prey: ఆహారము, ఎర
preyer: ఆహారము ఎరగా ఉంచువాడు, వేటగాడు

price: ధర, actual price. నిజమైన ధర, అసలు ధర, average price. సగటు ధర, current price. అమలులోనున్న ధర, ప్రస్తుత ధర, market price. బజారు ధర, మార్కెట్టు ధర, net price. నికర ధర,purchase price. కొనుగోలు ధర, selling price. అమ్మకపు ధర, మూల్యం, సామాన్య ధర

price allowance: ధరల భత్యం

price control: ధరల అదుపు, నియంత్రణ

price fluctuation: ధరల హెచ్చు తగ్గు

price index: ధరల సూచిక

price level: ధరల మట్టం, ధరల స్థాయి

price list: ధరల పట్టీ

price relatives: ధరల అనుపాతం

priced publication: ధర గల ప్రచురణ


prices: ధరలు, rocketing~. ఆకాశాన్ని అంటు ధరలు, విపరీత ధరలు, rock bottom~. కనిష్ట ధరలు, ceiling~. గరిష్ఠ ధరలు, శిఖర ధరలు, floor~. తక్కువ ధరలు, highest~. గరిష్ట ధరలు, ఉచ్చతమ ధరలు, lowest~. కనిష్ట ధరలు, maximum~. గరిష్ట ధరలు, minimum~. కనీస ధరలు, ~stabilization,ధరల స్థిరీకరణం

prices, current: ప్రస్తుత ధరలు, చాలూ ధరలు

prickly pears: ముండ్లపండ్లు, నాగజముడు పండ్లు

pride: గర్వము, అహంకారము

prig: చతురస్రము



primacy: ప్రాధమికము- prima: ప్రారంభ

priest: పూజారి, పురోహితుడు, prickly pears. ముండ్లపండ్లు, నాగజెముడు పండ్లు

prima facie: ప్రథమ దృష్టితో, చూడగనే

prima facie case: ప్రథమదృష్ట్యా నమ్మదగు వాదం

prima facie evidence: ప్రథమ దృష్ట్యా నమ్మదగు సాక్ష్యం

prima facie proof: తొలి వీక్షణ విశ్వసనీయ సాక్ష్యము

primarily: ముఖ్యంగా, ప్రధానంగా, ప్రథమతః
primarily liable: ప్రధానంగా బాధ్యమగు, బాధ్యుడగు
primary: ప్రాథమిక, ప్రధాన
primary cause: ముఖ్య కారణం
primary and secondary evidence: ప్రధాన / ముఖ్య, గౌణ సాక్ష్యం
primary capital: ముఖ్య పెట్టుబడి, మూలధనం
primary co: operative society: ప్రాథమిక సహకార సంఘం
primary data: ప్రాథమిక ఆధారసామగ్రి
primary duty: ప్రధాన కర్తవ్యం
primary education: ప్రాథమిక విద్య
primary election: ప్రాథమిక ఎన్నిక
